
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్-ములుగు
బుధవారం జులై 24, 2024 www.navatelangana.com

రైతు బీమా కోసం అర్హులైన రైతులందరూ దరఖాస్తు తీసుకోవాలి

కలెక్టర్ దివాకర టీఎస్



నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లా అర్హులైన రైతులందరూ రైతు బీమా దరఖాస్తు కొరకు మీ మండలంలోని ఏఈవోకు, ఏవోలకు కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ బీమా పొందాల్సిన రైతు దరఖాస్తు ఫారం, పట్టాపాసుబుక్, ఆధార్‌కార్డ్, నామిని ఆధార్ కార్డు, అర్హతలు 18-59 ఏళ్ల వయస్సు కలిగి వుండాలని, 2024 జూన్ 28లోపు జారీ చేయబడిన పట్టా పాస్ బుక్ రైతులు," 1965 ఆగస్టు 14 నుండి 2006 ఆగస్టు 14 మధ్య జన్మించిన రైతులు అర్హులు అని తెలిపారు. కొత్త పట్టా పాస్ బుక్ పొందిన రైతులు ఆగష్టు 5 లోపు దరఖాస్తు చేసుకోగలరన్నారు. ఇంతకు ముందు నమోదు చేసుకున్న రైతులు మార్పులు ఏమైన వుంటే సంబంధిత వ్యవసాయ విస్తరణ అదికారికి లేదా మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో దరఖాస్తు చేసు కోగలరని జిల్లా కలెక్టర్ కోరారు.

కేంద్ర బడ్జెట్‌లో వరంగల్‌కు మొండిచేయి..?



విభజన చట్టం హుళక్కే.. కొత్త పన్నులతో పరేషాన్..

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

కేంద్ర బడ్జెట్‌లో ఉమ్మడి వరంగల్ జిల్లాకు మొండి చెయ్యే మిగిలింది. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, కాజీపేట రైల్వే డివిజన్, బయ్యారం స్టీల్ ప్లాంట్, కాకతీయ మెగా టెక్స్‌టైల్స్ పార్క్‌కు 'పిఎంమిత్ర' నిధుల ఊసే లేదు. విభజన చట్టంలో ఇచ్చిన హామీలను మరోమారు కేంద్రప్రభుత్వం తుంగలోకి తొక్కింది. రాజకీయ ప్రయోజనాలకే పెద్ద పీట వేసింది తప్పా, బడ్జెట్‌లో గతంలో పేర్కొన్న 'సప్త రిషి', ఇపుడు పేర్కొన్న 7 కీలక అంశాలను దృష్టిలో వుంచుకొని నిధులను కేటాయించిన దాఖలాలు లేవు. తాజా బడ్జెట్‌లో కేంద్రంలోని బిజెపి ప్రధానంగా ఆంధ్రప్రదేశ్, బీహార్, బిజెపి పాలిత రాష్ట్రాలకే అధికంగా నిధులుకేటాయించడం స్పష్టంగా కనిపిస్తుంది. తాజా పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి గతంలో 4 ఎంపి స్థానాలకు అదనంగా మరో4 స్థానాలను గెలుచుకున్నా ఆమేరకు కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి నిధులు తీసుకురావడంలో విఫలమయ్యారన్న వాదనలు వినిపిస్తున్నాయి. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో బిజెపి బహిరంగసభలో పాల్గొన్న ప్రధాని మోదీమామునూరు విమానాశ్రయం ఏర్పాటును ప్రస్తావించినా, బడ్జెట్‌లో ఆ ప్రస్తావనే లేకపోవడం గమనార్హం. ఫిబ్రవరిలో ఓట్ ఆన్‌అకౌంట్ బడ్జెట్‌లో తెలంగాణ, ఎపిలకు గిరిజన విశ్వవిద్యాలయాలకు రూ.50 కోట్లు కేటాయించినా, తాజా బడ్జెట్‌లో నిధులు పెంచలేదు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు కేంద్ర బడ్జెట్‌తో ఎలాంటి నిధులు వచ్చే అవకాశం లేదు. దీంతో జిల్లావాసులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ఇదిలావుంటే కేంద్రం వైద్య రంగానికి కేటాయింపులను తగ్గించడం గమనార్హం. వైద్య రంగంలోనూ నిధులకు కోత పెట్టింది. గత బడ్జెట్‌లో వైద్యానికి రూ.89,155 కోట్లను కేటాయించగా, ఈ బడ్జెట్‌లో రూ.89,287 కోట్లను కేటాయించింది. రూ.132 కోట్ల నిధులను తగ్గించింది.

ఈ బడ్జెట్‌లో బంగారం, వెండి ఇతర మినరల్స్‌పై కస్టమ్ సుంకాన్ని 15 శాతం నుండి 6 శాతానికి తగ్గించడంతో వీటి ధరలు తగ్గనున్నాయి. మొబైల్ ఫోన్‌లు, ఛార్జర్‌ల ధరలు కూడా తగ్గనున్నాయి. తోలుతో చేసిన వస్తువుల ధరలు కూడా తగ్గనున్నాయి. ప్లాస్టిక్ వస్తువుల ధరలు పెరుగనున్నాయి. వ్యవసాయ రంగంలో గత ఏడాది బడ్జెట్‌లో చిరు ధాన్యాల సాగుకు అధిక ప్రోత్సాహాన్ని ఇవ్వనున్నట్లు ప్రకటించినా ఆ మేరకు క్షేత్రస్థాయిలో ఎలాంటి పథకాలను కేంద్రం ప్రవేశపెట్టకపోవడం గమనార్హం.

అంకెల గారెడితో బురిడీ..

ఆదాయ పన్ను స్లాబులను పెంచి అంకెల గారడీ చేసి ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వేతన జీవులను బురిడీ కొట్టించింది. స్లాబులు మారినా, ఉద్యోగులకు దీంతో ఒరిగిందేమిలేదు. గత ఏడాది రూ.7 లక్షల ఆదాయముంటే పన్ను మినహాయింపువర్తించగా, ఈబడ్జెట్‌లో ఆ మినహాయింపులు తొలగించింది. ఐటి స్లాబ్స్‌ను 6కు పెంచింది.

గతంలో రూ.3.00 లక్షల నుండి రూ.6.00 లక్షల వరకు 5శాతం పన్ను వుండేది. దీన్ని ఇప్పుడు రూ.7 లక్షలకు పెంచారు. గతంలో రూ.6.00 లక్షల నుడి రూ.9.00 లక్షలకు 10శాతం పన్ను వుండేది దీన్ని ఇప్పుడు రూ.10.00 లక్షలకు పెంచారు.

ప్రకటనలు ఘనం.. పరిశోధనలు శూన్యం..

కేంద్ర ప్రభుత్వం తాజా బడ్జెట్‌లో వ్యవసాయ రంగంలో పరిశోధనల విషయాన్ని ప్రస్తావించింది. వరంగల్ పరిశోధనా కేంద్రంలో వరిపై పరిశోధనలు జరిపి నూతన వంగడాలను విడుదల చేసి చరిత్ర ఈ కేంద్రానికి వుంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో పత్తిని రైతులు అధికంగా పండిస్తున్న నేపథ్యంలో వరంగల్ పరిశోధనా కేంద్రంలో పత్తి పరిశోధనా కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించినా, ఆ మేరకు నిధులు విడుదల చేయకపోవడం, శాస్త్రవేత్తలను నియమించకపోవడంతో పరిశోధనలు కుంటుపడ్డాయి. వ్యవసాయం, దాని అనుబంధ శాఖలకు భారీ నిధులను కేటాయిస్తున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి లెక్కలు చూపారు. ఇది వాస్తవరూపం దాల్చితే రైతులకు ప్రయోజనం చేకూరే అవకాశముంది. వరంగల్ కేంద్రంగా వరంగల్ వ్యవసాయ పరిశోధనా స్థానం, అదేవిధంగా మామునూరులో వెటర్నరీ పరిశోధనా స్థానాలున్నాయి. వీటితోపాటు కృషివిజ్ఞాన కేంద్రాలు సైతం వున్నాయి. వీటి పరిధిలో పరిశోధనలు పెంచడానికి అవసరమైన శాస్త్రవేత్తలను నియమించి, తగిన నిధులను మంజూరు చేసే క్షేత్రస్థాయిలో అద్భుత ఫలితాలను సాధించే అవకాశముంది.

పీఎం మిత్ర నిధుల మాటే లేదు..

గత ఫిబ్రవరి మాసంలో ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌లో వరంగల్‌లోని కాకతీయ మెగా టెక్స్‌టైల్స్ పార్క్‌ను పిఎం మిత్ర పథకానికి ఎంపిక చేశారు. తాజా బడ్జెట్‌లో ఈ పథకం కింద టెక్స్‌టైల్స్ పార్క్‌కు నిధులు కేటాయిస్తారని జిల్లావాసులు ఆశించినా, కేంద్రం చిల్లి గవ్వ కేటాయించకపోవడంతో జిల్లావాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఇండస్ట్రియల్ కారిడార్...

వరంగల్-హైద్రాబాద్ ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనివ్వనున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించిన విషయం విదితమే. ఈ మేరకు నిధులను కేంద్రం నుండి రాబట్టడానికి సీఎంతోసహా మంత్రులు కేంద్ర ప్రభుత్వ పెద్దలను కలిసి వినతి పత్రాలను సమర్పించారు. ఈ మేరకు నిధులు కొంతమేరకైనా విడుదలవుతాయని భావించినా, ఆ మేరకు నిధులు ఇవ్వకపోవడం గమనార్హం. 12 ఇండస్ట్రియల్ పార్క్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు బడ్జెట్‌లో పేర్కొ న్నారు. ఇందులో ఓర్వకల్-హైద్రాబాద్ ఇండస్ట్రియల్ కారిడార్‌ను పేర్కొన్నా, వరంగల్ ఇండస్ట్రియల్ కారిడార్ ప్రస్తావన లేదు. ఇదిలావుంటే మామునూరు ఏయిర్‌పోర్ట్ విషయాన్ని ఎన్నికలకు ముందు బిజెపి బహిరంగసభలో ప్రధాని మోదీ ప్రస్తావించినా, ఈ విషయాన్ని సైతం బడ్జెట్‌లో చేర్చకపోవడం చర్చనీయాంశంగా మారింది.

బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం

- బొట్ల చక్రపాణి, కార్యదర్శి, సిపిఐ (ఎం) హన్మకొండ జిల్లా



కేంద్ర బడ్జెట్‌లో బిజెపి ప్రభుత్వం తెలంగాణ ప్రాంతానికి తీవ్ర అన్యాయం చేసింది. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ, గిరిజన యూనివర్సిటీల ప్రస్తావనే చేయలేదు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో తెలంగాణకు రావాల్సిన నిధులపై విన్నవించినా, బడ్జెట్‌లో ఎలాంటి కేటాయింపులు లేకపోవడం శోచనీయం. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తనమనుగడ కోసమే బీహార్, ఆంధ్రప్రదేశ్‌లకు అధిక కేటాయింపులు చేసింది. దేశంలో కీలక రంగాలైన వ్యవసాయం, పరిశ్రమలకు కేటాయింపులు తగ్గించారు. వ్యవసాయం, అనుబంధ శాఖలకు సంబంధించి రూ.1.52 లక్షల కోట్లు కేటాయించింది. రుణమాఫీ, కిసాన్ సమ్మాన్ నిధులు పోగా రూ.17 వేల కోట్లు మాత్రమే వుంటాన్నాయి. వేతన జీవుల ఆశలను అడియాశలు చేశారు. ఐటి స్లాబులను పెంచారే తప్పా పన్నును మాత్రం తగ్గించలేదు. ఇది వేతన జీవుల్లో తీవ్రఅసంతృప్తిని పెంచింది. దేశంలో 30 లక్షల మధ్యతరహా పరిశ్రమలు మూతపడ్డాయి. దీంతో నిరుద్యోగం తీవ్రంగా పెరిగింది.ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరిస్తున్న నేపథ్యంలో ఈ ఉద్యోగాల కల్పన ఎలా సాధ్యం ? విద్య, వైద్య రంగాలకు కేటాయింపులు తగ్గాయి. ఆహార భద్రతకు గతం కంటే రూ.12 వేల కోట్లు తగ్గించారు. గ్రామీణ ఉపాధి హామి పథకానికి పెన్షన్‌కు గత కేటాయింపులే కేటాయించారు. కార్పొరేట్ శక్తులపై పన్నులు వేయకుండా 20 లక్షలలోపు ఆదాయం వుండే మధ్యతరగతి ప్రజలపై పన్నుల భారం వేయడం అత్యంత దుర్మార్గం. ఇది పూర్తిగా పేద, మధ్యతరగతి ప్రజలకు అన్యాయం చేసే బడ్జెట్. కేవలం కార్పొరేట్ శక్తులకు సంతృప్తినిచ్చే బడ్జెట్.

ఇది కుర్చీ బచావో బడ్జెట్

- వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కుర్చీ బచావో బడ్జెట్ అని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య గారు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఎన్డీఏ ప్రభుత్వం నిలువడానికి బీహార్, ఏపీ లకు తాయిలాలు ఇచ్చారన్నారు. తమ కూటమి నిలిచేందుకే సంతృప్తి వాద రాజకీయాలు అనుసరిస్తున్నారని విమర్శించారు. ఇదంతా బీజేపీ క్విడ్ ప్రో కో వ్యవస్థను నడుపుతున్నట్లు ఉందన్నారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం జరిగిందన్నారు. రాష్ట్ర విభజన సందర్భంగా తెలంగాణకు ఇచ్చిన హామీలపై ఎలాంటి కేటాయింపులు లేకపోవడం బాధాకరమన్నారు. గత పదేండ్లలో బీజేపీ, బీఆర్ ఎస్ లు రాష్ట్రానికి తీరని అన్యాయం చేశాయన్నారు. రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, ఓవర్ హాల్ యూనిట్, నిరుద్యోగులకు ఉద్యోగాలు, ఇక్కడి ప్రాజెక్టులకు జాతీయ హోదా బిజెపికి పట్టవని విమర్శించారు. తెలంగాణ పుట్టుకను ఇష్టపడని ప్రధాని మోడీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి తెలంగాణపై వివక్ష కొనసాగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ లో మరో సారి తెలంగాణ రాష్ట్రానికి మొండి చేయి చూపించారని, ప్రతి సారిలాగే ఈ సారి కూడా కేంద్రం తెలంగాణ పట్ల వివక్ష కొనసాగించిందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలకు బిజెపి మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లతో పాటు ఇక్కడ గెలిచిన బీజేపీ ఎంపీలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గత పదేండ్లలో బిజెపి బీఆర్ఎస్ లు రాష్ట్రానికి తీరని అన్యాయం చేశాయన్నారు. దీనిని తాము ప్రతిఘటిస్తామని, పార్లమెంట్ లో మా వాణి వినిపిస్తామని స్పష్టం చేశారు.

కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు మొండి చేయి


- తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, సీపీఐ నాయకులు



హనుమకొండ : కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు మరోసారి మొండి చేయి చూపారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు పేర్కొన్నారు. మంగళవారం కేంద్రం ప్రవేశ పెట్టిన బడ్జెట్ పై ఆయన మాట్లాడుతూ మొదటి నుండి తెలంగాణ పట్ల ప్రధాని నరేంద్ర మోడీ సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారని అన్నారు. గత పార్లమెంటు ఎన్నికలలో మెజారిటీ ప్రజలు తిరస్కరించిన బలహీన ప్రధానమంత్రి అయిన మోడీ ఏపీ, బీహార్ సీఎంలకు భయపడి అధిక నిధులు కే టాయించారని అన్నారు. పార్లమెంటు ఉన్నది పార్టీల కోసం కాదు దేశం అన్న ప్ర ధాన మంత్రి తన కుర్చీని కాపాడుకునేందుకు బీహార్, ఏపీ రాష్ట్రాలకే అధిక నిధులు కేటాయించారని, మోడీ దేశానికి ప్రధాన మంత్రా, బీహార్, ఏపీ రాష్ట్రాలకా అని ప్రశ్నించారు. పార్లమెంటులో ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు మొండి చేయి చూపినందుకు, విభజన హామీల సందర్భంగా ఇచ్చిన కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, ములుగులో ట్రైబల్ యూనివర్సిటీ, బయ్యారం ఉక్కు పరిశ్రమ, అధిక నిధులు రాబట్టడంలో విఫలమై నందుకు వెంటనే కేంద్ర మంత్రులైన కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. దేశములో అన్ని ప్రాంతాలను, రాష్ట్రాలను సమానంగా, సమపాళ్లలో చూడవలసిన దేశ ప్రధాని, ఆర్థిక మంత్రి కొన్ని రాష్ట్రాలకే నిధులు కేటాయించి, తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చిన హామీలను పూర్తిగా వదిలేయడాన్ని సీపీఐ తీవ్రంగా ఖండిస్తున్నదని అన్నారు.

వికసిత్ భారత్‌లో విద్యారంగానికి ప్రాధాన్యత లేదా.?

- కడారి భోగేశ్వర్, టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి



విద్య, వైద్యా రంగాలను,వేతన జీవులను నిరాశ పరిచిన బడ్జెట్ కేంద్రబ డ్జెట్ లో విద్య, వైద్యం నిర్లక్ష్యం చేసింది . గత సంవత్సరం మొత్తం బడ్జెట్ లో 2.61 శాతం కేటాయించి, ఈ సారి 48.25 లక్షల కోట్ల బడ్జెట్ లో విద్యారంగానికి ఈ సారి 1.25,638 లక్షల కోట్లు మాత్రమే అంటే మొత్తం బడ్జెట్ లో 2.59 శాతం కేటాయించడంతో ఈ నిధులు విద్యాభివద్ధి కి దోహదం చేయదు.బడ్జెట్ లో నిధులు 10 శాతం కేటాయించాలని %+ఇ౫% లో 6 శాతం కేటాయించాలని 1964 లో కొఠారి కమిషన్,1980 లో జాతీయ విద్యా విధానం కూడా ప్రతిపాదించిన,2020 లో నూతన జాతీయ విద్యావిధానం స్పష్టం చేసిన అవి ఏమి పట్టిచ్చు కోకుండా ఇంత తక్కువ గా కేటాయించడం వలన విద్యార్థుల లో నై పుణ్యాలు ప్రమాణాలతో కూడిన విద్య అందించ లేము. ఉపాధ్యాయుల ను నియమించిలేరు, నిధుల కొరత తో కొత్త విద్యా సంస్థల ను స్థాపించి మరిన్ని విద్యా అవకాశాలను కల్పించడం సాధ్యం కాదు .వైద్యానికి గతంలో 1.89శాతం ఉండగా ఇప్పుడు 1,85 వేళ కోట్లు కే పరిమితం చేయడంతో ఉచిత విద్య వైద్యం అటకెక్కి పేదలకు అందుబాటులో లేకుండా పోతుంది. ఈ సారి ప్రతిపాదించిన కొత్త పన్ను విధానము ఏ విదంగా ఉపయోగం పడకుండా నగటు వేతన జీవులకు నిరాశ కలిగిస్తుంది. నిర్మలా సీతారామన్ గారు ప్రవేశ పెట్టిన బడ్జెట్ మధ్య తరగతి వేతన జివులందరికి పన్ను పోటు తప్పదు.

ఈనెల 28 నుంచి మావోయిస్టుల సంస్మరణ సభలు

సీపీఐ(మావోయిస్టులు) రాష్ట్ర కమిటీ జగన్ పేరుతో లేఖ

నవతెలంగాణ-వెంకటాపురం

ఈనెల 28 నుంచి ఆగస్టు 3 వరకు ప్రతి గ్రామంలో మావోయిస్టు అమరవీరుల సంస్మరణ సభలు నిర్వహించాలని సీపీఐ(మావోయిస్టు)రాష్ట్ర కమిటీ జగన్ పేరుతో . ఈ మేరకు మంగళవారం విడుదల చేసిన ప్రకటన వాట్సాప్ గ్రూపులో దర్శనమిచ్చింది.నక్సల్ బరి వ్యవస్థాపకులు చారు మజుందార్, కామ్రేడ్ కన్నయ్య చటర్జీ ల వర్ధంతిని పురస్కరించుకొని నిర్వహించే సంస్మరణ సభల్లో నమ్మిన సిద్ధాంతాల కోసం అమరులైన మావోయిస్టు పార్టీ నేతలను భరించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజలపై కొనసాగుతున్న విప్లవ ప్రతిఘాతక కుమార్ ఆపరేషన్ ప్రజా ఉద్యమం ద్వారా ఓడించాలని లేఖలో పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో చేసిన ప్రజా వ్యతిరేక బిల్లును టిఆర్ఎస్ ప్రభుత్వం ఆమోదించిన ఫలితంగా టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు కూల్చారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ ల తో పాటు ఏడో గ్యారెంటీ ప్రజాస్వామ్య%శీ% అని చెప్పి అధికారంలోకి వచ్చి. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు నెలలు గడవకముందే ప్రజా సమస్యలు, అవినీతి, అక్రమాల బ్రాహ్మణీయ హిందుత్వ నియంతత్వాలపై పోరాడుతున్న లౌకిక శక్తులపై దాడులు చేస్తుందని విమర్శించారు. అమరుల సంస్మరణ వారోత్సవాల్లో కార్మికులు, కర్షకులు, విద్యార్థులు మేధావులు పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

అంగన్‌వాడీ కేంద్రం బీసీ హాస్టల్ ను సందర్శించిన కలెక్టర్





నవతెలంగాణ-నల్లబెల్లి

మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రం-3, బీసీ హాస్టల్ ను వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద మంగళవారం సందర్శించారు. అంగన్‌వాడీ కేంద్రంలోకి వెళ్లడానికి సరైన దారి లేకపోవడంతో అధికారులతో మాట్లాడి సరైన దారి నిర్మించాలన్నారు. పిల్లలు వచ్చే దారి ఇలా ఉంటే ఇబ్బందులు ఏర్పడతాయి తక్షణమే చర్యలు చేపట్టమని అధికారులకు సూచించారు. అంగన్‌వాడీ కేంద్రం చూడగానే పిల్లలను ఆకర్షించే విధంగా బొమ్మలతో, రంగులతో, ఆకర్షించే విధంగా ఉండాలని, రాసే ప్రతి అక్షరం తప్పులు లేకుండా ఉండాలన్నారు. బీసీ హాస్టల్ ను సందర్శించిన కలెక్టర్ అక్కడి పరిస్థితులను వార్డెన్ రవిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందించిన రెండు లక్షల రూపాయలతో ఏ పనులు చేశారని అడగగా చేసిన పనులను చూపించగా నాణ్యతగా పనులను చేయాలన్నారు. కలెక్టర్ వెంట డి డబ్ల్యూ ఓ హైమావతి, తహసీల్దార్ రాజేష్, ఎంపీడీవో నరసింహమూర్తి, ఎస్సై ప్రశాంత్ బాబు, అంగన్‌వాడీ సూపర్వైజర్ ఝాన్సీ, పంచాయతీ కార్యదర్శి ధర్మేందర్, అంగన్‌వాడీ టీచర్ భాగ్యలక్ష్మి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పాకాల సరస్సును సందర్శించిన కలెక్టర్

ఖానాపురం:

పాకాల సరస్సును మంగళవారం జిల్లా కలెక్టర్ సత్య శారదా సందర్శించి పరిశీలించారు. పాకాల సరస్సు గురించి పూర్తి వివరాలను స్థానిక రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి తెలుసుకున్నారు. అనంతరం విలేకరులతో వారు మాట్లాడుతూ.. ప్రపంచంలో పేరు ప్రఖ్యాతి గాంచి ఎనిమిదవ స్థానంలో పాకాల సరస్సు ఉందని, రాష్ట్రస్థాయిలో రెండవ స్థానంలో ఉందని అన్నారు. వర్షాకాలం కావడంతో పాకాల సరస్సులో ఎంత మేరకు నీరు ఉందని సరస్సు మత్తడి పడితే ప్రజలకు వాటిల్లె నష్టాలను పరిగణలోకి తీసుకొని పాకాల సరస్సు సందర్శించామని అన్నారు. పాకాల సరస్సు మత్తడి పడడం వలన సరస్సుకు ఆనుకొని ఆర్ అండ్ బి రోడ్డు ఉందని మత్తడి కారణంగా రోడ్డు ధ్వంసమై ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంటుందని అన్నారు. ఆర్ అండ్ బి అధికారులు ముందస్తుగా పరిష్కార చర్యలు చేపట్టి అందుకు అనుగుణంగా పనిచేయాలని సూచించారు. వర్ష తీవ్రత ఎక్కువగా ఉందని ఇరిగేషన్ అధికారులు అప్రమత్తంగా ఉండి, కాలువలు, తూములు లీకేజీలు ఉన్నచోట మరమ్మత్తులు చేపించాలని అన్నారు. ప్రపంచంలో పర్యాటక ప్రాంతంగా పేరు గాంచిన పాకాల సరస్సును అభివద్ధి బాటలో నడిపించేందుకుగాను, పర్యాటకులకు సకల సౌకర్యాలు కల్పించే దిశలో అభివద్ధి చేయడానికి కషి చేస్తామని అన్నారు. ఆమె వెంట ఆర్డీవో కష్ణవేణి, తాసిల్దార్ కిరణ్ కుమార్, ఇరిగేషన్ డిఈ రమేష్, డిఆర్ఓ నాగరాజు లతోపాటు వివిధ శాఖ అధికారులు ఉన్నారు.

బాధితులకు నమ్మకం కలిగించాలి

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



నవతెలంగాణ-వరంగల్

పోలీస్ స్టేషన్ వచ్చే బాధితులకు న్యాయం జరు గుతుందనే నమ్మకాన్ని ప్రజలకు కలిగించాలని పో లీస్ కమిషనర్ పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బం దికి సూచించారు. వార్షిక పోలీస్ స్టేషన్ల తనిఖీల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ మంగళవా రం మట్టెవాడ పోలీస్ స్టేషన్ తనిఖీ చేశారు. ఈ తనిఖీ ల్లో భాగంగా పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ కు స్టేషన్ ఇన్స్ స్పెక్టర్ పూల మొక్కను అందజేసి స్వాగతం పలికారు. అనంత రం పోలీస్ కమిషనర్ ముందుగా స్టేషన్ లో విధులు నిర్వహించే సిబ్బంది కిట్ ఆర్టికల్స్ పరిశీంచా రు. పిదప పోలీస్ స్టేషన్ పరిసరాలు, సిసికెమెరాలు, సన్నిహిత సిబ్బంది పనితీరును పరిశీలించడంతో పాటు పెండింగ్ లో తీవ్రమైన నేరాల సి.డి ఫై ల్స్, స్థిరాస్తి చోరీలు, ఐటీ కేసుల ప్రస్తుత స్థితిగతు లపై పోలీస్ కమిషనర్ రికార్డులను తడువుగా తనిఖీ చేశారు. అలాగే పోలీస్ స్టేషన్ కు సంబంధిం చిన రికార్డులను పోలీస్ కమిషనర్ తనిఖీ చేశారు ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లను ప్రతి రోజు తనిఖీ చేయాలని, అలాగే ఆస్తి నేరాలకు పాల్పడే వారిపై నిఘా పెట్టాలని, అరెస్ట్ చేసిన ఇతర రాష్ట్రాలకు చెందిన నేరస్థుల సమాచారాన్ని సంబంధిత రాష్ట్రాలకు అందజేయాలని. పోలీస్‌స్టేషన్ పరిధిలో తిరిగే అనుమానితుల సమాచారాన్ని సేకరిం చాలి.

కష్టంలో పోలీస్‌స్టేషన్‌కు వచ్చే బాధితులకు పోలీసులు స్వాంతన చేకూర్చాలని, పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూ ర్వకంగా ప్రవర్తిస్తూ, వారిచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని స్టేషన్ అధికారులు, సిబ్బందికి సూచించారు. చివరగా పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా స్టేషన్ ఆవరణలో మొక్క లను నాటారు. ఈ తనిఖీలో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, వరంగల్ ఏసీపీ నందిరాం నాయక్, ఇన్స్ స్పెక్టర్ గోపి, ఎస్ఐలు విఠల్, లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన సేవలు అందించాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా



నవతెలంగాణ-నర్సంపేట

నర్సంపేట ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో రోగులకు మెరుగైన సేవలు అం దించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారదా ఆదేశించారు. మంగళవారం వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా నర్సంపేట ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీచేశారు. ఆసుపత్రిలో రోగులకు మెనూ ప్రకారం అందిస్తున్న భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రిలోని గైనిక్, పీడియాట్రిక్, డయాలసిస్, జనరల్ వార్డులలో తిరుగుతూ పరిస్థితులను, పరిశీలించి, గైనిక్ వార్డులో ప్రసావాలా వివరాలను తెలుసుకొని సాధారణ ప్రసావాలు చేయాలని వైద్యులకు సూచించారు. డయాలసిస్ విభాగంలో ప్రతిరోజు రోగులకు చేస్తున్న సేవల రికార్డులను పరిశీలించారు. ప్రతిరోజు రోగులకు అందిస్తున్న సేవలను నేరుగా రోగులను అడిగి తెలుసుకున్నారు. రోగులకు నాణ్యమైన వైద్యసేవలను అందించాలని వైద్యులకు సూచించారు. పాకాల రోడ్ లో నూతనంగా నిర్మించిన ఆసుపత్రిలో డయాలసిస్ విభాగం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆసుపత్రి సూపరిం టెండెంట్ గోపాల్ ను ఆదేశించారు. దవాఖాన నిర్వహణకు సంబంధించిన రికార్డులు ఈ సందర్భంగా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం ఫార్మసీని సందర్శించి మందుల స్టాక్ రికార్డ్స్, ఈఔషధి పంపిణీని పరిశీలించారు.


ఈ నెల 31లోగా నూతన ఆసుపత్రి నిర్మాణం పూర్తి కావాలి

నర్సంపేట జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాల, ఆసుపత్రి పనులు ఈ నెల 31లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా టిజిఎంఐడిసి అధికారులను ఆదేశించారు. అధికారులతో కలసి నూతనంగా నిర్మిస్తున్న జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాల, ఆసుపత్రిలోని అన్ని బ్లాక్ లలో కొనసాగుతున్న పనుల పురోగతిని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దాదాపు సివిల్ వర్క్ పుర్తయినందున, ఇంకను మిగిలియున్న ఫినిషింగ్ పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి ఎట్టిపరిస్థితుల్లోనూ ఈనెల చివరిలోగా ఆసుపత్రి నిర్వహణకు అధికారులకు అప్పగించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. కళాశాల నిర్వహణ, ఆస్పత్రిలో సేవలందించేందుకు అవసరమైన బోధన, బోధనేతర సిబ్బంది, ఇతర మౌళికవసతులు, పరికరాలు సమకూర్చుకొని వైద్య సేవలు అందించుటకు చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ ను కలెక్టర్ ఆదే శించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కష్ణవేణి, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ కిషన్, ఆసుపత్రి సూపరింటెండెంట్ గోపాల్ , టిజిఎం ఐడిసి ఈఈ ప్రసాద్, తహశీల్దార్, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ వెంట ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ గోపాల్, కళాశాల ప్రిన్సిపల్ కిషన్‌నాయక్, వైద్యులు, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

శిథిలావస్థకు చేరిన పాఠశాలలు

తీవ్ర ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు



నవతెలంగాణ-ములుగు

విద్యారంగ సమస్యను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ ములుగుజిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం సర్వేచేశారు. ఈ సర్వేలో అనేకమైన సమస్యలు వచ్చాయని ఎస్ ఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షులు సాదు రాకేష్ అన్నారు. ఈసందర్భం గా వారు మాట్లాడుతూ పాఠశాలలో గడిచి దాదాపు నెల రోజులుగా విద్యార్థులకు పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు అందలేదు అన్నారు. వెంకటా పురం మండలం వడ్డెరగూడెం మండల పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో రేకులబడిలో విద్యార్థులు తీవ్రమైన ఇబ్బంది పడుతున్నారు.అదేవిధంగా సిగరకుంటపల్లి పాఠశాలభవనం శిథలావస్థకు చెందడం వలన విద్యార్థు లు భయాందోళనకు గురవుతున్నారు అన్నారు.

పాలంపేట ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలో బాత్రూాలు లేవు విద్యార్థులు బయటకు పోతున్నారన్నారు వెంటనే బాత్రూం లో ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేస్తుంది ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్యార్థుల సమస్య పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు అరుణ్, సాయి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం చేయాలి : ఎంపీడీఓ

నవతెలంగాణ-ములుగు

ఈనెల జులై 26 శుక్రవారం కార్గిల్ విజయ దివస్ సందర్భంగా జిల్లా కలెక్టర్ సారథ్యంలో రెడ్ క్రాస్ వారి సౌజన్యంతో ములుగు మండల పరిషత్ కార్యాలయంములుగులో తలాసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారి పిల్లల కోసం రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు ములుగు ఎంపిడిఓ ఆర్ రామకష్ణ మంగళవారం తెలిపారు. ఈ రక్తదాన శిబిరానికి 18 నుండి 60 ఏళ్ల నిండిన ప్రతిఒక్కరూ రక్తదానం చేయవచ్చునని అన్నారు. ఈ రక్తదాన శిబిరంలో ములుగు చుట్టుపక్కల గ్రామాల వారు అత్యధిక సంఖ్యలో పాల్గొని రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. 26 న ఉదయం 8:30 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు శిబిరం కొనసాగుతుందని తెలిపారు.

కేంద్ర బడ్జెట్‌లో ప్రజల నోట్లో మోడీ ప్రభుత్వం మట్టి

- ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణ రాష్ట్ర ప్రజల నోట్లో మోడీ ప్రభుత్వం మట్టికొట్టిందని ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి మండిపడ్డారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ బడ్జెట్‌లా కాకుండా బీహార్-ఆంధ్ర బడ్జెట్‌లాఉందని తెలంగాణలో 8 ఎంపీలు గెలిపించినందుకు బడ్జెట్‌లో నిధులేమైన కేటాయిస్తారని ఆశపడ్డ ప్రజల నోట్లో మోడీ ప్రభుత్వం మట్టికొట్టిందని అన్నారు. ఆశించింది ఎంతో... కానీదక్కింది సున్నా అని కేంద్రబడ్జెట్‌పై జంగారాఘవరెడ్డి స్పందించారు. బడ్జెట్ మొత్తంలో తెలంగాణ ప్రస్తావన లేకపోవడం బీజేపీ కుటిల నీతికి నిదర్శనమన్నారు. రూ. 48 లక్షల 21 ఒక్కవేల కోట్లతో బడ్జెట్ పెట్టినప్పటికీ కేవలం బీహార్,ఆంధ్రప్రదేశ్ వంటి కొన్నిరాష్ట్రాలకు మాత్రమే పెద్దపీట వేయడం చూస్తుంటే కూర్చి బచావో బడ్జెట్‌లా అర్థమవుతోందన్నారు. తెలంగాణ రాష్ట్రానికి ఆంధ్రప్రదేశ్ పునర్విజన చట్టంలో దాదాపు 35హామీల పై ఈ బడ్జెట్ లో కూడా అతిగతి లేదన్నారు. ములుగు గిరిజన యూనివర్సిటీకి అదనపునిధులు, బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ కాజీపేటలో రైల్వేకోచ్ ఫ్యాక్టరీ ఊసే లేకపోడంపై ఈప్రాంత బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు తెలంగాణ ప్రజల ముందుకు ఏ ముఖం పెట్టుకునివస్తారని ప్రశ్నించారు. సాగునీటి ప్రాజెక్టులకు జాతీయ హెూదా, ఐఐఎం సహా నేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ వంటి కేంద్ర జాతీయ సంస్థల్లో తెలంగాణకు వివక్ష చూపి అన్యాయం చేశారన్నారు. బీజేపీ తీరును తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని వచ్చే స్థానిక ఎన్నికల్లో బడ్జెట్ అన్యాయం చేసిన బీజేపీ ని బొంద పెట్టడం ఖాయమన్నారు.

ఉద్యోగులను తీవ్రంగా నిరాశ పరిచిన కేంద్ర బడ్జెట్

- టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండెం రాజు



నవతెలంగాణ-సుబేదారి

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ రికార్డు సృష్టిస్తూ ఏడోసారి కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టారు. సుమారు 48 లక్షల ఇరవై ఒక్క వేల కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టారు. కానీ బడ్జెట్ ప్రవేశపెట్టిన ప్రతిసారి ఉద్యోగస్తులను కేంద్ర ప్రభుత్వం నిరాశ పరుస్తోంది .ఈసారి కూడా పాత పన్ను స్లాబుల విధానంలో ఎటువంటి మార్పులు చేయలేదు. అలాగే 80సీ పరిమితిని కూడా పెంచలేదు .కేవలం కొత్త పన్నువిధానం స్లాబులనుమార్చారు. కొత్త పన్నుల విధానంలో ఎటువంటి మినహాయింపులు లేవు. దీనివల్ల ఉద్యోగస్తులు తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రస్తుతం మెజారిటీ ఉద్యోగులు పాత పన్ను విధానంలోనే ఆదాయపను చెల్లిస్తున్నారు. పన్ను చెల్లింపు దారులు అందర్నీ ఎటువంటి లాభం లేని కొత్త పన్ను విధానం వైపు మళ్లించే విధంగా బడ్జెట్ ఉంది.

పాతపన్ను విధానం స్లాబ్‌లో ఎటువంటి మార్పులు లేకపోవడంతో ఉద్యోగస్తులలో తీవ్ర నిరాశ కలిగింది. స్టాండర్డ్ డిడక్షన్ ఉద్యోగులకు 50 వేల నుంచి రూ.75వేలకు పెంచడం, పెన్షనర్లకు రూ.15వేల నుంచి రూ.25 వేలకు పెంచడం కొంతలో కొంత ఊరట. బడ్జెట్లో తెలంగాణకు పెద్దగా కేటాయింపులు లేకపోవడం నిరాశ కలిగించిందని రాజు అన్నారు.

రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని రాయపర్తి, నర్సక్కపల్లి, పులిగిల్ల గ్రామాల్లో నూతనంగా పట్టాదారు పాస్‌పుస్తకం పొందిన రైతులు రైతుబీమాకోసం దరఖాస్తు చేసుకోవాలని ఏఈవో జి.పవన్ కళ్యాణ్ రైతులను కోరారు. గతంలో రైతుబీమా కోసం దరఖాస్తు చేసుకున్న రైతులపేర్లు ఎమైనా తప్పులు ఉంటే సరిచేసుకునేందుకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు. ఈనెల 30 వరకు అవకాశం ఉందని పేర్కొన్నారు. అలాగే కొత్త పాస్ బుక్ లు పొందిన రైతులు పాస్‌బుక్, ఆధార్‌కార్డు, నామినీ ఆధార్ కార్డు, దరఖాస్తు ఫారం తీసుకుని రాయపర్తి రైతువేదికలో అందించాలని తెలిపారు. రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవడానికి ఆగస్టు 5 వరకు చివరి తేదీ అని తెలిపారు.

బస్టాండ్ కూడలిలో సీసీ కెమెరాల ఏర్పాటు



నవతెలంగాణ-ఎల్కతుర్తి

ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం అని ఎస్సై గోదరి రాజ్ కుమార్ అన్నారు. మంగళవారం బస్టాండ్ కూడలి వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత 6 నెలలుగా సీసీ కెమెరాలు పనిచేయక, తమ సిబ్బంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పరిస్థితి గమనించి సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్న మని తెలిపారు. అదేవిధంగా 19 గ్రామ పంచాయతీలు, నాలుగు అనుబంధ గ్రామాల్లో సైతం సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నామని ఆయన వెంట సిబ్బంది కష్ణమోహన్, బక్కయ్య, తదితరులున్నారు.

రుణమాఫీ సందేహాలపై హెల్ప్‌డెస్క్



నవతెలంగాణ-శాయంపేట

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2 లక్షల రుణమాఫీ కార్యక్రమం లో భాగంగా మొదటి విడతగా రూ.1 లక్ష రుణమాఫీపై సందేహాల నివృత్తి కోసం శాయంపేట రైతు వేదికలో సహాయ కేంద్రం ఏర్పాటు చేసినట్లు మండల వ్యవసాయ అధికారి కె. గంగాజమున తెలిపారు. రైతుల వద్ద నుండి మంగళవారం ఏవో దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రుణమాఫీలో ఎవరైనా రైతుకు రుణమాఫీ కానట్లయితే రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. రైతులు ఆధార్ కార్డు జిరాక్స్, పట్టా పాస్ పుస్తకం జిరాక్స్, రైతు వివరాలు, సెల్ ఫోన్ నెంబర్, సమస్యలను దరఖాస్తుపై రాసి సమర్పించాలని తెలిపారు. బుధవారం బ్యాంకర్లతో జరిగే సమావేశంలో సమస్యలపై చర్చించి పరిష్కరిస్తామని ఆమె తెలిపారు.

మజ్దూర్ సంఘ్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

నవతెలంగాణ-నడికూడ

మండల కేంద్రంలో భారతీయ మజ్దూర్ సంఘ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నడికూడ మండల అధ్యక్షులు తాళ్ళ పున్నం చందర్ ఆధ్వర్యంలో బిఎంఎస్ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భవన నిర్మాణ మజ్దూర్ తెలంగాణ స్టేట్ సంఘటన కార్యదర్శి అడగాని జనార్ధన్‌రావు పాల్గొని మాట్లాడుతూ బిఎంఎస్ 1955లో ప్రారంభించి నేటి వరకు 70 ఏళ్లలో అడుగుపెడుతున్న సందర్భంగా భారతదేశంలో జెండావిష్కరణ కార్యక్రమాలు జరుపుతున్నారు. కార్మికక్షేమమమే బిఎంఎస్ లక్ష్యంగా పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నెవరుగొమ్ముల ప్రభాకర్, సతీష్, కుడ్ల మల హల్‌రావు, యేరేటి రాములు, బిఎంఎస్ ఉపాధ్యక్షుడు దుప్పటి రాజు, కోశాధికారి అనురాజు, తాళ్ళ శంకర్, తాళ్ళ నవీన్, కుక్కల రాజు, మర్రి చేరాలు, బిక్షపతి, రంజిత్, రమేష్, శ్రీకాంత్ ఉన్నారు.

పిల్లలు పరిశుభ్రతను పాటించాలి



నవతెలంగాణ-ధర్మసాగర్

పిల్లలు పరిశుభ్రతను పాటించి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని డాక్టర్ ప్రతాప్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని బాలికల పాఠశాలలో మంగళవారం రాష్ట్రీయ బాలస్వస్య కార్యక్రమం ఆర్‌బిఎస్‌కె వారి ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టిన అప్పటినుండి 18 ఏళ్లలోపు ఉన్నవారికి రక్తహీనత, గుండె సంబంధిత వ్యాధులకు,పండ్లకు సంబంధిత వ్యాధులపట్ల పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. విద్యార్థులు తమ పరిసరాలను పరిశుభ్రం గా ఉంచుకొని దోమలు ఈగలు లేకుండా చూసుకోవాలని సూచించారు. అంతేకాకుండా విద్యార్థిని విద్యార్థులకు ఆరోగ్యంలో పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించడం జరిగిందన్నారు. పాఠశాలలోని 171మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలను 2016 నుండి చేయడం జరుగుతుందని, ప్రతి ఏటా ఒక్కసారి ప్రతి పాఠశాలలో, అంగన్వాడి సెంటర్లలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ క్రాంతి కుమారి, ఫార్మసిస్ట్ దీప్తి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ కూరపాటి లావణ్య, ఏఎన్ఎం ఊర్మిళ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు రుణమాఫీ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-పరకాల

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన వాగ్దానం మేరకు రైతులకు రుణమాఫీ చెక్కులను అందించినట్లు పిఎసిఎస్ మాదారం సొసైటీ చైర్మన్ నల్లెల లింగమూర్తి అన్నారు. మంగళవారం పట్టణంలోని డీసీపీ బ్యాంకు మేనేజర్ సౌందర్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రైతు సమావేశంలో ముఖ్య అతిథిగా మాదారం సొసైటీ పిఎసిఎస్ చైర్మన్ నల్లెల లింగమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట మేరకు రుణమాఫీని చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. సొసైటీ పరిధిలోని 25 మంది రైతులకు 16 లక్షల రుణమాఫీ చెక్కులను అందించడం తో పాటు ప్రభుత్వం ప్రకటించిన ఒక లక్ష రుణం ఉన్న 396 మందికి 1,9501271/- ల రుణమాఫీ జరిగినట్లు తెలిపారు. అదేవిధంగా త్వరలోనే రెండు లక్షల లోపు రుణమున్న రైతులకు సైతం రుణమాఫీ జరుగుతుందని అన్నారు. రైతు రుణమాఫీ పొందిన రైతులు మళ్లీ రుణం తీసుకునేందుకు అవకాశం కల్పించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ సౌందర్య ఫీల్డ్ ఆఫీసర్ విక్రమ్, తో పాటు సొసైటీ డైరెక్టర్లు రాజిరెడ్డి, రాజనర్సయ్య,, రాజేందర్ ,,రైతులు ,తదితరులు పాల్గొన్నారు.

ఆందోళనలో రుణమాఫీ కానీ రైతులు



నవతెలంగాణ-ఆత్మకూరు

మండలంలోని ఆయా గ్రామాల్లో రూ.1లక్ష లోపు రుణమాఫీకాని రైతులు మూడురోజులుగా బ్యాంకుల, వ్యవసాయ అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ అవస్థలు పడుతున్నారు. మండలంలోని క్లస్టర్ రైతువేదికలో హౌజుబుజుర్గు కటాక్షపూర్, నీరుకుళ్ళ, పెంచికలపేట గ్రామాల్లో రుణమాఫీ కాని రైతులు ఏఇవో మానసను సోమవారం కలిసి రూ.1లక్ష లోపు ఉన్న మాకు రుణమాఫీ ఎందుకు కాలేదని నిలదీశారు. బ్యాంకుల వద్దకు వెళ్లితే వారు వ్యవసాయ అధికారుల వద్దకు వెళ్లాలని...మీ దగ్గరికి వస్తే మీరు బ్యాంకు వద్దకు వెళ్లాలని అంటున్నారని... అసలు మా సమస్య పరిష్కరించేది ఎవరని ? ఒకింత ఆగ్రహాన్ని వెలిబుచ్చారు.

మండలంలోని హౌజుబుజుర్గు గ్రామానికి చెందిన బొల్లెపల్లి శారద 2018 ,10 నెలలో సంవత్సరంలో రూ.20వేలు పెంచికల పెట సొసైటి ద్వారా పంట రుణం తీసుకున్నారు. కానీ లక్షలోపు రుణమున్నా కానీ రుణ మాఫీ కాలేదు. ఈ విషయంలో పెంచికల పెట క్లస్టర్ ఏఇఓను సంప్రదించగా బొల్లెపల్లి శారద పేరు పై వేరే వారి ఆధార్‌నెంబర్ ఉండటం కారణంగా రుణమాఫీ కాలేదని బ్యాంకు అధికారులను సంప్రదించాలని సూచించారు.

- ఏవోలు, బ్యాంకు అధికారుల చుట్టూ ప్రదక్షిణలు

అదే గ్రామానికి చెందిన షేక్ హుస్సేన్ 2021లో సొసైటి ద్వారా రూ.60వేలు పంటరుణం తీసుకోగా నా పేరుపై ఆధార్ నంబర్ తప్పుగా ఫిడ్ అవడంతో రుణమాఫీ కాలేదని అధికారులు అంటున్నారని లోను తీసుకునే ముందు సొసైటీ బ్యాంకులో నా ఆధార్ కార్డు, పట్టా పాస్‌బుక్, బ్యాంక్ అకౌంటు ఇచ్చాను . కానీ ఇప్పుడు నా ఆధార్ నెంబర్ తప్పుగా ఉందంటున్నారు. బ్యాంకు అధికారుల తప్పిదంతో మాకు రుణమాఫీ కాకపోవడం బాధాకరమని అన్నారు.

సొసైటి సీఈఓ వివరణ

లక్షలు లోపు రుణమాఫీ కొందరు రైతులకు కాకపోవడం వాస్తవమే. అది సాంకేతిక కారణాల వల్ల కొందరి ఆధార్ నెంబర్, ఇంటి పేర్లు తప్పుగా నమోదు కావడం వల్ల రుణమాఫీ కాలేదని ఆ డిఫాల్ట్ ఉన్న వారందరి లిస్టు తయారుచేసి వారి నుండి తగిన పత్రాలను తిసుకొని ఉన్నత అధికారులకు పంపిస్తామని తెలిపారు. సొసైటి చైర్మన్ కంది శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఉన్నత అధికారులను సంప్రదించి రుణమాఫీ జరిగేలా తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.

ఏవో మానస వివరణ..

పెంచికల్పేట క్లస్టర్ లోని ఆయా గ్రామాల్లో లక్ష లోపు రుణం కొందరి రైతులకు వారి ఖాతా ఆధార్ కార్డులలో పేరు తప్పుగా నమోదు, మరికొందరికి ఒకరి ఆధార్ పై మరొకరి ఆధార్ నెంబర్లు చేరడం వల్ల, మరికొందరికి ఆధార్లో పట్టా పాస్ బుక్ లో ఇంటిపేర్లు మారడం వల్ల రుణమాఫీ కాలేనట్లు పట్టా పాస్ బుక్ స్టేటస్ లో కనిపిస్తుందని తెలిపారు. అధికంగా డిసిసిబి బ్యాంకు నుండి సమస్యలు ఉన్నాయని రైతులు తమకు పిర్యాదు చేశారని ఏఇఓ మానస తెలిపారు. రైతుల నుండి ఆధార్, పట్టా పాస్, పత్రాలు తిసుకొని వారి బ్యాంకు ఖాతాలో ఉన్న సమస్యలను రైతులకు వివరించామని బ్యాంకు వారిని సంప్రదించాలని తెలిపినట్లు అమే అన్నారు. రైతుల నుంచి తిసుకున్న పత్రాలను ఉన్నత అధికారులు సమర్పిస్తామని తెలిపారు.

బ్యాంకు అధికారుల తప్పిదంతో మహిళా రైతుకు అన్యాయం

- తప్పుడు సమాచారంతో లబ్ధిదారు విలవిల
- రుణాల చెల్లింపుల్లో ఇద్దరు రైతులకు ఒకే ఆధార్ నెంబర్ నమోదుచేసిన బ్యాంకు అధికారులు



నవతెలంగాణ-శాయంపేట

పంట రుణాల చెల్లింపుల్లో బ్యాంకర్లు ఇద్దరు రైతులకు ఒకేఆధార్ నెంబర్ నమోదు చేయడంతో లక్ష రుణమాఫీ పథకంలో తనకు వర్తించకుండా పోయిందని మహిళా రైతు గజ్జిఐలమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన గజ్జి ఐలమ్మ శాయంపేట ఎస్బిఐ బ్యాంకులో క్రాఫ్‌లోన్ రూ.78,711 తీసుకుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల లక్ష రుణ మాఫీ ప్రకటించి అమలు చేయడంతో తాను తీసుకున్న పంట రుణం మాఫీ అవుతుందని సంతోష పడింది. తీర రుణ మాఫీ జాబితా విడుదలయ్యాక జాబితాలో తన పేరు లేకపోవడంతో కంగారు పడింది. ఆమె వ్యవసాయ అధికారులను సంప్రదించగా ఆమె తీసుకున్న పంట రుణం వివరాలను అందించడంతో ఆమె ఆధార్ నెంబర్‌కు అదే నెంబర్‌తో కౌడగాని రాజేశ్వరరావు ఆత్మకూరు డిసిసిబి బ్యాంకులో 1,57,236 రుణం తీసుకున్నట్లు, మొత్తంగా క్రాప్‌లోను రూ.2,35,947లు నమోదు కావడంతో రుణమాఫీ వర్తించలేదని అధికారులు తెలియజేశారు. బ్యాంకర్ల తప్పిదంతో తన ఆధార్ నెంబర్‌పై మరొక రైతురుణం నమోదు కావడం తో ప్రభుత్వం అందిస్తున్న రుణమాఫీకి అర్హత లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తంచేసింది. ఇదే విషయమై శాయంపేట రైతువేదికలో ఏర్పాటు చేసిన సహాయ కేంద్రంలో ఏవో గంగాజమునకు దరఖాస్తు చేసినట్లు తెలిపింది. బ్యాంకర్లతప్పిదంతో రైతులకు రావాల్సిన రుణమాఫీ కూడా వర్తించకుండా పోవడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదే విషయమై ఏవోను వివరణ కోరగా రుణమాఫీలో జరిగిన పొరపాట్లపై రైతులవద్ద నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్నామని, బుధవారం జరిగే బ్యాంకర్ల సమావేశంలో సమస్యలను పరిష్కరిస్తామని ఆమె తెలిపారు.

మహిళ మెడలో పుస్తెలతాడు చోరీ



నవతెలంగాణ-కమలాపూర్

మహిళ మెడలో నుంచి పుస్తెలతాడు దొంగిలించినట్లు సిఐ హరికష్ణ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలో మంగళవారం తెల్లవారు జామున తుమ్మ లక్ష్మీ అనే మహిళ మెడలో రెండు తులాల రూ. 95 వేల విలువ చేసే పుస్తెలు తాడు గుర్తు తెలియని వ్యక్తి దొంగిలించినట్లు తెలిపారు. సుమారు రాత్రి 1గంట సమయంలో మహిళ మూత్ర విసర్జన కోసం ఇంటి నుంచి బయటకు వచ్చిన సమయంలో దుండగుడు బలవంతంగా పుస్తెలు తాడు లాక్కొని పరారైనట్లు తెలిపారు. బాధితురాలు కొడుకు తుమ్మ రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి సిఐ హరికృష్ణ ఆధ్వర్యంలో విచారణ చేశారు. సంఘటన స్థలానికి కాజీపేట ఏసిపి తిరుమల్ సంఘటన స్థలాన్ని పరిశీలించి బాధితురాలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వీరభద్రరావు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


పూర్వ విద్యార్థుల చేయూత



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని గట్లకానీపర్తి గ్రామానికి చెందిన వేల్పుల సాంబమూర్తి అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించాడు. సాంబమూర్తితో పాటు 1987-88 లో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు మంగళవారం సందర్శించి ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. రూ. 10వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రమేష్, మధు, లింగమూర్తి, ప్రతాప్, జంపయ్య, శ్యామ్,రాంబాబు, కుమార్, శివప్రసాద్, ప్రభాకర్ రెడ్డి, రాములు, మొగిలి, సురేందర్ పాల్గొన్నారు.

కంఠాత్మకూర్‌కు ప్రత్యేక బస్సు సౌకర్యం



నవతెలంగాణ-నడికూడ

కంటాత్మకూర్ బ్రిడ్జి నిర్మాణ పనుల కొరకై తాత్కాలికంగా నిర్మించిన బాట ఇటీవల కురిసిన వర్షాలతో వరద ప్రవాహం అధికమై ఒక్కసారిగా కట్ట తెగిపోయి అంబాల-పరకాల రహదారి మధ్య రాకపోకలు పూర్తిగా నిలిచిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దీంతో మాజీ ఎంపీపీ కొంగటి తిరుపతి బస్సు సౌకర్యం లేని విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లడంతో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి ఆర్‌డీసీ డీఎంతో మాట్లాడి అంబాల-పరకాల బస్సు కంఠాత్మకూర్ గ్రామం నుంచి వయా ఆరేపల్లి హనుమకొండ బస్టాండ్ కు చేరే విధంగా మంగళవారం గ్రామానికి ఉదయం 8:30 గంటలకు బస్సు చేరేలా ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా కొంగటి తిరుపతి మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయం 8నుంచి 8:20 గంటలకు కంటాత్మకూర్ గ్రామం నుంచి హనుమకొండకు వెళ్లి తిరిగి హనుమకొండ నుంచి సాయంత్రం 5:00 నుంచి 5:30గంటలకు కంటాత్మకూర్‌కు బయలుదేరుతుందన్నారు. గ్రామస్తులు, పెద్దలు, పిల్లలు మహిళలు, వద్ధులు అందరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అలాగే సమస్య పరిష్కారం కోసం కృషి చేసిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, పరకాల డిపో మేనేజర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే



నవతెలంగాణ-శాయంపేట

రాష్ట్రంలో ప్రముఖ పుణ్య క్షేత్రమైన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామిని మంగళవారం ఉదయం వీఐపీ బ్రేక్ దర్శనంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, ఆయన సతీమణి మాజీ జెడ్పిటిసి పద్మ దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు, అధికారులు ఎమ్మెల్యే దంపతులకు ఘన స్వాగతం పలికారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక చేయూత



నవతెలంగాణ-ఐనవోలు

పంతిని గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన జన్ను ముత్తేల్లయ్య కుటుంబ సభ్యులను మాజీ సర్పంచ్ బరిగెల సదానందం మంగళవారం పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ముంజ చేరాలు, మాజీ వార్డ్ మెంబర్లు ముంజ ఎల్లయ్య, ముంజ కుమారస్వామి, అత్కూరిఉప్పలయ్య, ముంజ ఉప్పలయ్య, ముంజ బిక్షపతి, నాస్కూరి బాబు, అత్కూరి బాబు (ఢిల్లీ), ముంజ బాబు, బిర్రు సతీష్, దాట్ల మహేష్, గద్దల రాములు, జన్ను సురేష్, జన్ను రమేష్, అత్కూరి రాజబాబు, ముంజ రమేష్, నాస్కూరి అనిల్ పాల్గొన్నారు.


ప్రైవేట్ గణిత అధ్యాపకుడికి ఆర్థిక చేయూత



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్న నలంద డిగ్రీ కళాశాల నిరుపేద గణిత అధ్యాపకుడు తాటిపాముల తిలక్ (43) కు కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని తోటి గణిత అధ్యాపకులు కలిసి రూ. 1లక్ష ఆర్థిక సహాయాన్ని ఆర్థిక సహాయాన్ని మంగళవారం మహబూబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ చేతుల మీదుగా తాటి పాముల తిలక్ కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ఆర్ట్స్‌అండ్‌సైన్స్ కళాశాల అధ్యాపకులు డాక్టర్ టీ.నాగయ్య అధ్యాపకులు సతీష్, రమేష్ యాకూబ్ పాషా, నరేష్, భాస్కర్, నరహరి, యుగంధర్ ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

మేర కులస్థులను బీసీ-ఏ లో చేర్చాలి



నవతెలంగాణ-హనుమకొండ

కులవృత్తి మీదే ఆధారపడి జీవిస్తున్న మేర కులస్తులను బీసీ డీ నుంచి బీసీ ఏ లో చేర్చాలని మేర జేఏసీ రాష్ట్ర కన్వీనర్ మునిగాల రాము, వ్యవస్థాపక అధ్యక్షుడు సంగవెం కత్రాజం ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం బాల సముద్రంలోని గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మేర కులస్థులు కేవలం కులవృత్తి పైనే ఆధారపడి జీవిస్తున్నారని, మేర వృత్తిని ఇతర కులాల వారు కూడ చేస్తున్నారని అన్నారు. బీసీ డీలో ఉండడం వల్ల తమ పిల్లలు విద్యా, ఉద్యోగ రంగాల్లో నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వరంగల్ టెక్స్‌టైల్ పార్క్‌లో మేర కులస్థులకు ప్రాధాన్యం కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో జేఏసీ కో కన్వీనర్లు సింగ్ విష్ణు, కేఎస్. స్వామి, కీర్తి జయంత్, రాయబారపు సంతోష్, గట్ల రవీందర్, గూడూరు ప్రభాకర్ పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు కేటాయింపు గుండుసున్న

కాంగ్రెస్ నాయకుడు వీరమల్ల రంజిత్ రెడ్డి



నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

48 లక్షల ఇరవై ఒక్కవేల కోట్లతో కేంద్రబడ్జేట్ ప్రవేశపెడుతే తెలంగాణకు కేటాయించింది గుండుసున్నా అన్నారు. హనుమకొండ కేయూ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వీరమల్ల రంజిత్ రెడ్డి మాట్లాడుతూ ఈ బడ్జెట్ లో ఆంధ్రప్రదేశ్, బీహార్ మినహిస్తే మిగిత 26 రాష్ట్రాలకు ప్రాదన్యత ఇవ్వకపొవడం బాధకరంఉపాధిహామీలో పనిదినాల ప్రకారం కేటాయింపు లేదు 2020-21 బడ్జెట్‌లో ఉపాధిహామీ పథకానికి 61,500 కోట్లు , 2021-22, 2022-23 బడ్జెట్ లో రూ.70 వేల కోట్లు, 2023-24 బడ్జెట్ లో 86 వేల కోట్లు కేటాయించింది. ప్రస్తుత బడ్జెట్ లో కూడా రూ. 86 వేల కో ట్లు కేటాయించింది. కాని 2023-24 సంవత్సరానికి ఐన ఖర్చు 1, 05,000 కోట్లు ఖర్చుతో పొల్చుకుంటే 19,300 కోట్లు తక్కువగా బడ్జెట్ కేటాయింపులు జరిగాయి. గత సంవత్సరం సంవత్సరం కంటే మెదటి మూడు నెలలో 5.74 కోట్ల పనిదినాలు జరిగాయి. పనిదినాల ప్రకారం బడ్జెట్ కేటాయింపులు జరగటం కూలీల పొట్టకొట్టడమే అవుతుందని అన్నారు.

సిసి రోడ్ల పనులను చేపట్టాలని కమిషనర్‌కు వినతి



నవతెలంగాణ-పరకాల

మున్సిపల్ పట్టణ పరిధిలోని 21 వార్డులో గతంలో ఆగిన సిసి రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించి వెంటనే పూర్తిచేసేలా ప్రత్యేక చొరవ చూపాలని మున్సిపల్ కమిషనర్ నరసింహ కు మంగళవారం 21 వార్డు కౌన్సిలర్ ఆర్పి జయంతి లాల్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టి యు ఎఫ్ ఐ డి సి ఫెస్ -2 లో భాగంగా పట్టణంలో ని 21 వ వార్డులో 25 కోట్ల నిధుల నుండి సుర రవి ఇంటి నుండి బంధం రోడ్డు వరకు, నటరాజ్ టాకీస్ వరకు సిసి రోడ్ల పనులను మళ్లీ పూర్తి చేసేలా చూడాలని అన్నారు. గత కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో నిధులు కేటాయించి పనులుచేసి మధ్యలోనే ఆపివేశారని , అలాంటివి మళ్లీ పునరావృతం కాకుండా సంబంధిత కాంట్రాక్టర్‌తో సిసి రోడ్ల నిర్మాణ పనులను చేపట్టి వార్డులో గుంతలమయం రోడ్లు లేకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు .

పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిగా రాజేశ్వరయ్యచారి, రాజన్న





నవతెలంగాణ-వేలేరు

తెలంగాణ పిఆర్టియు హనుమకొండ జిల్లా అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులుగా బి. రాజేశ్వరయ్యచారీ, బానోత్ రాజన్నలు బాధ్యతలు స్వీకరించారు. తెలంగాణ పిఆర్టియు వ్యవస్థాపక అధ్యక్షులు గాలిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి, రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గార్లపాటి ఉమాకర్ రెడ్డి, పర్వతి సత్యనారాయణ ల ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా అధ్యక్షులుగా బి.రాజేశ్వరయ్య చారిని మరొకమారు, నూతన ప్రధాన కార్యదర్శిగా బానోత్ రాజన్నని నియమిస్తూ సొమవారం ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాజన్న మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల కోసం, సంఘ పటిష్టత కోసం కషి చేస్తానని తనకు జిల్లా ప్రధాన కార్యదర్శి బాధ్యతలు అప్పగించినందుకు వ్యవస్థాపక అధ్యక్షులు హర్షవర్ధన్ రెడ్డికి, రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గార్లపాటి ఉమాకర్ రెడ్డి, పర్వతి సత్యనారాయణలకు ఉపాధ్యాయులైన సంఘ కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యకర్తలు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు భీమోజు రాజేశ్వరయ్య చారి, బానోత్ రాజన్నలకు శుభాకాంక్షలు తెలిపారు.

మాజీ ఎమ్మెల్యే గండ్ర పరామర్శ



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పత్తిపాకకు చెందిన ఆదిరెడ్డి తిరుపతిరెడ్డి తండ్రి గురువారెడ్డి ప్రధమ వర్ధంతి మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి సందర్శించి ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట నాయకులు గంట శ్యాంసుందర్ రెడ్డి, బండ నారాయణరెడ్డి, వైద్యుల తిరుపతిరెడ్డి, సాంబరెడ్డి, మాందాడి రాజు, తడక సదానందం, పోతుగంటి సుభాష్ పాల్గొన్నారు.

దివ్యాంగులకు క్షమాపణ చెప్పాలి

నవతెలంగాణ-శాయంపేట

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో వికలాంగుల కోటాపై ఐఏఎస్ అధికారి స్మిత సబర్వాల్ చేసిన అనుచిత వాక్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని మాజీ సర్పంచ్, దివ్యంగుల సంఘం నాయకులు కందగట్ల రవి మంగళవారం డిమాండ్ చేశారు. స్మిత సబర్వాల్ వికలాంగులపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఆమె తన స్థాయిని దిగజారుస్తుందని అన్నారు. దివ్యాంగులు కూడా అత్యున్నత స్థాయిలో ఐఏఎస్ అధికారులుగా, డాక్టర్లుగా, వారి వారి రంగాలలో తమశక్తి సామర్థ్యాలను చాటుతూ ఉన్నత స్థాయి సేవలు అందిస్తున్నట్లు గుర్తు చేశారు. దివ్యాంగుల మనోభావాలను దెబ్బ తినేలా చేసిన ఆమె వ్యా ఖ్యలను వెంటనే వెనక్కి తీసుకొని బహిరంగ క్షమాపణ చెప్పాలని రవి డిమాండ్ చేశారు.

గుట్కా ప్యాకెట్స్ పట్టివేత

నవతెలంగాణ-వేలేరు

మండలంలోని పీచర గ్రామానికి చెందిన రాగి సంతోష్ తండ్రి లక్ష్మయ్య, మారబోయిన అశోక్ తండ్రి బాలయ్యల నుండి రూ.3788లు విలువ గల గుట్కా పాకెట్స్ ని పట్టుకొని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై డి హరిత తెలిపారు.

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా కిష్టయ్య నియామకం

నవతెలంగాణ-రేగొండ



భూపాలపల్లి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌మండలంలోని రేపాక గ్రామానికి చెందిన గూటోజు కిష్టయ్య నియమితులయ్యారు. రేపాక గ్రామానికి చెందిన కిష్టయ్య గతంలో 1995 నుండి 2002 వరకు గ్రామ సర్పంచ్‌గా, 2004 నుండి2013 వరకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గా పనిచేశారు. మొదటి నుండి భూపాలపల్లి ఎమ్మెల్యే సత్యనారాయణ రావుకు ముఖ్య అనుచరుడిగా కొనసాగారు. ఎమ్మెల్యేకు విధేయతగా ఉన్న కిష్టయ్యకు భూపాలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ ఇవ్వడంతో పలువురు హర్ష వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా కిష్టయ్య మాట్లాడుతూ తనపై నమ్మకంతో మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి, భూపాలపల్లి ఎమ్మెల్యే సత్యనారాయణ రావుకు, పార్టీ శ్రేణులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ గా గుమ్మడి శ్రీదేవి నియామకం

నవతెలంగాణ-చిట్యాల:



చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా మండల కేంద్ర శివారు కోసూరుపల్లి గ్రామానికి చెందిన గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం, వ్యవసాయ శాఖ మంత్రి సోమవారం రాత్రి ఉత్తర్వులను జారీ చేశీవనఱ..గుమ్మడి శ్రీదేవి భూపాలపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గెలుపుకు తమదైన శైలిలో యఔషి చేశారు. గత 15 ఏళ్లుగా సత్యనారాయణ వెంటే ఉంటూ కాంగ్రెస్ జిల్లా మహిళా అధ్యక్షురాలిగా ఎన్నికై కాంగ్రెస్ పార్టీ కి సేవలందిస్తూ అనతి కాలంలోనే పార్టీలో మంచి గుర్తింపు తెచ్చుకొని కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గం లో గెలుపొందడం కోసం యఔషి చేశారు. చిట్యాల మొగళ్లపల్లి టేకుమట్ల మండలాలకు సంబంధించిన వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గా నియామకం కావడం పట్ల పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమపై నమ్మకంతో వ్యవసాయ కమిటీ చైర్మన్‌గా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు రాష్ట్ర నాయకులతో మాట్లాడి తన నియామకమానికి కృషి చేసినట్లు తెలిపారు, నాపై నమ్మకంతో నాకు ఇచ్చిన పదవికి వన్నెతెచ్చేలా చిత్తశుద్ధితో పని చేస్తానని తెలిపారు. రైతుల పక్షాన ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. మార్కెట్ అభివృద్ధి కోసం పాటుపడతానని తెలిపారు. నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, సీఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి, చిట్యాల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, జిల్లా శ్రేణులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

సివిల్ అసిస్టెంట్ గవర్నర్ ప్లీడర్ గా ఇందారపు శివకుమార్ నియామకం

నవతెలంగాణ-మల్హర్ రావు



ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి భూపాలపల్లి కోర్టు అసిస్టెంట్. తగవర్నమెంట్ ప్లీడరు గా మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామానికి చెందిన ఇందారపు శివకుమార్‌ను నియామకం చేసినట్లుగా మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి ఉత్తర్వులు అందజేశారు. ఉత్తర్వులు అందుకున్న శివకుమార్ మాట్లాడారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, భూపాలపల్లి స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, సీనియర్ న్యాయవాది పిసిసి సభ్యులు చల్లూరి మధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యత అప్పజెప్పిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రభుత్వానికి మంచి పేరు వచ్చే విధంగా న్యాయవాద వృత్తికి గౌరవం పెరిగే విధంగా పనిచేసి మంచి పేరు ప్రఖ్యాతులు ప్రభుత్వానికి తెస్తానని తెలిపారు.

అంబటిపల్లి పీహెచ్‌సీ ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



జిల్లాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ఫ్లెడ్ రిహబిడేషన్ సెంటర్ల(పునరావాస కేంద్రాలు) లను ఏర్పాటు చేసి ప్రజలకు సకాలంలో చికిత్స అందించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ చల్లా మధుసూదన్ వైద్యాధికారులకు, వైద్య సిబ్బంది కి ఆదేశించారు ఈసందర్భంగా అంబట్‌పల్లి పీహెచ్‌సీని తనిఖీ చేసి వైద్యులు, సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ తనఖీ లో వైద్యాధికారులు డాక్టర్. మౌనిక డాక్టర్ డాక్టర్ ఎ.మురళీధర్ రెడ్డి, నర్సింగ్ ఆఫీసర్ స్వప్న, మరియ, సుధాకర్,.నిర్మల మేరీ, మసూక్ ఆలీ సత్యనారాయణ ఎఎస్‌ఎంలు, సిబ్బంది పాల్గొన్నారు.

రైతు భీమా కోసం అర్హులైన రైతులు దరఖాస్తు చేసుకోవాలి

మండల వ్యవసాధికారి అత్తె సుధాకర్

నవతెలంగాణ-మల్హర్ రావు



వచ్చే నెల ఆగస్టు 5వ తేదీలోగా మండలంలోని అన్ని గ్రామాల్లోని అర్హులైన రైతులందరూ రైతు భీమా కోసం దరఖాస్తులు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి అత్తె సుధాకర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అర్హులైన రైతులు తేదీ 14-08-1965 నుండి14-08-2006 వరకు పుట్టిన వారై ఉండాలని, తేదీ 28-06-2024 లోపు పట్టాదారు పాస్ బుక్ పొందిన రైతులు మాత్రమే అర్హులన్నారు.18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన,కొత్తగా పట్టాదారు పాస్ బుక్ పొందిన రైతులు, ఇదివరకు రైతు భీమా నమోదు చేయని రైతులు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకునే రైతులు వారియొక్క పట్టాదార్ పాస్ పుస్తకం,ఆధార్ కార్డు,నామిని ఆధార్ కార్డు తీసుకొని సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారికి (ఏఈఓ) గ్రామంలోని రైతు వేదికలో అందజేసి రైతు బీమా నమోదు చేయించుకోవాలని కోరారు.

ముంపు ప్రాంతాలను పరిశీలించిన అదనపు కలెక్టర్

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు భూపాల్ పల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ కె. వెంకటేశ్వర్లు మంగళవారం ముంపు ప్రాంతాలను పరిశీలించారు. మద్దులపల్లి క్రాస్ రోడ్డు నుండి డ్యామేజ్ అయిన రోడ్డును చూపుకుంటూ పలుగుల కాంగ్రెస్ పార్టీ ఽ నాయకులు, పలుగుల కుంట్లం గ్రామ ప్రజలు, పెద్దలు అడిషనల్ కలెక్టర్‌ను బైకుపై తీసుకొనివెళ్లి మద్దులపల్లి క్రాస్ నుండి పలుగుల మీదుగా కుట్లేము గ్రామం వరకు రోడ్డును చూపించుకుంటూ తీసుకువెళ్లారు. కుంట్లం గ్రామంలో ముంపుకు గురయ్యే ఇండ్లను కూడా పరిశీలించారు. పలుగుల ఎస్సీ కాలనీ కూడా గోదావరి నది ఎక్కువగా వచ్చినప్పుడు ముంపుకు గురవుతున్నదని, బీసీ కాలనీలో కూడా ముంపుకు గురవుతున్నదని అదనపు అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. దీనికి అడిషనల్ కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. అదనపు కలెక్టర్ వెంటా మాజీ సర్పంచ్ చంద్రయ్య మాజీ ఉప సర్పంచ్ మానం లక్ష్మయ్య గ్రామస్తులు ఉన్నారు.

ఏవో మహేష్‌బాబు విధులు ఎంతో కీలకం: కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి



కలెక్టరేట్ లో ఏఓ విధులు ఎంతో కీలకమని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పరిపాలన అధికారిగా విధులు నిర్వహిస్తున్న మహేష్ బాబు ఇటీవల ములుగు జిల్లాకు బదిలీ అయిన సందర్భంగా మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఏవో మహేష్ బాబుకు పుష్పగు చ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టరేట్ లో పరిపాలన అధికారి పదవి చాలా కీలకమన్నారు. ఏ ఓ మహేష్ బాబు కలెక్టరేట్ తో పాటు అన్ని శాఖలను సమన్వయం చేశారన్నారు. ఏఓ మహేష్ బాబు దాదాపు 6 సంవత్సరాలు పాటు సుదీర్ఘంగా సేవలు అందించారని, అనుభవం కలిగిన అధికారి అని పేర్కొన్నారు. అందరితో కలివిడిగా ఉంటూ సమన్వయంతో విధులు. నిర్వహించారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ సంఘ అధ్యక్షులు శామ్యూల్, వైస్ ప్రెసిడెంట్ అవినాష్, ఎస్సీ అభివృద్ధి అధికారి సునీత, డి పి ఆర్ ఓ శ్రీనివాస్, వ్యవసాయ అధికారి విజయభాస్కర్, ఉద్యానవన అధికారి సంజీవరావు, డిఆర్డిఓ నరేష్, ఎస్సి కార్పొరేషన్ ఈడి వెంకటేశ్వర రావు, ఎల్డిఎం తిరుపతి, విద్యాశాఖ అధికారి రాజేందర్, డీటీఓ, పీఎఓ, జిల్లా గ్రౌండ్ వాటర్ అధికారులు పాల్గొన్నారు.

అర్హులందరికీ రుణమాఫీ చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలి



జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి

సాంకేతిక కారణాలతో రైతు రుణమాఫీ జరగని రైతుల సమస్యను పరిష్కరించి అర్హులకు రుణమాఫీ చేసేందుకు వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో రైతు రుణ మాఫీపై జిల్లా వ్యవసాయ అధికారితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ జిల్లాలో 16,502 మంది రైతులకు లక్ష లోపు రుణమాఫీ జరుగనుందని తెలిపారు. ఇందులో సహకార బ్యాంక్ లలో 2853 మంది రైతులకు 13.61 కోట్లు, వాణిజ్య బ్యాంకులలో 13649 మందికి 80.5 కోట్లు రుణం మాఫీ జరిగిందని, ఇందులో ఎవరికైనా రుణమాఫీ జరగకపోతే మండల లేదా జిల్లా వ్యవసాయ అధికారులను సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు. జిల్లాలో మిగిలిన రైతులకు రుణమాఫీలో ఎదురవుతున్న సాంకేతిక సమస్యను పరిష్కరించి త్వరలోనే రుణమాఫీ చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం సూచించిన విధంగా అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ జరుగుతుందని అపోహ చెందాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. రైతుల సందేహాలను నివత్తి చేసుకునేందుకు శ్రీ బాపు సహాయ వ్యవసాయ సంచాలకులు (టెక్నికల్) 7288894710 కు గాని, జిల్లా వ్యవసాయాధికారి . విజయ భాస్కర్ 7288894787 కు గాని సంప్రదించాలన్నారు. ఈ సమావేశం లో జిల్లా వ్యవసాయ అధికారి విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు



మహిళల ఆర్థిక స్వాలంబనకు మహిళా శక్తి క్యాంటీన్ లు ఏర్పాటు

మహిళల ఆర్థిక స్వావలంబన నకు మహిళా శక్తి క్యాంటీన్లు ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మహిళా శక్తి క్యాంటీన్ ఏర్పాటుపై ఐడివోసీలో రూములను పరిశీలించారు. ఈ సందర్భంగా క్యాంటీన్ ఏర్పాటు గురించి డిఆర్డీఓ నరేష్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వులు ప్రకారం జిల్లాలోని అన్ని మండలాలల్లో మహిళా సంఘాల ఆధ్వర్యంలో మహిళా శక్తి క్యాంటీన్లు ఏర్పాటు అలాగే ఐడిఓసి కార్యాలయంలో జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మహిళా శక్తి క్యాంటీన్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. మహిళా శక్తి క్యాంటీన్లు ఏర్పాటుకు మహిళా సంఘాల ద్వారా ప్రతిపాదనలు స్వీకరించాలని డిఆర్డీఓను ఆదేశించారు. ఐడిఓసిలో జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేయకున్న క్యాంటీన్ నాణ్యతకు ఆదర్శంగా నిలవాలని ఆయన తెలిపారు. సాంప్రదాయ వంటకాలను జిల్లా ప్రజలకు పరిచయం చేయాలని ఆయన పేర్కొన్నారు. స్థానికంగా లభ్యమయ్య వనరులు, వస్తువులు ఆధారంగా అవసరాలకు తగ్గట్టుగా మహిళా శక్తి క్యాంటీన్ కు బిజినెస్ మోడల్స్ రూపొందించాలని డిఆర్డీఓ కు సూచించారు. మన జిలాల్లో మండల, ఐడిఓసి కార్యాలయంలో ఏర్పాటు చేయనున్న మహిళా శక్తి క్యాంటీన్లు మోడల్ గా ఉండాలని ఆయన పేర్కొన్నారు. మహిళా సంఘాలను బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకుని వ్యాపార వేత్తలుగా ఆర్థికాభివద్ధిని సాధించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పాలన సేవా కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

ప్రజాపాలన దరఖాస్తులు తప్పులను సరి చేసేందుకు కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన ప్రజా పాలన సేవా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తనిఖీ చేశారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయం జి8, మొదటి అంతస్తులో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రాన్ని అయన తనిఖి చేసి పోర్టల్ లో తప్పులను సరి చేయు విధానాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ఎంపీడీవో కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయం, జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజా పాలన సేవా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గతంలో ప్రభుత్వం సూచించిన విధంగా ప్రజలు సంక్షేమ పథకాలు లబ్ధికి ప్రజాపాలన దరఖాస్తులు చేసుకున్నారని, అట్టి లబ్ధిదారులు దరఖాస్తుల్లో ఉన్న తప్పులను సరిచేసేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రజలు ఈ యొక్క సేవా కేంద్రాలలో ప్రజాపాలన దరఖాస్తుల్లో తప్పులను సరిచేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఓ శామ్యూల్, ఈడియం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

కంట్రోల్ రూమ్ ను తనిఖీ చేసిన కలెక్టర్

నిరంతరాయంగా కురుస్తున్న వర్షాలు కారణంగా అత్యవసర సేవలకు కలెక్టరేట్ లో ఏర్పాటుచేసిన వరద కంట్రోల్ రూమును జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూముకు ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను రిజిస్టర్ లో నమోదు చేస్తూ పరిష్కారానికి సంబంధిత అధికారులకు సిఫారసు చేస్తున్నట్లు తెలిపారు. వరద సహాయక చర్యల్లో భాగంగా అత్యవసర సేవలకు కలెక్టరేట్ లో 24 గంటలు పని చేయు విధంగా ఏర్పాటు చేసిన 9030632608, 18004251123 నంబర్లు కు కాల్ చేయాలని కలెక్టర్ ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఓ శామ్యూల్, ఈడియం శ్రీకాంత్‌లు పాల్గొన్నారు.

కుక్కల వృద్ధి నియంత్రణ కేంద్రాన్ని వినియోగంలోకి తేవాలి: కలెక్టర్

నవతెలంగాణ-భూపాలపల్లి

కుక్కల వద్ధి నియంత్రణ కేంద్రాన్ని వినియోగంలోకి తేవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మున్సిపల్ అధికారులను ఆదేశించారు.మంగళవారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటు చేసిన కుక్కల వృద్ధి నియంత్రణ కేంద్రం, బాంబుల గడ్డ వద్ద ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డ్, కలక్టర్ కార్యాలయం వెనుక ఉన్న తుమ్మల చెరువును మున్సిపల్ అధికారులతో కలిసి పరిశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కుక్కల వద్ధి నియంత్రణకు కు.ని ఆపరేషన్లు నిర్వహించేందుకు అనుభవజ్ఞులై వైద్యాధికారుఆ ద్వారా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కుక్కల వద్ధిని నియంత్రణ చేసేందుకు వీధి కుక్కలను యానిమల్ బర్త్ కేర్ యూనిట్ కు తరలించి కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేసి, సంరక్షణ తదుపరి వాటిని యదావిధిగా పట్టుకున్న స్థానాలలో విడిచి పెట్టాలని తెలిపారు. కుటుంబ నియంత్రణ వల్ల వీధి కుక్కల వద్ధిని నియంత్రణ జరుగుతుందని తెలిపారు.బాంబుల గడ్డ వద్ద ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డును పూర్తిస్థాయిలో వినియోగంలోకి తేవాలని తెలిపారు. ప్రతి ఇంటి నుండి తడి, పొడి చెత్త సేకరణ పక్కాగా జరగాలని, సేకరించిన వ్యర్థాలను డంపింగ్ యార్డులో వర్మీ తయారు చేసి వ్యర్థాలు నుండి ఆదాయం సమకూర్చే విధంగా మున్సిపాలిటీ చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. అనంతరం కలక్టరేట్



కార్యాలయం వెనుక ఉన్న తుమ్మలను పరిశీలించారు. పట్టణం నడిబొడ్డున ఉన్న ఈ చెరువును అందంగా తీర్చి దిద్ది ప్రజలు వాకింగ్ చేసేందుకు వాకింగ్ ట్రాక్, పూలమొక్కలు, కూర్చోడానికి బల్లలు, కుర్చీలు ఏర్పాటు చేసి ప్రజలకు ఆహ్లాదాన్ని పంచే విధంగా తయారు చేయాలని పేర్కొన్నారు. వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి వెనుక వైపు నీరు నిల్వ ఉండకుండా గ్రావెల్ తో నింపి, డ్రైనేజీలు నిర్మించి నీరు నిల్వలు లేకుండా చేయాలని మున్సిపల్ అధికారులను కలక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, ఏ.ఈ మానస, టిపిఓ సునీల్, తదితరులు పాల్గొన్నారు.



భూపాలపల్లి ఆర్డీవో వాహనం ఢీ..

ఇద్దరు పరిస్థితి విషమం

నవతెలంగాణ-గణపురం

మండలంలోని చేల్పూర్ శివారు కేటీపీపీ సమీపం కొంపల్లి క్రాస్ వద్ద మంగళవారం ద్విచక్ర వాహనాన్ని భూపాలపల్లి ఆర్డీవో మోతీలాల్ వాహనం అతివేగంగా వచ్చి ఢీకొట్టడంతో ఇద్దరికీ తీవ్ర గాయాలు కాగా వారి పరిస్థితి విషమంగా ఉంది. వివరాల ప్రకారం.. గాంధీనగర్ గ్రామంలో ఆర్డిఓ మోతీలాల్ అద్దె ఇంట్లో ఉంటున్నాడు. ఈ క్రమంలో ఆర్‌డీవో వాహనం భూపాలపల్లి కి వెళ్తుండగా భూపాలపల్లి నుండి కొంపల్లికి వెళ్తున్న పిల్లోనిపల్లి గ్రామానికి చెందిన పర్స సంపత్ (55), కొంపల్లి కి చెందిన సదాలా ఎల్లయ్య (50)లను అతివేగంగా వచ్చి ఢీ కొట్టింది. దీంతో ఇద్దరు ఎగిరి కొంత దూరంలో పడ్డారు. ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. క్షతగాత్రులను భూపాలపల్లి జిల్లా జనరల్ ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న గణపురం ఎస్సై సాంబమూర్తి ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు.

300 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

నవతెలంగాణ-గణపురం



మండల కేంద్రంలో సోమవారం తెల్లవారుజామున 300 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన కొందరు రేషన్ బియ్యాన్ని దాదాపు 400 బస్తాలు డంప్ చేసుకున్నారు. వీటిని ఒక డీసీఎం వాహనంలో ఎక్కించారు. తెల్లవారుజామున కావడంతో ఎవరూ చూడరనే ఉద్దేశంతో డీసీఎం వాహనాన్ని పోలీస్ స్టేషన్ ముందు నుండే తరలిస్తుండగా సమాచారం అందుకున్న ఎస్సై సాంబమూర్తి వాహనాన్ని అడ్డగించి పట్టుకున్నాడు. అంతేకాక ఆ వాహనంలో దాదాపు 200 బస్తాలు ఉండగా ఇంట్లో డంపు చేసిన మరో 200 బస్తాలను స్వాధీనం చేసుకున్నారు.

ఒకరికొకరు పట్టించుకున్నారు..

గణపురం మండల కేంద్రానికి చెందిన కొందరు అదే వీధికి ఉంటున్న కుటుంబాలు రేషన్ బియ్యం దందా కొనసాగిస్తున్నారు. గ్రామ గ్రామానికి తిరిగి రేషన్ బియ్యాన్ని పోగు చేసుకుని మండల కేంద్రంలో డంప్ చేస్తారు. లారీ లోడు కాగానే వాటిని గుట్టు చప్పుడు కాకుండా తెల్లవారు జామున లారీలను మహారాష్ట్ర తదితర గ్రామాలకు తరలిస్తుంటారు. ఈ క్రమంలో బియ్యాన్ని కిలో పది రూపాయల చొప్పున కొనుగోలు చేసి బయట 30. నుండి 50 రూపాయలకు కిలో చొప్పున అమ్ముతున్నట్లు సమాచారం. ఒక్క డీసీఎం లారీ పోయిందంటే దాదాపు 5 లక్షల వరకు మిగులుతుందని ఉద్దేశంతో ఆ కుటుంబాలు ఈ దందాను కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో ఆ వీధిలో ఉంటున్న కుటుంబాలు ఒకరిపై ఒకరు ఈర్ష పెంచుకొని డంప్ చేసిన బియ్యాన్ని పట్టించడం మొదలుపెట్టారు. దీంతో రెండు వర్గాలుగా విడిపోయి ఒకరి బియ్యాన్ని ఒకరు పట్టించుకోవడం మొదలుపెట్టారు. ఈ క్రమంలో మూడు రోజుల క్రితం ఒకరు డంప్ చేసుకున్న బియ్యాన్ని పట్టించగా అది మనసులో పెట్టుకున్న అతను ఎలాగైనా వాళ్ల బియ్యాన్ని కూడా పట్టించాలనే ఉద్దేశంతో కాపు కాశాడు. సోమవారం తెల్లవారుజామున లారీ లోడ్ కావడంతో లారీ వెనకాల వెంబడించి పోలీస్ స్టేషన్ రాగానే పోలీసులకు సమాచారం ఇచ్చి లారీ ముందు ద్విచక్ర వాహనాన్ని పెట్టి లారీని ఆపాడు. లారీని కదల నివ్వకుండా దాని ముందు కూర్చున్నాడు లారీని పోనివ్వమని ఎంత బ్రతిమిలాడినా వినకుండా గొడవకు దిగాడు. అప్పటికే ఎస్సై మచ్చ సాంబమూర్తి అక్కడికి చేరుకొని లారీని స్వాధీనం చేసుకున్నాడు.

ఇద్దరిపై కేసు నమోదు


మండల కేంద్రంలో మంగళవారం పీడీఎస్ బియ్యం పట్టుకుని ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై మచ్చ సాంబమూర్తి తెలిపారు . గణపురం లోని ఒక ఇంట్లో నిలువచేసిన సుమారు 80 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకొని మోటం సాంబయ్య అనే వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అలాగే వెలుతుర్లపల్లి గ్రామం నుంచి డీసీఎం వ్యాన్ లో తరలిస్తున్న సుమారు 90 క్వింటాళ్లకుపైగా బియ్యాన్ని పట్టుకుని వాహనంతో పాటు దుప్పటి విజయ్ అనే వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

కేంద్ర బడ్జెట్... తిరోగమన బడ్జెట్...

పేదలకు కాదు... పెద్దోడికే ఉపయోగం

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు

నవతెలంగాణ-భూపాలపల్లి



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ తిరోగమన బడ్జెట్, పేదలకు కాదు.. పెద్దోడికే ఉపయోగం అని సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... అధిక స్థాయి నిరుద్యోగం, అధిక ఆహార ద్రవ్యోల్బణం రేటు, అసమానతల యొక్క అపూర్వమైన విస్తరణ, ప్రైవేట్ పెట్టుబడుల మందగమనం వంటి ఆర్థిక వాస్తవాల నేపథ్యంలో, బడ్జెట్ ఆర్థిక కార్యకలాపాలను విస్తరించడంపై దృష్టి పెట్టాలన్నారు. ప్రతిపాదనలు సంకోచం తిరోగమనం. ఇది ప్రజలపై మరిన్ని కష్టాలను విధించడమే కాకుండా పెట్టుబడి ఉపాధి కల్పన స్థాయిలను అణచివేస్తుందన్నారు. ప్రభుత్వ ఆదాయ ఆదాయాలు 14.5 శాతం పెరిగితే ఖర్చులు 5.94 శాతం మాత్రమే పెరిగాయని బడ్జెట్ గణాంకాలు చెబుతున్నాయని, ఆర్థిక కార్యకలాపాల విస్తరణకు ఈ ఆదాయాలను ఉపయోగించకుండా, ఆర్థిక లోటును తగ్గించడానికి, అంతర్జాతీయ ఆర్థిక మూలధనాన్ని సంతృప్తి పరచడానికి, జిడిపిలో 5.8 శాతం నుండి 4.9 శాతానికి ఉపయోగించబడిందన్నారు. బడ్జెట్‌లో అంచనా వేసిన జిడిపి లెక్కలు డేటా ఫడ్జింగ్‌లో మరో కసరత్తు. నామమాత్రపు జిడిపి వృద్ధి 10.5 శాతంగా అంచనా వేయబడిందన్నారు. 6.5 నుండి 7 శాతం వృద్ధి చెందుతుందని అంచనా వేయబడిన వాస్తవ జిడిపి నామమాత్రపు వద్ధిని 'కోర్' ద్రవ్యోల్బణం రేటు 3 శాతం ద్వారా తగ్గించడం ద్వారా లెక్కించబడుతుందన్నారు. ఇది అధిక ఆహార ద్రవ్యోల్బణం రేటు 9.4 శాతం మినహాయించి, వాస్తవ జిడిపి వద్ధిని అతిశయోక్తి చేస్తుందన్నారు. ప్రభుత్వ వ్యయాన్ని మరింతగా పెంచి, తగ్గింపులు గణనీయంగా తగ్గించబడ్డాయి. ఎరువుల సబ్సిడీని రూ. 24894 కోర్లు మరియు ఆహార సబ్సిడీ రూ. 7082 కోట్లు. జిడిపిలో విద్య, ఆరోగ్యం మరియు గ్రామీణాభివద్ధికి చేసే ఖర్చులు ఎక్కువ లేదా తక్కువ మారవు అని తెలిపారు. ఎంజీఎం.ఆర్ఇజిఎస్ ను మరింత నిర్లక్ష్యం చేయబడుతోందన్నారు. బడ్జెట్ కేటాయింపులు రూ.86,000 కోట్లు, ఇది ఎఫ్ వై '23లో ఖర్చు చేసిన దానికంటే తక్కువ అయితే, ఈ ఆర్థిక సంవత్సరంలో మొదటి నాలుగు నెలల్లో ఇప్పటికే రూ.41,500 కోట్లు ఖర్చు చేయగా, మిగిలిన ఎనిమిది నెలలకు కేవలం రూ.44,500 కోట్లు మాత్రమే మిగిలిందన్నారు. స్పష్టంగా, గ్రామీణ భారతదేశంలోని లోతైన నిరుద్యోగ సంక్షోభాన్ని పరిష్కరించడానికి ఇది పూర్తిగా సరిపోదన్నారు. భారతదేశంలోని అత్యంత సంపన్నులపై సంపద లేదా వారసత్వ పన్ను ప్రతిపాదనను పరిగణనలోకి తీసుకోవడానికి లేదా ప్రజలపై పరోక్ష పన్ను భారంపై ఎలాంటి ఉపశమనాన్ని పొందేందుకు నిరాకరించిందన్నారు. ప్రజల , ఆర్థిక వ్యవస్థ యొక్క ముఖ్యమైన సమస్యలను పరిష్కరించడంలో బడ్జెట్ విఫలమైనందుకు నిరసన కార్యక్రమాలకు సిద్ధం కావాలని నాయన పిలుపునిచ్చారు.

'నవ తెలంగాణ' కథనానికి స్పందన..

పాత రుద్రారంలో విస్తృతంగా పారిశుద్ధ్య పనులు

నవతెలంగాణ-మల్హర్ రావు.

'నవతెలంగాణ' దినపత్రికలో మంగళవారం ప్రచురించిన అపరిశుభ్రంగా పాత రుద్రారం, అనే కథనానికి ఎట్టకేలకు మండల పరిషత్ అధికారులు స్పందించారు. మండల ఎంపీవో విక్రమ్ కుమార్ ఆదేశాల మేరకు రుద్రారం గ్రామ పంచాయతీ కార్యదర్శి సాయి చరణ్ ఆధ్వర్యంలో మంగళవారం విస్తృతంగా పారిశుద్ధ్య పనులు చేపట్టారు. మిషన్ భగీరథ తాగునీరు కలుషితం కాకుండా, మురుగునీరు,వర్షపు నీరు చేరకుండా గేట్‌వాల్‌పై చాంబర్ నిర్మించారు.గ్రామంలో 1,6 వార్డుల్లో మురికి కాల్వల్లో పేరుకుపోయిన చెత్త, చెదారం తొలగించారు. అంతర్గత రోడ్లపై మురికి నీరు ప్రవహించకుండా జేసిబితో సైడ్‌డ్రైన్ కాల్వలు తీశారు. అంతర్గత రోడ్లకు ఇరువైపులా ఉన్న, పిచ్చిమొక్కలు, గడ్డిని శుభ్రం చేశారు. ఈగలు, దోమలతో, సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా బ్లీచింగ్ పౌడర్ చల్లారు.



ఘనంగా బీఎంఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ -కోల్ బెల్ట్:



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బీఎంఎస్) కార్యాలయంలో బీఎంఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఎంఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అప్పాని శ్రీనివాస్ హాజరై బీఎంఎస్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశం కోసం పనిచేస్తాం....తగిన వేతనం సాధిస్తాం అనే నినాదం బీఎంఎస్ సొంతమని, కార్మికులు దేశం పట్ల అంకితభావం కలిగి ఉన్నప్పుడు వారిలో దేశభక్తి నిర్మాణమవుతుందని , దేశభక్తిని నింపి, జాతీయతా భావాన్ని పెంపొందించడం ద్వారా దేశ సేవకు అంకితం కావాలని పిలుపునిచ్చారు. గత ఏడు దశాబ్దాలుగా భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) రాజకీయాలకు అతీతంగా పనిచేస్తూ దేశ క్షేమం, పరిశ్రమలు, కార్మిక సంక్షేమం గూర్చి పాటుపడుతూ ముందుకు సాగుతున్నదని సగర్వంగా చెప్పారు. ఏడు దశాబ్దాల ఘన చరిత్ర గలిగిన బీఎంఎస్ ను కార్మిక హక్కుల సాధన కోసం కార్మికులు బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వి.సుజెందర్ కార్యదర్శి, నాయకులు పంద్రాల మల్లేష్, సట్యారి శ్రీనివాస్, రాసకట్ల నర్సింగరావు, రఘుపతిరెడ్డి , పని రమేష్, అల్లం శ్రీనివాస్, రాజ్ కుమార్, రాజు, రాజన్న, మల్లేష్, రమణ రెడ్డి, వెంకటేశ్వర్లు, అన్నం శ్రీనివాస్, ఓరం లక్ష్మణ , సమ్మయ్య, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జనగామ
బుధవారం | జులై 24, 2024 | www.navatelangana.com

మెనూ ప్రకారం ఆహారం అందించాలి

- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

నవతెలంగాణ-జనగామ



ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం చిన్నారులకు ఆహారం అందించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కోర్టు వద్ద గల మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న బాల సదనాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీచేశారు. ఈ సందర్భంగా బాల సదనంలోని అన్ని గదులను పరిశీలించి, పిల్లలకు అందిస్తున్న ఆహారం, అలాగే వారికి అందిస్తున్న సేవలగురించి అడిగి తెలుసుకున్నారు. సీసీ కెమెరాలను పర్యవేక్షించి, విధులను సక్రమంగా నిర్వహించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. నైట్ వాచ్‌మెన్ తప్పనిసరిగా సాయంత్రం 4 గంటల నుంచి ఉదయం 9 గంటల వరకు బాలసదనంలో ఉండాలన్నారు. నిర్దేశించిన మెనూ ప్రకారం ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం అందించాలని సదనం సూపరింటెండెంట్‌ను ఆదేశించారు. మెడికల్ ఆఫీసర్ నెంబరు, చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్, ఇతర ఎమర్జెన్సీ నెంబర్లు డిస్ప్లే చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. బాలసదనం బిల్డింగ్ పెండింగ్ మరమ్మతులన్నీ పూర్తి చేయించాలని ఆదేశించారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట జిల్లా సంక్షేమ అధికారిణి జయంతి, జిల్లా బాలల పరిరక్షణ అధికారి రవికాంత్, ఎఫ్ఆర్వో రాజు, బాలసదనం సూపరింటెండెంట్ వేరోనిక, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోటుపుస్తకాలు పంపిణీ

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



రఘునాథపల్లి మండలం కంచనపల్లి ప్రాథమిక పాఠశాలలో కాంగ్రెస్ నాయకులు రాపోలు రామ్మూర్తి కుమారులు రాపోలు నవీన్, రాపోలు పృథ్వీలు విద్యార్థులకు మంగళవారం నోటు పుస్తకాలు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామ్మూర్తి విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మూసివేసిన ప్రభుత్వ పాఠశాలను తిరిగి ఏర్పాటు చేయాలని ఆదే శంతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి చొరవతో పాఠశాల తిరిగి పున ప్రారంభిం చ డంతో పట్ల గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం వనమహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థులకు మొక్కలను పంపిణీ చేశారు. ఈ కా ర్యక్రమంలో అయిత జయరాములు, తుమ్మ విజయమేరీ, జోజిరెడ్డి, ఎంఈఓ రఘునందన్, మాజీ సర్పంచ్ హరినాథ్, గోపు శౌరెడ్డి, వెంకట నర్సు, రాజేందర్, బుర్ర రవి, బిక్షపతి, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీ అమలు హర్షణీయం

- పీఏసీఎస్ వైస్ చైర్మన్ చిర్ర నాగరాజు

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



రుణమాఫీ అమలు హర్షణీయమని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వైస్ చైర్మన్ చిర్ర నాగరాజు అన్నారు. మంగళవారం చిల్పూర్ మండలం పల్లగుట్ట గ్రామంలో రైతులతో కలిసి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ పథకాన్ని అమలు చేస్తున్న క్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం బ్యాంకులోని రైతు ఖాతాదారులు వివరాలు తెలిపి బ్యాంకులో రూ. 1లక్ష లోపు ఉన్నవారికిఆఫీ అయిందా లేదా సరిచూసుకోవాలని సూచించారు. అలాగే రూ. రెండు లక్షల రుణమాఫీ కూడా త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి బాపునాయక్, రైతులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే పోరాటాలు

నవతెలంగాణ-తరిగొప్పుల



ప్రజా సమస్యల పరిష్కారానికి సీపీఐ పనిచేస్తుందని ఆ పార్టీ సీపీఐ జిల్లా కార్యదర్శి ఆది సాయన్న అన్నారు. మండల స్థాయి సమావేశం మంగళవారం మండలకేంద్రంలో పార్టీ మండల అధ్యక్షుడు నిల కనకయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో సాయన్న మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రతీకార్యకర్త పని చేయాలని పిలుపునిచ్చారు. ఆరు గ్యారంటీ పథకాల హామీల ద్వారా అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. అనంతరం మండల నూతన కమిటీ నీ ఎక గ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జనార్ధన్, సుగుణ మ్మ, అంజయ్య, నర్సయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల ఆధ్వర్యంలో సామాజిక సేవ

నవతెలంగాణ-లింగాలగణపురం



గత రెండు మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు రహదారులపై గుంతలు పడి ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు పరిస్థితులను గమనించిన ఎస్సై రాజు ఆధ్వర్యంలో మంగళవారం గుంతలపై రాతిపొడితో పూడ్చి వేశారు. మండలంలోని నెల్లుట్లలో, జనగామ-సూర్యపేట జాతీయరహదారిపై, మండల కేంద్రంలో జనగామ మొత్కురు రోడ్డుపై గుంతలు పడి ప్రజలు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో పోలీసులు రాతిపొడి తెప్పించి జెసిపి సహాయం పూడ్చిమరమ్మతులు చేపట్టారు. శాంతి భద్రతల పరిరక్షణ తోపాటు సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సంస్థ విస్తరణలోనాణ్యత ప్రమాణాలు పాటించాలి

- లయన్స్ గవర్నర్ వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-జనగామ



సమాజంలోని అవసరార్థులను అవసర సమయంలో ఆదుకునే లయన్స్ సేవా సంస్థ విస్తరణలో నాణ్యత పాటించాలని, సేవాతత్పరత గల స్థితిమంతులైన పౌరులు ఈ సంస్థలో చేరాలని 320ఎఫ్ జిల్లా గవర్నర్ లయన్ కుందూరు వెంకట్ రెడ్డి కోరారు. సోమవారం రాత్రి లయన్స్ భవన్‌లో జరిగిన లయన్స్ క్లబ్ జనగామ ఆబాద్ 34 వ కార్యవర్గ సభ్యుల పదవీ ప్రమాణ స్వీకారోత్సవం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆబాద్ క్లబ్ అధ్యక్షుడు శ్రీభాష్యం రఘు అధ్యక్షతన జరిగిన సమావేశంలో వెంకట్ రెడ్డి మాట్లాడుతూ వసుదైక కుటుంబం లయన్స్ సంస్థలో సభ్యులుగా చేరీ సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం వల్ల లభించే సంతృప్తి వెలకట్టలేమని అంటూ సేవాభిలాషులందరు ఈ సంస్థలో చేరాలని కోరారు. ఇన్స్టాలేషన్ అధికారిగా పాల్గొన్న ఫస్ట్‌వైస్ జిల్లా గవర్నర్ డాక్టర్ కే.చంద్రశేఖర నూతన కార్యవర్గం సారథి డాక్టర్ పి.నాగేశ్వరరావు వారి టీం సభ్యులచేత పదవీ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆయన కార్యవర్గ సభ్యులు ప్రత్యే కించి కార్యనిర్వాహకులైన అధ్యక్ష,కార్యదర్శి కోశాధికారిల బాధ్యతలను క్షు ణ్ణంగా వివరించారు. ప్రమాణ స్వీకారం చేసిన డాక్టర్ నాగేశ్వరరావు మాట్లా డుతూ యువత పెడదారి పట్టకుండా మాదకద్రవ్యాల వల్ల జరిగే నష్టాల గురించి అవగాహణ కార్యక్రమాలు నిర్వహించడం తో పాటు మధుమేహం లాంటి వ్యాధులను అరికట్టడం విషయంలో ఈ సంవత్సరం ప్రత్యేక ప్రణాళికతో పని చేయగలమని తెలిపారు. నూతన కార్యవర్గం అధ్యక్షుడు డాక్టర్ పి.నాగేశ్వర్ రావు, కార్యదర్శి శ్యాంసుందర్ మాషెట్టి, కోశాధికారి పుల్లం సురేశ్ కుమార్ వారి టీం సభ్యులను అభినందిస్తూ సెకండ్ వైస్ జిల్లా గవర్నర్ నరహరి సుధాకర్‌రెడ్డి, పూర్వ జిల్లా గవర్నర్‌లు డాక్టర్ డి.లవకుమార్‌రెడ్డి, కన్నపరశురాములు, జిల్లా క్యాబినెట్ కార్యదర్శి సయ్యద్ హబీబ్, జిల్లాజిఎంటి కో-ఆర్డినేటర్ పెద్ది వెంకట్ నారాయణగౌడ్, జిఎస్‌టి కో-ఆర్డినేటర్ ఆర్.రమణారెడ్డి రీజియన్ చైర్మన్ కలువల భాస్కర్ రెడ్డి, కో రీజియన్ చైర్మన్ లు ఎం. యాది రెడ్డి, సీహెచ్ రవీందర్ రెడ్డి, జోన్ చైర్మన్ శ్రీభాష్యం రఘు, అదనపు జిల్లా క్యాబినెట్ కార్యదర్శులు పబ్బ చంద్రశేఖర్, శ్రీరాం శ్రీనివాస్, కుర్రెముల యాదగిరి, కృష్ణా జీవన్ బజాజ్, జిల్లా నాయకులు డాక్టర్ వద్దిరాజ్ శ్రీకాంత్, చంద్రగిరి ప్రసాద్, కే.రాంగోపాల్‌రెడ్డి, డాక్టర్ శీహెచ్ శ్రీనివాస్, ఎం.బాలనర్సయ్య, కే.రాజశేఖర రెడ్డి, చిర్రఉపేందర్ రెడ్డి, ఎన్.రవీందర్, ఏ.ప్రభాకరరావు, టి.వెంకట మల్లారెడ్డి, జి. ప్రమోద్కుమార్, కె. సుభాష్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

బాధ్యతగా పనిచేస్తేనే ఉపాధ్యాయులకు గుర్తింపు

నవతెలంగాణ-పాలకుర్తి



విద్యార్థుల ప్రతిభ ను గుర్తించడం లో ఉపాధ్యాయులు దృష్టి పెట్టాలని కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు అన్నారు. మంగళవారం మండలంలోని విసునూరు ఉన్నతపాఠశాలలో పనిచేసిన ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లడంతో వారిని ఘనంగా సన్మానించి బదిలీపై వచ్చిన ఉపాధ్యాయులకు స్వాగతం పలికారు. అనంతరం హెచ్ఎం దేవేందర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాఘవరావు మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు బాధ్యతగా పనిచేయాలన్నారు. బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను విద్యార్థులు ఘనంగా సత్కరించి గురువులపై గురు భక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నకిర్త యాకయ్య, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ బేజాడి సుమలత సంపత్, మండల నోడల్ అధికారి పోతుగంటి నర్సయ్య, శ్రీనివాస్, వెంకటయ్య, నజీమా, మాధవి, పాషా,నరసింహస్వామి, బాబయ్య, శోభారాణి, వాణీదేవి, అమరలింగేశ్వరి వెంకటాచారి పాల్గొన్నారు.

పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టిసారించాలి : అదనపు కలెక్టర్



నవతెలంగాణ-జనగామ

వర్షాలు కురుస్తున్న దృష్ట్యా పట్టణంలోని పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక మునిసిపల్ కార్యాలయంలో మునిసిపల్ ఛైర్పర్సన్ పోకల జమున ఆధ్వర్యంలో పురపాలక సంఘం కాన్ఫరెన్స్ హాల్‌లో కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కౌన్సిల్ సమావేశంలో పలువురు కౌన్సిలర్లు పారిశుధ్యం, కుక్కల బెడదపై చర్చించారు. కుక్కలను, పందులను అదుపు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.అనంతరం యధావిధిగా ఎజెండా అంశాలపై చర్చ లేకుండానే కౌన్సిల్లో ప్రవే శపెట్టిన 30 ఎజెండా అంశాలు యధావిధిగా కౌన్సిలర్లు ఆమోదం తెలిపారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ శానిటేషన్, వీధి దీపాలు, వీధి కుక్కల బెడద, వైకుంఠధామం, పల్లె ప్రకృతి వనాలు, తదితర పలు అభివృద్ధి కార్యక్రమాలపై వివరించారు. సీజన వ్యాధులు ప్రభలకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. పరిసరాల పరిశుభ్రత పై ప్రత్యేక దష్టి కేంద్రీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఏఈ మహిపాల్ యాదవ్, వైస్ చైర్మన్ మేకల రాంప్రసాద్, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ మెంబర్లు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ హాస్టల్లో అధ్యయన యాత్రలు జయప్రదం చేయండి

- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొట్ల శేఖర్

నవతెలంగాణ-జనగామ

జిల్లాలోని ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్‌లో కేవీపీఎస్ ఆధ్వర్యంలో ఈనెల 30 వరకు నిర్వహించు అధ్యయన యాత్రలను జయప్రదం చేయాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొట్లశేఖర్ పిలుపునిచ్చారు. మంగళవారం జనగామ పట్టణంలోని ఎస్సీహాస్టల్లో కేవీపీఎస్ ఆధ్వర్యంలో అధ్యయన యాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా బొట్ల శేఖర్ మాట్లాడుతూ సంక్షేమ హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలు రూ.2500లు, పాకేట్‌మని రూ. 1000లు ఇవ్వాలన్నారు. సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలను పెంచాలని డిమాండ్ చేశారు. మెనూ సక్రమంగా అమలు చేసి విద్యార్థులకు పోషకాహారాన్ని అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హాస్టల్లో మంచినీటి సౌకర్యం లేదని నల్లానీటినే విద్యార్థులు తాగుతున్నారని అన్నారు. అదనపు గదులను నిర్మించాలన్నారు. స్నానాలు బట్టలువాష్ చేసుకోవడానికి వాష్ ఏరియా లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 15 నెలలుగా భవనం అద్దె చెల్లించడం లేదన్నారు. విద్యార్థులకు పోటీ పరీక్షల మెటీరియల్ ప్రభుత్వం అందించాల న్నారు.

హాస్టల్లో ఉదయం పెట్టాల్సిన టిఫిన్ ప్రతీరోజు పప్పుతో కూడిన రైస్‌పెడుతున్నారని తెలిపారు. కనీసం ఇడ్లీ, వడ, పూరి, దోష వంటి టిఫిన్లకు విద్యార్థులు నోచుకోవట్లేదని చెప్పారు.విద్యార్థులకు పౌరసరఫరాల శాఖ నుండి సన్న బి య్యం అందిస్తున్నామని పదేపదే చెబుతున్నారని కానీ అవి సన్న బియ్యం కాదన్నారు. కొత్త బియ్యం కావడం వలన అన్నం ముద్దగా మారిందన్నారు. 2016 సంవత్సరం నుంచి కేవలం రూ.1500లు మాత్రమే అందిస్తున్నారని అవి సరిపోవటం లేదన్నారు. విద్యార్థుల లైబ్రరీలో పోటీ పరీక్షల మెటీరియల్ ఇవ్వాలన్నారు. ఆట వస్తువులు అందించాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం లేకపోవడంతో చదువులపై దాని ప్రభావం పడుతుందన్నారు. సోషల్ వెల్ఫేర్ జిల్లా అధికారులు మూడు నెలలకోసారి తనిఖీ చేయాలని స్థానిక సమస్యలన్నీటిని పరిష్కరించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సాంఘిక సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు మెస్‌చార్జీల పెంపుద లకు తక్షణమే బడ్జెట్ కేటాయించాలన్నారు. హాస్టల్‌కు ప్రభుత్వ వైద్యాధికారులు నెలకోసారి సందర్శించి విద్యార్థుల ఆరోగ్య సమస్యల్ని తెలుసుకోవాలన్నారు.



అనంతరం జిల్లాఅధ్యక్షుడు తుటి దేవాదానం ఆధ్వర్యం లో హాస్టల్ నూతన నూతన కమిటీఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బానోతు అశోక్, కార్యదర్శి బిరోస్టి రోహిత్, ఉపాధ్యక్షులు తరుణ్, సహకార కార్యదర్శి డిడి గణేష్, కమిటీ సభ్యులుగా మీసాల సింహాద్రి, మల్లం ప్రశాంత్, సదురాజు, నిమ్మగిరి బాలు, బాలకృష్ణ, నవీన్, కిరణ్, విశాల్, రాకేష్, శివమణి, కాకర్ల రణవీర్, రాకేష్ రెడ్డి తదితరులను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు పల్లేర్ల లలిత, గడ్డం యాదగిరి హాస్టల్ విద్యార్థులు పాల్గొన్నారు.

'ఉజ్వల పాయింట్' పేరుతో గ్యాస్ ఏజెన్సీల దందా



- పాలకుర్తిలో యథేచ్ఛగా రీ ఫిల్లింగ్ కేంద్రాలు
- ఒక్కో కేంద్రానికి 10 సిలిండర్‌లను అందిస్తున్న గ్యాస్ ఏజెన్సీ డీలర్లు
- అనుమతులు తీసుకున్నారు : డెలివరీ బాయ్‌లు
- నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు : సివిల్ సప్లై అధికారులు

నవతెలంగాణ-పాలకుర్తి

'ఉజ్వలపాయింట్' పేరుతో గ్యాస్ ఏజెన్సీలు దందాలకు పాల్పడుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం అర్హులైన పేదలందరికీ ఉచితంగా ఉజ్వల పథకంలో గ్యాస్‌లను మంజూరు చేస్తుండగా గ్యాస్ ఏజెన్సీల డీలర్లు నిబంధనలను అతిక్రమిస్తూ ఉజ్వల పాయింట్ పేరుతో గ్యాస్ రీఫిల్లింగ్ కు పాల్పడుచున్న వ్యాపారస్తులకు గ్యాస్ ఏజెన్సీ డీలర్లు మద్దతుగా నిలవడంతో పాలకుర్తిలో గ్యాస్ రీఫిల్లింగ్ దందా యదేచ్ఛగా కొనసాగుతుంది. ఒక్కొక్క సిలిండర్‌కు ఒక్కొక్కరి వద్ద రూ. 500 నుండి రూ.1000లవరకు అక్రమంగా దోచుకుంటున్నారు. ఉజ్వల స్కీం ద్వారా రీ ఫీలింగ్ కొరకు ఒక్కొక్క నిర్వాహకుడికి గ్యాస్ ఏజెన్సీల డీలర్లు 10వరకు గ్యాస్ సిలిండర్‌లను అందించడంతో దళారీలు ఒక్కో సిలిండర్‌పై రూ.200లు పేదల నుండి అదనంగా వసూలు చేస్తూ గ్యాస్ సిలిండర్లను అమ్ముకుంటున్నారు. ఉజ్వల పాయింట్ పేరుతో ఏర్పాటు చేసుకున్న గ్యాస్ రీఫిల్లింగ్ కేంద్రాలకు గ్యాస్ ఏజెన్సీ అనుమతి మేరకే గ్యాస్‌సిలిండర్లను అందిస్తున్నామని గ్యాస్ డెలివరీ బాయ్‌లు మంగళవారం తెల్చి చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి గ్యాస్ సబ్సిడీ అందిస్తున్నప్పటికీ దళారీలు సబ్సిడీ వ్యవస్థకు మంగళం పాడేవిధంగా వ్యవహరిస్తున్నారు. రీ ఫీల్లింగ్ దళారీలు ఇతరుల పేరున గ్యాస్‌లు బుక్ చేసుకుని అక్రమ వ్యాపారానికి పాల్పడుతున్నారు.

పాలకుర్తిలో రీఫిల్లింగ్ వ్యాపారంతో పాటు గ్యాస్ సిలిండర్ల వ్యాపారం యదేచ్ఛగా కొనసాగు తున్నప్పటికీ సంబంధిత శాఖల అధికారులు అంటీముట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని విమర్శలు ఉన్నాయి. గ్రా మాలకు దూరంగా అనుమతులు తీసుకొని రీఫిల్లింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాల్సి ఉండగా, నిబంధనలను తుంగలోతొక్కి జనసంచారంలో ఇండ్ల మధ్య గ్యాస్ రీ ఫీలింగ్ లు చేస్తున్నప్పటికీ సివిల్ సప్లై అధికారులు, అగ్నిమాపకశాఖ అధికారులు చర్యలు తీసుకోకపోవడంపై పలు అనుమానాలకు దారితీస్తుంది. గ్యాస్ రీఫిల్లింగ్‌కు ఎలాంటి అనుమతులు లేకుండా విచ్చలవిడిగా రీ ఫీలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసుకుంటున్నా నియంత్రించడంలో అధికారులు ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని పలువురు చర్చించుకుంటున్నారు. గ్యాస్ రీఫిల్లింగ్‌ల వల్ల ప్రమాదాలు జరిగితే ప్రాణనష్టం జరుగుతుందని ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. గ్యాస్ రీఫిలింగ్ కేంద్రాలపై దాడులు చేసి చర్యలు తీసుకోవాల్సిన సంబంధిత అధికారులు మామూళ్ల మత్తులో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు ఉన్నాయి.

చర్యలు తప్పవు : దేవా నాయక్, కొడకండ్ల సివిల్ సప్లై అధికారి

ఉజ్వల స్కీం పేరుతో గ్యాస్ ల రి ఫీలింగ్ కు పాల్పడుతున్న వారిపై చర్యలు తప్పవని, రీ ఫీలింగ్ కేంద్రాలకు గ్యాస్ సిలిండర్లు అందిస్తున్న కంపెనీలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కొడకండ్ల సివిల్ సప్లై అధికారి దేవా నాయక్ హెచ్చరించారు.

రీ ఫీలింగ్ కేంద్రాలకు అనుమతులు లేవు : అగ్నిమాపక శాఖ అధికారి శ్రీరాములు

గ్యాస్ రీఫిలింగ్ కేంద్రాలకు అక్రమంగా పాల్పడుతున్న వారికి ఎలాంటి అనుమతులు లేవు. జనసంచారంలో రీఫీలింగ్ పాల్పడితే ఎలాంటి ప్రమాదాలు జరిగిన భారీ ప్రాణనష్టం జరిగే అవకాశాలు ఉన్నాయి. త్వరలో రీఫిలింగ్ కేంద్రాలపై దాడులు నిర్వహించి చర్యలు తీసుకుంటాం.

సేవాలాల్ సేన రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

సేవలాల్ సేన జనగామ జిల్లా అధ్యక్షులు ధరావత్ శంకర్‌నాయక్ మాట్లాడుతూ సేవాలాల్ సేన త్రిసభ్య కమిటీ ఆదేశానుసారం ఆగస్టు 9వ తారీఖున జరుగు ప్రపంచ ఆదివాసి గిరిజన దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్ర మహాసభను జయప్రదం చేయవలసిందిగా సేవాలాల్ సేన సైనికులకు, అనుబంధ సంఘ నాయకులకు, మేధావులకు పిలుపు ఇవ్వడం జరిగింది. బంజారా జాతి కోల్పోతున్న సంప్రదాయ సంస్కృతిని పరిరక్షిస్తూ గిరిజనులకు రాజ్యాంగంలో కల్పించిన హక్కులు మరియు జాతి మనుగడతో పాటు రాజ్యాధికార సాధనే లక్ష్యంగా సేవాలాల్ సేన పని చేస్తుందన్నారు. రాష్ట్రంలో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనులకు ఇచ్చిన ప్రతి హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ గిరిజన లంబాడీలకు అన్ని రంగాల్లో సముచితస్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. 10శాతం గిరిజన రిజర్వేషన్ పెంపు జీవో నెంబర్ 33కు చట్టబద్ధత కల్పించాలని అన్ని రంగాల్లో అమలు చేయాలని, అలాగే నూతనంగా ఏర్పడ్డ తండా గ్రామపంచాయతీలను రెవెన్యూ పంచాయతీలుగా గుర్తించాలని తండా అభివృద్ధి బోర్డ్ ఏర్పాటు చేయాలని పంచాయతీ పరిధిలో అన్ని శాఖల ఉద్యోగాలు గిరిజనులచే భర్తీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు భూక్యా రాజు నాయక్, నర్మెట మండల అధ్యక్షుడు ధరావత్ రమేష్ నాయక్, సేవలాల్ విద్యార్థి సేన జిల్లా కార్యదర్శి లావుడియా అనిల్ చౌహాన్, జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ బానోత్ అశోక్, అశోక్ నాయక్, సుమన్ నాయక్, దేవరప్పుల మండల అధ్యక్షుడు భీకు నాయక్, విజయ్ నాయక్, నర్మెట మండల ప్రధాన కార్యదర్శి ధరావత్ వినోద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా ఎంపీ చామల జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-తరిగొప్పుల/బచ్చన్నపేట



భువగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలు మంగళ వారం మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వగలబోయిన యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, యూత్ నాయకులు, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు. వాస్విక్ ఫౌండేషన్ వైస్ ఛైర్మెన్ నూకల భాస్కర్‌రెడ్డి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యా దపూర్వకంగా కలిసి శాలు వాతో సన్మానించి శుభా కాంక్షలు తెలిపారు. ఎంపీకి శుభాకాంక్షలు తెలిపిన వారిలో అరూరి శ్రీశైలం, ఉప్పలాంఛి హేమంత్ కుమార్, విక్రమ్ ఉన్నారు.

కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు అన్యాయం

- సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి

నవతెలంగాణ-జనగామ



కేంద్ర బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి బీజేపీ కేంద్ర ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కనకారెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2024-25 బడ్జెట్లో తెలంగాణకు విభజన చట్టంలో ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి కూడా ప్రస్తావన లేదన్నారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, గిరిజన యూనివర్సిటీకి కేటాయింపు తీవ్రమైన తీవ్రమైన అన్యాయం చేసిందన్నారు. దీంతోపాటు నీటిపారుదల ప్రాజెక్టులకు తెలంగాణలోని వెనుకబడ్డ నీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించలేదన్నారు. అలాగే దేశ బడ్జెట్లో కూడాధరల పెరుగుదల నియంత్రణ, నిరుద్యోగ సమస్యకు పరిష్కార మార్గాలు చేపట్టలేదని విమర్శించారు. విద్య, వైద్యం కునిధులు నామాత్రమే అన్నారు. రైతులకు గిట్టుబాటు ధరల కోసం చర్యలు లేవన్నారు. ఈ బడ్జెట్‌మొత్తం తిరోగమన బడ్జెట్‌గా ఉందన్నారు.అదేవిధంగా తెలంగాణకు అన్యాయం చేసిన బడ్జెట్‌గా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం చేసిన బీజేపీకి రాష్ట్రంలో భవిష్యత్తు ఉండదన్నారు. ఇప్పటికైనా బడ్జెట్ సవరించి తెలంగాణ రాష్ట్రానికి సహకరించాలని కోరారు.

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం

- ఎంఎల్‌పిఐ రెడ్ ఫ్లాగ్ జనగామ జిల్లా కార్యదర్శి భుజేందర్

నవతెలంగాణ-పాలకుర్తి



కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణకు అన్యాయం జరిగిందని ఎమ్మె ల్యే జనగామ జిల్లా కార్యదర్శి మాన్యపు భుజేందర్ విమర్శించారు. మంగళవారం పాలకుర్తిలో మాట్లాడుతూ బడ్జెట్ సందర్భంగా పార్లమెంటులో ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు మొండి చేయి చూపించారని ఆరోపించారు. విభజన హామీల సందర్భంగా ఇచ్చిన కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, ములుగులో ట్రైబల్ యూనివర్సిటీ, బయ్యారం ఉక్కు పరిశ్రమలను నెలకొల్పేందుకు నిధులు రాబట్టడంలో కేంద్ర మంత్రులు విఫలమయ్యారని ధ్వజమెత్తారు. తెలంగాణలోని కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ లతోపాటు బిజెపి ఎంపీలు తమ పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో అన్ని ప్రాంతాలను, రాష్ట్రాలను సమానంగా, సమపాళ్లలో చూడవలసిన దేశ ప్రధాని, ఆర్థిక మంత్రులు ఆంధ్రప్రదేశ్, బీహార్ రాష్ట్రాల ముఖ్య మంత్రులకు భయపడి పదవి కాపాడుకోవడానికి వారు కోరిన డిమాండ్లన్నింటినీ బడ్జెట్లో పెద్దసంఖ్యలో నిధులను కేటాయించారని తెలిపారు.

విభజన హామీలో తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చిన హామీలను కేంద్రం అమలు చేయకుండా విస్మరించిందని ఆరోపించారు. బిజెపి రాష్ట్ర నాయకుల తెలంగాణ వ్యతిరేక వైఖరిని రాష్ట్ర ప్రజలు, ప్రజాస్వామిక వాదులు అర్థం చేసుకొని ఖండించాలని, నిరసన తెలిపాలని పిలుపునిచ్చారు.

రైతుబీమాకు దరఖాస్తులు చేసుకోవాలి

వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు పరశురాం నాయక్

నవతెలంగాణ-పాలకుర్తి



జూన్ 28 నుండి ధరణిలో భూముల రిజిస్ట్రేషన్ చేయించుకుని పట్టాదారు పాసుపుస్తకం పొందిన రైతులు ఆగస్టు 5 వరకు దరఖాస్తులు చేసుకోవాలని వ్యవసాయశాఖ పాలకుర్తి డివిజన్ సహాయ సంచాలకులు అజ్మీర పరశురాంనాయక్ రైతులకు సూచించారు. మంగళవారం పాలకుర్తి రైతు వేదికలో 'రైతు నేస్తం' కార్యక్రమం అనంతరం ఆయన మాట్లాడుతూ 18 నుండి 59 ఏళ్లలోపు వయస్సు ఉన్నవారు, కొత్తగా పట్టాదారు పాసు పుస్తకం పొందిన రైతులు రైతు బీమాదరఖాస్తు ఫారం, పట్టా పాస్‌బుక్, ఆధార్‌కార్డు, నామిని ఆధార్‌కార్డు జిరాక్స్‌లను రైతువేదికల వద్ద అందుబా టులో ఉండే ఏఈఓలకు అందజేయాలని తెలిపారు. రైతు బీమాలో తప్పుల సవరణకు ఈనెల 30 వరకు అవకాశం ఉందని వివరాల కోసం ఏ ఈ ఓ లను సంప్రదించాలని సూచించారు. రైతుబీమా కొరకు దరఖాస్తు చేసుకున్న రై తులు మరల దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏఈవోలు రాధిక, వెంకటేష్, శ్రావణి, సంధ్య, సరిత కుమారి, లక్ష్మీ ప్రవలిక, కీర్తి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ప్రయోజనాలను దుర్వినియోగం చేస్తే సహించేది లేదు

నవతెలంగాణ-దేవరుప్పుల



ప్రజా ప్రయోజనాల కోసం కాంగ్రెస్ నాయకులు కట్టుబడి ఉన్నామని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు గత ప్రభుత్వంలో కామారెడ్డిగూడెంలో ప్రభుత్వ కాలువను కబ్జాకు గురైందని కబ్జాకు గురైన ప్రదేశంను సంబంధిత అధికారులకు చూపుతూ మంగళవారం ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ప్రజల సంక్షేమమే ధ్యేయంగా జనగామ-సూర్యాపేట రహదారి ప్రాంగణంలో మాజీ మంత్రి ఎర్రబెల్లిదయాకర్‌రావు బంధువైన రామ్మోహన్ రావు అధికారం ఉందని ఇష్టానుసారంగా కెనాల్ కాల్వను కబ్జా చేయడమే కాకుండా కంచె నిర్మాణం చేసాడన్నారు. రామ్మోహన్‌రావు పొలంలోకి నిబంధనలకు విరుద్ధంగా తూమును కూడా అక్రమంగా నిర్మించుకున్నాడని అయనపైన చట్టపరమైన చర్యలు తీసుకోవా లని శ్రీరాములు అన్నారు.

ఈ కార్యక్రమంలో నాయకులు కాసారపు ధర్మారెడ్డి,తోటకూరి పాండు కృష్ణ, ఎస్సి, ఎస్టీ సెల్ అధ్యక్షులు ఇనుముల నాగరాజు,భూక్యా సజ్జన్ నాయక్, నాయకులు రెడ్డిరాజుల రమేష్,దావెరా అనిల్, ఎస్టీసెల్ యూత్ అధ్యక్షుడు గుగులోతు నరేందర్,పల్లపు రవి,ఎన్ఎస్ యుఐ అధ్యక్షుడు కొంగరి ఉమేష్, నిమ్మల గణేష్, మాసంపెల్లి సాత్విక్ తదితరులు ఉన్నారు.

పశువైద్యాశాలకు డాక్టర్‌ను నియమించాలి : జీఎంపీస్

నవతెలంగాణ-ఐనవోలు



మండల కేంద్రంలోని పశువైద్యశాలలో పశువులకు వైద్యం అందించేడానికి వైద్యాధికారిని నియ మించాలని మండల కేంద్రంలోని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. రెండు నెలల క్రితం ఇక్కడ పనిచేసిన డాక్టర్ పదవీవిరమణ చేశారని అతని స్థానంలో ఇప్పటి వరకు మరొక డాక్టర్‌ను నియమించడం లేదని స్థానికులు వాపోయారు. ఈ సందర్భంగా జీఎంపీస్ హనుమకొండ జిల్లా కమిటీ సభ్యులు నల్లబెట్ట చిన్నరాజు మాట్లాడుతూ వైద్యశాలకు అటెండర్ ప్రతిరోజు ఉదయం 9 గంటలకు వచ్చి రిజిస్టర్‌లో సంతకం చేసి వెంటనే వైద్యశాలను మూసివేసి వెళ్తున్నారని రాజు తెలిపారు. స్థానిక పశు వైద్యశాల క్రింద దాదాపుగా పది గ్రామాలు ఉన్నాయి. అందులో పాడి పశువులు,బర్రెలు,గొర్రెలు మేకలు అధిక సంఖ్యలో ఉంటాయని రాజు అన్నారు.

వర్షాకాలం గొర్రెలకు వివిధ రకాలుగా రోగాలు వచ్చేఅటువంటి సమయంలో డాక్టర్ లేకపోతే గొల్లకురుమలు నష్టపోయే ప్రమాదం ఉన్నది. జిల్లా పశువైద్యఅధికారులు స్పందించి వెంటనే ఐనవోలు మండల కేంద్రంలో పశు వైద్యాశాలకు వైద్యాధికారిని నియమించాలని కోరారు.

సీపీఐ(ఎం) ప్రకటనతో కదిలిన అధికార యంత్రాంగం

నవతెలంగాణ-మరిపెడ

మరిపెడ మండలం అబ్బాయి పాలెం గ్రామంలో సిపిఎం ప్రకటనపై అధికార యంత్రాంగం స్పందించింది. ఈ మేరకు మంగళవారం గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో హెల్త్ సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి ఆమె కాలనీలను సందర్శించారు. బురద ఉన్నచోట బీజింగ్ పౌడర్, సైడ్ కాలవలో దోమల నివారణకు ఫాగింగ్ చేపట్టారు. అంతేగాక వర్షం తగ్గినంక బురద రోడ్లలో మొరంమట్టి తో రోడ్లు మరమ్మతులు చేపడతామని తెలిపారు. అంతేగాక ప్రజలు వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఇండ్ల ముందు పరిసరాల ప్రాంతాలలో శుభ్రతను పాటించాలని గ్రామ ప్రజలకు ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీలక్ష్మి, ఏఎన్ఎం బోడ విజయ, ఆశా కార్యకర్త రెహల, గ్రామపంచాయతీ కారోబర్ అలవాల యాదగిరి,మల్టీపర్పస్ వర్కర్ జినక వెంకన్న, గంధసిరి రవి, తదితరులు ఉన్నారు.

ఫోటోగ్రాఫర్స్ నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



మంగళవారం కేసముద్రం స్టేషన్ ఉప్పరపల్లి రోడ్డులో గల లక్ష్మి సాయి గార్డెన్స్ లో ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశానికి కేసముద్రం మండల మాజీ అధ్యక్షులు మడుపు సత్యం అధ్యక్షత వహించంగా, ముఖ్య అతిథులుగా మానుకోట జిల్లా అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మోజు వెంకన్న చారి, జిల్లా కోశాధికారి గంగుల యాదగిరి , మండల గౌరవ అధ్యక్షులు అనుమాస కుమార్ , మాజీ కార్యవర్గ సభ్యులు ,మండల ఫోటో వీడియో గ్రాఫర్స్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో అందరి సమక్షంలో ఏకగ్రీవంగా నూతన పి ఎస్ టి లను ఎన్నుకోవడం జరిగింది. నూతన అధ్యక్షులు కుర్ల నగేష్ , కోశాధికారిగా బొల్లు సంపత్ , ప్రధాన కార్యదర్శిగా చందు దామోదర్ , ఉపాధ్యక్షులుగా ఎండి రజాక్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో కేసముద్రం ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ సభ్యులందరూ పాల్గొని విజయవంతం చేశారు.

కేంద్ర బడ్జెట్‌లో మళ్ళీ తెలంగాణకు మొండిచేయి..?

నవతెలంగాణ-బయ్యారం

కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో తెలంగాణకు మరోసారి మొండిచెయ్యి చూపించారని యువజన కాంగ్రెస్ నాయకులు థాడబోయిన ప్రభాకర్ యాదవ్, కందుకూరి ప్రదీప్ సంయుక్తంగా మంగళవారం మండలంలో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలిపారు. ఎన్డీఏ ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరిస్తున్న చంద్రబాబు నాయుడు, నీతిష్ కుమార్ లు ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్రాలకు అత్యధిక నిధులు కేటాయిస్తుంటే తెలంగాణ బీజేపీ చోద్యం చూడటం తప్ప ఏమీ చేయలేకపోయారని విమర్శించారు. రాష్ట్రం నుండి ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్న రాష్ట్రానికి ఏం నిధులు తీసుకురాలేక పోయారని తెలిపారు. మొన్న జరిగిన సార్వత్రిక ఎన్నికలలో 8 ఎంపీ స్థానాలను తెలంగాణ ప్రజలు బీజేపీకి కట్టబెట్టి రాష్ట్రానికి భారీ నిధులు వస్తాయని ఆశించారని తెలిపారు. కానీ కేంద్రం ఆ ఊసే ఎత్తలేదని తెలిపారు. బయ్యారం ఉక్కు పరిశ్రమ నిర్మాణంకు సంబంధించిన ప్రకటన ఊసే లేదని ఈ సందర్భంగా తెలియచేశారు. తెలంగాణకు కేంద్రం సహకరిస్తుందని, రాష్ట్ర అభివద్ధికి కేంద్రం నుండి నిధులు తీసుకొస్తామని ప్రగల్భాలు పలికిన కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం ఈ బడ్జెట్ విషయంలోనూ కక్షపూరితాంగ వ్యవహరించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ పై బీజేపీ కక్షపూరిత వైఖరి ఇకనైనా మానుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో గుగులోత్ విక్రమ్, భూక్యా రమేష్, వర్రే మురళీ, బాధవత్ మామోజీ, అవుల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలను తక్షణమే అమలుపరచాలి



నవతెలంగాణ-నెల్లికుదురు

ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని వెంటనే అమలు పరచాలని సిపిఐ మండల కార్యదర్శి బైసా స్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపాడు. మండల కేంద్రంలోని సిపిఐ పార్టీ కార్యకర్తల సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ సిబ్బందికి గత 8 నుండి వేతనాలు రాక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే వారికి వేతనాలు ఇప్పించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈనెల రావాల్సిన వద్ధులకు వికలాంగుల పెన్షన్లు ఇప్పటివరకు కూడా రాకపోవడం బాధాకరమని అన్నారు. ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు రాకుండా గ్రామపంచాయతీ పరిధిలో దోమలు నుండి రక్షించేందుకు దోమల మందును రోజు పిచికారి చేయించాలని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు 2500 రూపాయలు భూమిలేని నిరుపేదలకు సంవత్సరానికి 12,000 రూపాయలను వద్ధులకు 4000 రూపాయలు పెన్షన్ వికలాంగులకు 6000 పెన్షన్ అధికారంలోకి రాగానే ఇస్తానని ప్రకటించి ఇన్ని రోజులైనా ఇవ్వకపోవడం తో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు ఇచ్చిన హామీలను అమలు పరచడంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారు అని ఆయన ప్రశ్నించారు ఇప్పటికైనా ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపి ఇచ్చిన హామీలను అమలుపరిచేందుకు కషి చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి తూటీ వెంకటరెడ్డి, సత్యనారాయణ, శ్రీరామ్ వెంకటేశ్వర్లు, చిర్రా వెంకన్న గౌడ్, వై వెంకన్న తదితరులు పాల్గొన్నారు

పంట సాగును పరిశీలించిన కేవీకే శాస్త్రవేత్తలు

నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని పశుల వెంకన్న వెదజల్లే పద్ధతిలో నాటిన పొలాన్ని మంగళవారం కెవికే మల్యాల శాస్త్రవేత్తలు మరియు మండల వ్యవసాయ అధికారి బానోతు రాంజీ సందర్శించడం జరిగింది. విత్తనాలు వెదజల్లి 30 రోజులు కావస్తుందని రైతు దగ్గర నుంచి పూర్తి సమాచారం తీసుకొని వారికి సూచనలు సలహాలు ఇవ్వడం జరిగిదని వారు తెలిపారు. కలుపు సమస్యను ఎలా అధికమించవచ్చో రైతులకు శాస్త్రవేత్తలు వివరించడం జరిగింది. కలుపు యజమాన్యం మరియు ఎరువుల యజమాన్యాన్ని ఎలా చేపట్టాలో రైతులకు వివరించడం జరిగింది. అలాగే బంజరతండాలో అజ్మీర సక్రు మిర్చినారును పరిశీలించడం జరిగింది. మొన్న కురిసిన వర్షాలకు మిర్చినారు బాగా చనిపోవడం జరుగుతుందని రైతులు చెప్పుకోవడంతో దానికి బ్లూ కాపర్ లీటర్ నీటిలో మూడు గ్రాముల చొప్పున గాని లేదా రీడో మిల్ లీటర్ నీటిలో రెండు గ్రాముల చొప్పున గాని మరియు ప్లాంటోమైసిన్ పంపుకు పది గ్రాముల చొప్పున కలిపి తడిచేటట్లు పిచికారి చేయాలని సూచించారు. మండలంలో దాదాపుగా వెదజల్లే పద్ధతి 3 వేల ఎకరాలకు సాగవుతుందని శాస్త్రవేత్తలతో వ్యవసాయ అధికారి చెప్పడం జరిగింది. అజ్మీర సక్రు వేసిన జీలగ మరియు వరి నారుని సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్యాల శాస్త్రవేత్తలు బి. క్రాంతి, ఇ. రాంబాబు, నీలం కిషోర్, రైతులు అజ్మీర సురేష్ తదితరులు పాల్గొన్నారు.



రుణమాఫీ డబ్బులు అందజేత

నవతెలంగాణ-బయ్యారం



సొసైటీలో రుణమాఫీ అయిన డబ్బులను మంగళవారం సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి చేతుల మీదుగా రైతులకు అందజేయడం జరిగింది. మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీలో భాగంగా సొసైటీలో 2845 మంది రుణం పొంది ఉన్నారని, మొదటి విడతగా 436 మంది రైతులకు మాఫీ రావడం జరిగిందని ఇందులో 19 మంది రైతులకు 5,80,000 రూపాయలు రైతులకు అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ డైరెక్టర్లు చెరుకుపల్లి నాగమణి, తిరుమల ప్రభాకర్ రెడ్డి, వేల్పుల శ్రీనివాస్, రైతులు మరియు సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

ఎరువులు విత్తనాల కొరత లేకుండా అధికార యంత్రాంగం అన్ని చర్యలు తీసుకోవాలి



కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

నవతెలంగాణ-మహబూబాబాద్

జిల్లాలో రైతాంగానికి ఎరువులు విత్తనాలు కొరతా రాకుండా అధికార యంత్రం అన్ని చర్యలు తీసుకోవాలని ఉన్న కలెక్టర్ అద్విత్ కుమార్ సింగ్ ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో లిజిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్‌లి వ్యవసాయ, ఉద్యానవన శాఖలపై సమీక్ష సమావేశం నిర్వహించారు,. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వర్షాకాలం సీజన్లో రైతులకు ఎరువులు, విత్తనాలు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని, వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని (398) ఎరువుల దుకాణాలలో లక్ష్యాలకు అనుగుణంగా ఎరువులను సిద్ధంగా ఉంచుకోవాలని నిత్యం ఎరువుల స్టాక్ తనిఖీ చేయాలని, ఆన్లైన్ (ఐఎఫ్ఎంఎస్) పోర్టల్ ద్వారా ఎరువులను పంపిణీ చేయాలన్నారు.

ప్రభుత్వ అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీ కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగించాలని ఏవైనా సమస్యలు ఉంటే వెంట వెంటనే పరిష్కరించాలని సంబంధిత బ్యాంకు, సహకార, రెవెన్యూ, అధికారులను సమన్వయ పరుస్తూ రైతు రుణమాఫీ కార్యక్రమం పూర్తి చేయాలని అన్నారు. జిల్లాలో ఆయిల్ ఫామ్ పంటలను ప్రోత్సహించాలని ప్రభుత్వం నిర్దేశించిన జిల్లా లక్ష్యం 4 వేల ఎకరాలు కాగా, ఇప్పటివరకు 630 ఎకరాలు ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ పూర్తి చేయడం జరిగిందని, మిగిలిన లక్ష్యాలను వెంటవెంటనే పూర్తి చేయాలని పంట మార్పిడి విధానం ద్వారా రైతులకు ఆయిల్ ఫామ్ సాగుపై అధిక లాభాలు వస్తాయని, అందుకుగాను రైతులకు ఆయిల్ ఫామ్ పంటలపై అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని లాభాలు వచ్చే పంటల వైపు ముగ్గు చూపే విధంగా చర్యలు ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతినిత్యం ఎరువుల దుకాణాలను తనిఖీలు చేస్తూ ఉండాలని తద్వారా నకిలీ ఎరువులు, విత్తనాలు, ఉత్పత్తి కాకుండా ఉంటుందన్నారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కే అభిమన్యుడు, ఉద్యానవన శాఖ అధికారి జి. మారియన్న, ఉద్యానవన వ్యవసాయ శాఖల అధికారులు పాల్గొన్నారు.

డోర్నకల్ నియోజకవర్గంలో కలెక్టర్ ఆకస్మిక పర్యటన

డోర్నకల్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కస్తూరిబా పాఠశాల, అంగన్వాడి సెంటర్, మండల ప్రజా పరిషత్ కార్యాలయాలను మంగళవారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో వర్షాకాలం సీజన్లో ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, పిహెచ్ సి పరిధిలోని (13) సబ్ సెంటర్స్ ద్వారా ఆరోగ్య కార్యకర్తలు, మండల వైద్యాధికారు లు, ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు ఇంటింటి సర్వే చేసి విష జ్వరాలు ప్రబలకుండా, సానిటేషన్, వైద్య సూచనలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, తగినన్ని మందులు సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇప్పటివరకు ఏమైనా విష జ్వరాలు వచ్చాయా అనే విషయమై సంబంధిత వైద్య అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో నార్మల్ డెలివరీలను ప్రోత్సహించాలని, గ్రామాల వారి గా వైద్య సేవలు అందించే నివేదికను ప్రతిరోజు సమర్పించాలన్నారు. కస్తూరిబా పాఠశాలలో పిల్లలకు నాణ్యమైన, రుచికరమైన ఆహారం అందించాలని పాఠశాలలో ని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని త్రాగునీరు, విద్యుత్తును ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని, ప్రతి విద్యార్థిని గమనిస్తూ తన ఆరోగ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని సూచించారు. రాజు తండాలోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లలకు, గర్భిణీలకు, బాలింతలకు అందిస్తున్న పౌష్టిక ఆహారం మెనూ ప్రకారం అందించాలని అంగన్వాడీ టీచర్లను ఆదేశించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజాపాలన కౌంటర్ ను సందర్శించారు, దరఖాస్తులను వెంటనే నమోదు చేయాలన్నారు. అనంతరం స్థానిక తహసిల్దార్ , ఎంపీడీవో, వైద్యాధికారు, పంచాయతీరాజ్, సంబంధిత అధికారులతో వర్షాకాలం (యాక్షన్ ప్లాన్) అమలుపై సమీక్ష సమావేశం నిర్వహించి వివరాలు అడిగి తెలుసుకున్నారు, గ్రామాలలో సానిటేషన్ పక్కగా నిర్వహించాలని, అవసరం ఉన్నచోట వైద్య సిబ్బంది ప్రత్యేక ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, ప్రతి మంగళవారం,శుక్రవారం డ్రైడే పాటించే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రణాళిక ప్రకారం సంబంధిత శాఖల సిబ్బంది క్షేత్రస్థాయిలో పనిచేయాలని, ఆదేశించారు.అనంతరం చింతల్ తండాను సందర్శించి స్థానికులతో మాట్లాడుతూ సానిటేషన్, వైద్య సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కష్ణవేణి, ఎంపీడీవో శ్రీనివాస్, మండల వైద్యాధికారిని డాక్టర్ సాద్విజ, ఎంపీఓ మీర్జా, సిహెచ్ఓ వీరబాబు, తదితరులు ఉన్నారు.

లక్ష్మీ మృతి ప్రజా ఉద్యమాలకు తీరనిలోటు..

మహిళా సమస్యలపై క్రియాశీల పోరాటంలో లక్ష్మీది కీలకపాత్ర

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్

చల్లగొల్ల లక్ష్మీ అంత్యక్రియలకు పెద్ద ఎత్తున తరలివచ్చిన ప్రజానీకం

నవతెలంగాణ-మహబూబాబాద్



మహిళా సంఘం జిల్లా నాయకురాలు, సీపీఐ(ఎం) కురవి మండల కమిటీ సభ్యురాలు చెల్లగొల్ల లక్ష్మి మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటని, పెద్ద ఎత్తున తరలివచ్చిన ప్రజా శ్రేణులే దానికి నిదర్శనమని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్ తెలిపారు. సోమవారం నేరడ గ్రామంలో కరెంట్ షాక్ తో మృతి చెందిన లక్ష్మి అంత్యక్రియలు మంగళవారం జరిగాయి. ఈ అంత్యక్రియలకు మండలంలోని వివిధ ప్రజా సంఘాల నాయకులు గ్రామంలోని, కూలీలు, పేదలు, హమాలీలు జిల్లాలోని సీపీఐ(ఎం) శ్రేణులు తరలివచ్చి చివరి చూపును చూసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ కార్యదర్శి జంగం ఉప్పలయ్య అధ్యక్షతన జరిగిన సభలో శ్రీనివాస్ మాట్లాడుతూ నేరేడు గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు చల్లగొల్ల మల్లయ్య సతీమణి లక్ష్మి పేదలు బడుగు, బలహీన వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఎర్రజెండాను ఎంచుకొని అనేక పోరాటాలు ఉద్యమాల్లో క్రియాశీల పాత్ర పోషించిందని తెలిపారు. ప్రధానంగా మహిళా సంఘం జిల్లా కమిటీ సభ్యురాలుగా మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించిందని ఆయన అన్నారు. లక్ష్మీ మరణం ప్రజా పోరాటాలకు తీరని లోటని రాబోయే కాలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబించే ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు నిర్వహించడమే లక్ష్మికి ఇచ్చే నిజమైన నివాళి అని తెలిపారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు సభ్యులు తప్పెట్ల స్కైలాబ్ బాబు మాట్లాడుతూ గ్రామంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు, ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలను గుర్తించి పోరాటంలో పాల్గొన్న ధీర వనిత అని లక్ష్మి అని అన్నారు. మంచినీటి సమస్య, రోడ్ల సమస్య, మహిళల ఇండ్లు, ఇళ్ల స్థలాల సమస్యపై రోడ్డెక్కి ధర్నాలు, రాస్తారోకోలు చేసిందని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. వారి మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి, ప్రజా ఉద్యమాలకు తీవ్రమైన నష్టమని, రాబోయే కాలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలు నిర్వహించడమే లక్ష్మికి అందించే నిజమైన నివాళి అని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సభలో గొర్ల మేకల పెంపకం దారుల రాష్ట్ర కార్యదర్శి ఉడుత రవీందర్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టి వెంకన్న, ఆకుల రాజు, గుణగంటి రాజన్న, అల్వాల వీరయ్య మండల కార్యదర్శి మలేడి కోటయ్య టిఆర్ఎస్ నాయకులు తేళ్ల శ్రీనివాస్, ప్రజా సంఘాల నాయకులు ఉప్పనపెల్లి నాగేశ్వరరావు, కావటి యాదగిరి, గాడిపల్లి ప్రమీల, కందునూరి కవిత, కుంట ఉపేందర్, కుర్ర మహేష్, డి.రామ్మూర్తి, అశోక్ గ్రామ సీపీఐ(ఎం) పార్టీ నాయకులు దుస్సా వెంకన్న, జక్కుల మల్లయ్య కొండ బత్తుల వెంకన్న, కడియం సత్యం, కృష్ణమూర్తి, గండి వెంకన్న, మట్టి ఉపేందర్, నీరుడి సామిల్, తదితరులు పాల్గొన్నారు. జిల్లాలోని వివిధ మండలాల నుంచి పెద్ద ఎత్తున సీపీఐ()ఎం కార్యకర్తలు తరలివచ్చి లక్ష్మీ కి నివాళు లర్పించారు.

గిరిజన మానుకోట జిల్లాకు కేంద్ర బడ్జెట్‌లో గుండు సున్న

సీపీఐ (ఎం) మానుకోట జిల్లా నాయకులు గునిగంటి మోహన్

నవతెలంగాణ-చిన్నగూడూరు



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో వెనుకబడిన గిరిజన మానుకోట జిల్లాకు కేంద్ర బడ్జెట్లో గుండు సున్నా పెట్టారు అని సీపీఐ (ఎం) మానుకోట జిల్లా నాయకులు గునిగంటి మోహన్ అన్నారు. మంగళవారం స్థానిక మండల కేంద్రంలో స్థానిక విలేకరులతో వారు మాట్లాడుతూ మానుకోట జిల్లాలోని బయ్యారం ఉక్కు పారిశ్రామ ఉసెత్తలేదని మండిపడ్డారు. కేంద్రంలో మోడీ సర్కార్ మోసపూరిత వాగ్దానాలు ఇచ్చి ప్రజలను మభ్యపెడుతున్నాడని దుయ్య పట్టారు. రాష్ట్రానికి రావలసిన పంచాయతీ నిధులను విడుదల చేయకుండా తీవ్ర నిర్లక్ష్యం వహించారని అన్నారు. గిరిజన యూనివర్సిటీకి కావాల్సిన మౌలిక సదుపాయాల కోసం బడ్జెట్లో కేటాయించకపోవడం దారుణమని కేంద్ర ప్రభుత్వంపై మోహన్ మండిపడ్డారు. కార్మికులకు, కర్షకులకు కనీస వేతనాలు అమలు చట్టం రూపొందించకపోవడం విచారకరమని అన్నారు. తక్షణమే తెలంగాణ ప్రభుత్వానికి రావలసిన వాటాలను వెంటనే విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిచో దశలవారీగా ఉద్యమం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉంటుందని సీ ఎంపీఐ(ఎం) మానుకోట జిల్లా నాయకులు గునిగంటి మోహన్ హెచ్చరించారు.

సీసీ రోడ్డు ఏర్పాటు చేయాలి

సమస్యపై కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన కాలనీవాసులు



నవతెలంగాణ-తొర్రూరు

వర్షాకాలంలో చిత్తడిగా మారే మట్టి రోడ్డు లకు బదులు సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టి ప్రజలకు సౌకర్యం కల్పించాలని ప్రభుత్వం కోట్లాది రూపాయల నిధులు మంజూరి చేస్తుంటే అధికారులు మాత్రం ఇష్ట రీతిగా వ్యవహరిస్తూ కాంట్రాక్టర్ లకు సహకరిస్తూ అస్తవ్యస్తంగా రోడ్ల నిర్మాణాలు చేపడుతున్నారు అని బీరప్ప నగర్ కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. మున్సిపాలిటీలోని బీరప్ప నగర్ లో సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు. అదే కాలనీలో మిగతా చోట్ల సిసి రోడ్డు, డ్రైనేజీ కాలువల పనులు పూర్తి చేశారు. స్కూలు వెనకాల మాత్రం కంకర పోసి నెలల తరబడి పనులను నిలిపి వేశారు. ఈ సమస్యపై కాలనీవాసులు ఆందోళన చేపట్టినా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించడం లేదని వాపోతున్నారు. కంకర దారిలో వాహనదారులు, కాలనీవాసులు కిందపడి గాయాల పాలవుతున్నారు. అయినా నిర్మాణం చేపట్టకపోవడంతో అసంపూర్తిగా నిలిచిపోయింది. పనులు పూర్తిచేసే విషయంలో ప్రజాప్రతినిధులు, అధికారులు ఎవరూ చొరవ చూపడం లేదని కాలనీవాసులు వాపోతున్నారు. అన్ని ప్రాంతాలకు సిసి రోడ్లు పూర్తి చేస్తున్న మున్సిపాలిటీ అధికారులు ఈ కాలనీలో ఎందుకు నెలల తరబడి పనులు చేయకుండా వదిలేశారని, ఇదే కాలనీలో ఇతర ఇండ్ల ముందు సిసి రోడ్డు, డ్రైనేజీ పనులు పూర్తి చేసి స్కూలు వెనకాల ఎందుకు వదిలేస్తున్నారని కాలనీవాసులు ప్రశ్నిస్తున్నారు. డ్రైనేజీ కాలువ పనులు పూర్తయ్యాకే సీసీ రోడ్డు వేస్తామంటూ డొంకతిరుగుడు సమాధానాలు చెప్తున్నారని, ఇతర ఇండ్ల ముందు ఈ నిబంధనలు వర్తించవా అని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. కొంత కాలంగా ప్రజలు, వాహనదారులు ప్రయాణానికి అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని అసంపూర్తి సీసీ రోడ్డు నిర్మాణం పనులు పూర్తి చేయించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

సమస్యపై ప్రజావాణిలో కలెక్టర్ కు ఫిర్యాదు..

పట్టణంలోని బీరప్ప నగర్ స్కూలు వెనకాల సిసి రోడ్డు పనులు పూర్తి చేయాలని కోరుతూ డివిజన్ కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కు కాలనీవాసులు వినతి పత్రం సమర్పించారు. కంకర పోసి నెలల తరబడి వదిలేసారని, గతంలో మునిసిపల్ కమిషనర్ కు వినతి పత్రం సమర్పించినా స్పందించలేదని కాలనీవాసులు కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. కాలనీవాసుల సమస్యలను క్షుణ్ణంగా విన్న కలెక్టర్ రోడ్డు పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు సిహెచ్ హైమావతి, మల్లయ్య, వెంకట్ రెడ్డి, కె. సుధాకరా చారి మధుకర్ రెడ్డి, కోటా చారి, శోభన్ గౌడ్ తదితరులు ఉన్నారు.

రోడ్లపై గుంతలు పూడ్చిన పోలీసులు

నవతెలంగాణ-గూడూరు

రోడ్లపై గుంతలు పడడంతో వాహనదారులకు ఇబ్బందులు పడకుండా ప్రమాదాలు జరగకుండా ముందస్తుగా మహబూబాబాద్ ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ ఆదేశాల మేరకు మంగళవారం గూడూరు సీఐ కె.బాబురావు ఆధ్వర్యంలో గుంతలను పూడ్చారు గూడూరు నుంచి కేసముద్రం వెళ్లే దారిలో గల గిరిజన భారతీయ పెట్రోల్ బంకు వద్ద రోడ్డు పూర్తిగా ధ్వంసం కాగా మట్టితో పూట్టారు తత్కాలికంగా మరమ్మతులు చేపట్టారు ఈ కార్యక్రమంలో ఎస్సై నగేష్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

విలీన గ్రామాలకు ఎక్కువ నిధులివ్వాలి..



ఎమ్మెల్యే మురళీనాయక్‌కు విజ్ఞప్తి

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ మున్సిపాలిటీ విలీన గ్రామాలకు ఎక్కువ నిధులు కేటాయించాలని ఆయా గ్రామాల నాయకులు శంతన్ రామరాజు, కౌన్సిలర్ భూక్య రవికుమార్, అడ్వొకేట్ షేక్ పాషా, తదితరులు మంగళవారం ఎమ్మెల్యే డా. బీ. మురళీ నాయక్ కు విజ్ఞప్తి చేశారు. 2018లో మున్సిపాలిటీలో విలీనమైన శనిగపురం, బేతోల్, ఈదుల పూసపల్లి, గాంధీ పురం, ఆనంతారం, జమాండ్లపల్లి గ్రామాలను అభివద్ధి చెయ్యడంలో గత బీఆరెస్ పాలకులు, ప్రస్తుత మున్సిపాలిటీ బీఆరెస్ పాలకమండలి పూర్తిగా విఫలమైందని ఎమ్మెల్యేకు వివరించారు. రోడ్లు, డ్రైనేజీ, కరంటు, అందరికీ మంచినీరు లాంటి మౌలికవసతుల కల్పనలో గత పాలకులు పూర్తిగా విఫలమయ్యారని ఆవేదన వ్యక్తంచేశారు. గ్రామాల్లోని తండాలు, కాలనీల్లో ఎన్నో సమస్యలు తిష్ట వేశాయన్నారు. పేరుకు మున్సిపాలిటీ అయినా గత ఐదేండ్లలో జరిగిన అభివద్ధి శూన్యమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కొన్ని అభివద్ధి పనులకు శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యేకు కతజ్ఞతలు తెలిపారు. అయితే మరిన్ని నిధులు కేటాయించి ఆయా గ్రామాలను అభివద్ధి పరిచే విషయాన్ని ఎమ్మెల్యే దష్టికి తీసుకొచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే డా. బీ.మురళీ నాయక్ గారు అసెంబ్లీ సమావేశాల అనంతరం విలీన గ్రామాల్లో ఉన్న సమస్యలపై దష్టిపెట్టి ఓ ప్రత్యేక ప్రణాళిక ద్వారా అభివద్ధి పరుస్తామని హామీ ఇచ్చారు. ఇంకా ఈకార్యక్రమంలో గుగులోత్ నేతాజీ, గుగులోత్ రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

మరిపెడలో అడిషనల్ కలెక్టర్ ఆకస్మిక పర్యటన

నవతెలంగాణ-మరిపెడ



మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో (స్థానిక సంస్థలు) మంగళవారం ఆకస్మికంగా పర్యటించారు. తొలుత మరిపెడ పీహెచ్ సీని సందర్శించిన ఆయన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసున్నారు. సిబ్బంది వివరాలు, ఔట్ పేషెంట్స్, ఇన్ పేషెంట్స్, ల్యాబ్, ఫార్మసీ రికార్డ్ లు పరిశీలించారు. అదేవిధంగా 102,108 సిబ్బందితో మాట్లాడి వారి రికార్డులు చూశారు. వర్షం కాలంలో వచ్చే వ్యాధుల గురించి మండలం, మున్సిపాలిటీల్లో అవగాహన కల్పించాలన్నారు. అనంతరం మరిపెడలోని మునిసిపల్ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. ఇంటి పన్నులు, మునిసిపాలిటీ ఆదాయం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మరింత వేగంగా పన్ను సమీకణ చేయాలన్నారు. వానకాలంలో రోడ్లు, పారిశుధ్యంపై ప్రత్యేక దష్టి సారించాలన్నారు. క్రమంతప్పకుండా బ్లీచింగ్, ఫాగింగ్ చేయాలన్నారు. ఈ సందర్భంగా పలు సమస్యలు, నిధుల లేమి గురించి కమిషనర్ వెంకటస్వామి అదనపు కలెక్టర్ దష్టికి తీసుకురాగా సీడీఎంఏ కార్యాలయానికి వివరంగా నివేదించాల్సిందిగా సూచించారు. ఆయన వెంట వైద్యాధికారి డాక్టర్ గుగులోత్ రవి నాయక్, మునిసిపల్ కమిషనర్ వెంకట స్వామి, వైద్య సిబ్బంది, మునిసిపల్ సిబ్బంది ఉన్నారు.

ఆస్పత్రిలో సమస్యలను పరిష్కరించాలని ఆర్డీవో కి వినతి

నవతెలంగాణ-గార్ల



స్థానిక సిహెచ్ సి హాస్పిటల్ లో నెలకొన్న అన్ని సమస్యలను పరిష్కరించాలని సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్, న్యూడెమోక్రసి మండల కార్య దర్శి జి.సక్రు లు కోరారు. స్థానిక సిహెచ్ సి హాస్పిటల్ ను మంగళవారం పరిశీలించడానికి వచ్చిన ఆర్డీవో ఎల్.అలివేలు,జిల్లా పంచాయతీ అధికారి జె.హరిప్రసాద్ లకు సిపిఎం, న్యూ డెమోక్రసీ,కాంగ్రెస్ పార్టీల అధ్వర్యంలో హాస్పిటల్ సమస్యలపై వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారుగా 40 వేల మంది కి పైగా ఉన్న ఏజెన్సీ మండలం లో ప్రధానంగా ఉన్న సిహెచ్ సి హాస్పిటల్ లో అన్ని వసతులు ఉన్నప్పటికి వైద్యులు,సిబ్బంది లేకపోవడం వలన రోగులకు వైద్యం అందక ప్రయివేట్ ఆస్పత్రులను ఆశ్రయించాల్సిన దుస్థితి ఏర్పడిందని అన్నారు.5 కోట్ల వ్యయంతో అన్ని రకాల వైద్య పరికరాలు, మౌలిక సదుపాయాలతో హాస్పిటల్ నిర్మాణం చేసిన జిల్లా వైద్య అధికారులు వైద్యులు,సిబ్బందిని నియమించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు.వైద్య లు లేక ఖమ్మం, మానుకోట జిల్లా కేంద్రాల కు వెళ్ళి ప్రాణాలు కాపాడు కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని జిల్లా కలెక్టర్ అద్వైత్య కుమార్ సింగ్, డి యం అండ్ హెచ్ వో లు స్పందించి వైద్యులని నియమించాలని కోరారు.ఈ కార్యక్రమం లో నాయకులు భూక్య హరి నాయక్, కందునూరి ఈశ్వర్ లింగం,సంగు నాగరాజు,యం.శాంతి కుమార్,ప్రవీణ్, కోటయ్య, సత్యనారాయణ రెడ్డి, జి.మోహన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

దళారి వ్యవస్థను రద్దు చేయాలి : మారపల్లి మల్లేష్

నవతెలంగాణ-టేకుమట్ల



మండల కేంద్రంలో ఉన్నటువంటి ఏపీజీవీబీ, యూనియన్ బ్యాంకుల్లో మధ్య దళారుల వ్యవస్థను రద్దు చేయాలని సీపీఐఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ పేద రైతులకు బ్యాంకుల నుండి అధిక మొత్తంలో రుణాలను ఇప్పిస్తామని ప్రలోభాలకు గురి చేస్తూ పబ్బం గడుపుకుంటున్న బ్యాంకు దళారులను బ్యాంక్ అధికారులు వెంటనే అరికట్టాలని ఆయన డిమాండ్ చేశారు. దళారీ వ్యవస్థను ప్రోత్సహిస్తున్న బ్యాంకు అధికారులపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. బ్యాంక్ అధికారులు నేరుగా లబ్ధిదారుల తోటే మాట్లాడాలని, భూమితో సంబంధం లేకుండా ఎంత రుణమాఫీ అయితే అంతే రుణం ఇవ్వాలని ఆయన అన్నారు. ప్రభుత్వం పేద ప్రజలకు కల్పిస్తున్న రుణమాఫీ పాత బకాయిల కింద చూసుకోకుండా నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకొని రైతాంగ అభివృద్ధికి బ్యాంక్ అధికారులు సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు సంగి రాజు, సాద శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



బీసీ హాస్టల్ కూలిపోతుందని విద్యార్థులను ఇంటికి పంపిన వార్డెన్

రెండు రోజులుగా హాస్టల్ బంద్

నవతెలంగాణ-గణపురం

గణపురం మండల కేంద్రంలోని బీసీ బాలికల హాస్టల్ ఇన్చార్జ్ వార్డెన్ హాస్టల్ కూలిపోతుందని విద్యార్థులను ఇంటికి సాగనంపింది దీంతో విద్యార్థులు రెండు రోజులుగా హాస్టల్ కు రాకపోవడంతో హాస్టల్ బోసిపోయిన సంఘటన గణపురం బీసీ హాస్టల్ లో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం గణపురం మండల కేంద్రంలోని బీసీ బాలికల హాస్టల్ లో దాదాపు 47 మంది విద్యార్థినిలు ఉన్నారు వీరు ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదివే విద్యార్థులు ఈ విద్యార్థులు బిసి హాస్టల్ లో ఉంటూ పక్కన ఉన్న మోడల్ పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తుంటారు ఉదయం టిఫిన్ చేసి మోడల్ స్కూల్ కు వెళ్లి చదువుకొని సాయంత్రం హాస్టల్ కు వస్తారు అనంతరం ఇదే హాస్టల్లో నిద్రిస్తుంటారు ఈ క్రమంలో గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షం కారణంగా హాస్టల్ బిల్డింగ్ చిమ్మటిల్లింది దీంతో పై నుండి నీళ్లు చుక్కలు చుక్కలుగా పడుతుండడంతో విద్యార్థులు భయాందోళనకు గురయ్యారు దీంతో ఇన్చార్జ్ హాస్టల్ వార్డెన్ మాధవికి సమాచారం ఇవ్వడంతో విద్యార్థులను రెండు రోజుల క్రితం ఇంటికి పంపించింది బిల్డింగ్ కూలిపోయే ప్రమాదం ఉందని తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన వచ్చిన తల్లిదండ్రులు విద్యార్థుల లగేజీలతో ఇంటికి వెళ్లి పోయారు విద్యార్థులు ఇంటికి పోవడంతో బీసీ హాస్టల్ బోసిపోయింది వాస్తవానికి బీసీ హాస్టల్ లో దాదాపు పది రూముల వరకు ఉన్నాయి బిల్డింగ్ బాగానే ఉన్నట్టు కనబడుతుంది హాస్టల్ ఊరు చివర ఉండడంవల్ల కావాలనే చేస్తున్నారా అనేది అనుమానంగా ఉంది ఈ విషయంపై ఉన్నతాధికారులు స్పందించి బిల్డింగ్ ఇంజనీర్లతో చూపించి విద్యార్థులకు న్యాయం చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు

బిల్డింగ్ షిఫ్ట్ చేస్తాం
ఇంచార్జ్ వార్డెన్ మాధవి

బీసీ బాలికల హాస్టల్ ప్రమాదకరంగా ఉంది వర్షం కారణంగా పిల్లర్ల నుండి నీళ్లు కిందికి వస్తున్నాయి దీంతో హాస్టల్ లో ఉన్న విద్యార్థులను ఇంటికి పంపించాం అద్దె బిల్డింగ్ కోసం చూస్తున్నాము త్వరలో ఆ బిల్డింగుకు షిఫ్టు అవుతాం.

సైబర్‌నేరాలు, నూతన చట్టాలపై అవగాహన

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం ఎస్ఐ చక్రపాణి ఆధ్వర్యంలో మంగళవారం పుసుకు పెల్లి గ్రామంలో సైబర్ నేరాలు, నూతన చట్టాల గురించి అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించి ప్రజలకు వివరించారు. ఈసందర్భంగా సైబర్ నేరాల గురించి ఏ విధంగా మోసపోకూడదని అదేవిధంగా ఒకవేళ ఏదైనా సైబర్ నేరానికి గురైనప్పుడు వెంటనే 1930 నెంబర్ కు ఫోన్ చేసి రిపోర్ట్ చేయాలని నూతన చట్టాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సివిల్, సీఆర్‌పీఎఫ్ పోలీసులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



పత్తి చేలకు మేలు..



వర్షంతో జీవం పోసుకున్న మొక్కలు

కలుపు తీసి ఎరువులు వేసుకునేందుకు సిద్ధమవుతున్న రైతులు

నవతెలంగాణ-మల్హర్ రావు.

అల్పపీడన ద్రోణి కారణంగా మండలంలో నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షం పత్తి రైతులకు మేలు చేసింది. ఇరువై రోజులుగా మండలంలో వర్షాలు కురవకపోవడంతో పత్తి చేలు పూర్తిగా వాడుపట్టి ఎండిపోయే పరిస్థితి చేరుకున్నాయి. దీంoం రైతులు ఆందోళన వ్యక్తం చేస్తూ పెట్టుబడులు కూడా చేతికి వచ్చే అవకాశం లేకుండా పోతోందని ఆవేదన చెందారు. ఈ క్రమంలో నాలుగు రోజులుగా ముసురుతో కూడిన వర్షం కురవడంతో వాడుపట్టిన పత్తి చేలకు జీవం పోసినట్లు అయ్యింది. వరుసగా వర్షాలు కురుస్తుండడంతో జిల్లాలోని పత్తిచేలు ఏపుగా పెరుగుతున్నాయి. ఇలా వారాని కోసారి వర్షం కురిస్తే పత్తి చేలకు డోకా ఉండదనే అభిప్రాయాన్ని రైతులు వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం పత్తి చేలు కొన్ని ప్రాంతాల్లో మూరెడు ఎత్తులో ఉండగా మండలంలోని తాడిచెర్ల, మల్లారం, పెద్దతూండ్ల గ్రామాల్లో మొకాలు ఎత్తుకు పెరిగాయి. వాతావరణం అనుకూలించి సరైన వర్షాలు పడితే పత్తి రైతులకు మంచి దిగుబడులు వచ్చే అవకాశం ఉంటుందని వ్యవసాయాధికారులు పేర్కొంటున్నారు.


ఈ ఏడాది తగ్గిన సాగు..

మండలంలో ఈ సారి 4,500 ఎకరాల్లో రైతులు పత్తి సాగు చేశారని వ్యవసాయశాఖ అంచనాలు వేసింది. కానీ మొదట్లో వరుణుడు కరుణించని కారణంగా మండలంలో 3,500 ఎకరాల్లో మాత్రమే రైతులు పత్తి సాగు చేశారు.ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు ఆగిపోతే రైతులు వెంటనే పత్తి చెలలో కలుపు తీసుకుని ఎరువులు వేసుకునేందుకు సిద్ధమవుతున్నారు.గత ఖరీఫ్ కంటే వేయి ఎకరాల్లో పత్తి సాగు తగ్గింది.

రోడ్డు భద్రత వారోత్సవాలను విజయవంతం చేయాలి

డిపో మేనేజర్ జి.లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఎండి సజ్జనార్ ఆదేశాల మేరకు భూపాలపల్లి డిపోలో నేటి నుండి వారం రోజులపాటు రోడ్డు ప్రమాద రహిత వారోత్సవాలు జరగనున్నాయని ప్రజలందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని డిపో మేనేజర్ జి.లక్ష్మీనారాయణ కోరారు.

మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజీ కి తగ్గిన వరద..

85 గేట్లు ఎత్తివేత..

7 లక్షల 71 వేల 580 క్యూసెక్కుల నీరు విడుదల

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



తెలంగాణ-మహారాష్ట్ర తో పాటు మహారాష్ట్ర లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు కాలేశ్వరం ప్రాజెక్టుకు భారీగా వరద ప్రవాహం వచ్చి చేరుతోంది. దీంతో గోదావరి ప్రాణహిత నదులకు వరద ప్రవాహం పోటెత్తి సోమవారం మేడిగడ్డ బ్యారేజ్ కి 9, 54,310 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది. మంగళవారం వరద తాకిడి తగ్గుముఖ పట్టి అధికారులు 85 గేట్లు ఎత్తి ఏడు లక్షల 71వేల 580 క్యూసెక్కుల నీటి దిగువకు వదులుతున్నారు. అన్నారం బ్యారేజీకి 19600 నీటి ప్రవాహం రావడంతో 66 గేట్లు ఎత్తి అదే స్థాయిలో పదులుతున్నారు.ు భారీ వర్షాల కారణంగా ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. కాలేశ్వరం త్రివేణి సంగమం వద్ద ప్రవాహం గోదావరి నీటిమట్టం సోమవారం మొదటి ప్రమాద సూచిక ప్రకటించిన అధికారులు నేడు ప్రభావం తగ్గడంతో ప్రమాద హెచ్చరికను ఉప సమరించుకున్నారు.

ధర్మరావుపేటలో వైద్య శిబిరం

నవతెలంగాణ-గణపురం



గణపురం మండలం ధర్మ రావు పేట గ్రామంలో మంగళవారం చేల్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ గౌతం, డాక్టర్ స్వాతిల ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలం సీజన్ లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. దోమలు ఈగలు వాలిన పదార్థాలు తినవద్దన్నారు. నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి. ఎ.స్వామి. సిబ్బంది కృష్ణవేణి. విజయలక్ష్మి. ఏఎన్ఎం కళావతి. ఆశాలు. అమల. కల్పన. ధన, రేఖ. తదితరులు పాల్గొన్నారు.

రైతు భీమాకు దరఖాస్తులు చేసుకోవాలి

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

కొత్తగా భూమి రిజిస్టర్ చేసుకున్న రైతులు, ఇంతకుముందు రైతు భీమా చేసుకోని రైతులు ఈ సంవత్సరం రైతు భీమా (రైతు మరణిస్తే వచ్చే రూ.5 లక్షల భీమా) చేసుకోవడానికి అవకాశం ఉన్నదని వ్యవసాయ శాఖ అధికారి ఎం. ప్రభావతి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రైతులు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఎల్‌వోసీ అందజేత

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మంథని నియోజకవర్గం లోని పలిమెల మండలం పలిమెల గ్రామానికి చెందిన ఉప్పరీ నిస్సీ సంపూర్ణ గి మెడ సమస్యకి సంబంధించినఅనారోగ్యంతో నిమ్స్ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలుపగా వెంటనే సీఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 2లక్షల 50 వేల ఎల్ ఎల్ ఓ సి మంజూరు చేయించి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. రూ.-రెండు లక్షల యాభై వేలు మంజూరు చేయించి అండగా నిలిచినా మంత్రి శ్రీధర్ బాబు వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

రాష్ట్రానికి మొండిచేయి చూపిన కేంద్ర బడ్జెట్

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

వికసిత్ భారత్ బడ్జెట్ కాదు విభజిత్ భారత్ బడ్జెట్ అని భాస్కర వెంకటరమణ అధికార ప్రతినిధి, బ్లాక్ కాంగ్రెస్ కమిటి, మహాదేవపూర్. జిల్లా ఎన్ఎస్‌యూ కార్యదర్శి మంచినీళ్ల హరీష్‌లు మంగళవారం వేర్వేరు ప్రకటనలో పేర్కొన్నారు. కేంద్ర బడ్జెట్ తెలంగాణ రాష్ట్రానికి మరోమారు మొండి చెయి చూపిందని మోడీ ప్రభుత్వం వికసిత్ భారత్ అని గొప్పలు చెప్పుకోవడమే తప్ప తమవి కావు అనుకున్న రాష్ట్రాలపై సవతీతల్లి ప్రేమను కురిపించి యథాలాపంగా పక్కన పెట్టిందన్నారు. వికసిత్ భారత్ ను కాస్తా విభజిత్ భారత్ గా మార్చి ఉత్తర భారతానికి ఎక్కువ నిధులను కేటాయిస్తూ దక్షిణ భారతదేశం ను మరో విధంగా చూస్తోందన్నారు. రాష్ట్రంలో ని బీజేపీ ఎంపీలు కేంద్ర మంత్రులు, కేంద్రంతో కొట్లాడి నిధులను తీసుకొని వచ్చి రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలాన్నరు.

కాళేశ్వరం పీహెచ్‌సీ తనిఖీ..

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవపూర్ మండలం లోని కాళేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి డాక్టర్ మధుసూదన్, ఎన్‌సి విబిడి సి ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఉమాదేవి తో కలిసి పి హెచ్ సి ని మంగళవారం సందర్శించి వర్షా కాలములో ప్రజలకు అందుతున్న ఆరోగ్య సేవల గురించి తెలుసుకొని తగు సూచనలు చేశారు. ఈకార్యక్ర తమంలో వారివెంట డాక్టర్ సుస్మిత, డిడీఎం మధు, జిల్లా ఎపిడమిక్ టీం సబ్ యూనిట్ ఆఫీసర్ రమేష్, పరమేష్, గోపి, సిబ్బంది పాల్గొన్నారు.

రాయల చంద్రశేఖర్ జీవితం విప్లవకార్లకు ఆదర్శం



నవతెలంగాణ-బయ్యారం

రాయల చంద్రశేఖర్ జీవితం విప్లవకార్లకు ఆదర్శనీయమని సిపిఐ ఎంఎల్ మాస్ లేని (ప్రజాపంద) జిల్లా నాయకులు జగ్గన్న, పార్టీ మండల కార్యదర్శి బిల్లకంటి సూర్యం అన్నారు. మంగళవారం ఆయన సంతాప సభ బయ్యారం, కోటగడ్డ గ్రామంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయల చంద్రశేఖర్ విప్లవ వారసత్వం కలిగిన కుటుంబంలో జన్మించాడని చిన్ననాటి నుండే విప్లవ భావాలను పునికి పుచ్చుకొని చదువుకునే రోజుల్లో ఉన్నత చదువును వదిలిపెట్టి అడవి బాట పట్టాడని అన్నారు. ఆయన ఆశయాలను సాధిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాద్ డివిజన్ నాయకులు ఉమ్మగాని సత్యం, జక్కుల యాకయ్య, మండల నాయకులు పూజల లచ్చయ్య, నూతక్కి మధుసూదన్ రావు, నల్లబెల్లి వెంకటేశ్వర్లు, చిన్నం రమేష్, బత్తుల ధనంజయ, జల్లి వెంకన్న, మేకపోతుల శ్రీను, ఎస్.కే జానీ, సంపత్, నారాయణ రెడ్డి, బుజ్జమ్మ, విజయ్ తదితరులు పాల్గొన్నారు

ఉపాధ్యాయులకు ఘనంగా వీడ్కోలు

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండలం, అన్నారం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించి ఇటీవల పదోన్నతి,బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయ, ఉపాధ్యాయినీలకు మంగళవారం పాఠశాలలో ఘనంగా వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మడుపు రవీందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన పీఆర్టీయు టీఎస్ కేసముద్రం మండల అధ్యక్షులు బీరం జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ..అంకిత భావంతో పనిచేసి విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయులకు సమాజంలో చక్కని గుర్తింపు లభిస్తుందని అన్నారు.పాఠశాల హెచ్ఎం మడుపు రవీందర్ మాట్లాడుతూ..పదోన్నతి, బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు పాఠశాలలోని విద్యార్థులను అన్ని విధాలుగా తీర్చిదిద్ది వారి హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్నారని అన్నారు.కాగా పదోన్నతి పై వెళ్లిన ఉపాధ్యాయులు నాగవెల్లి విమలాదేవి, ఘనపురం శ్రీనివాస్, మాడిశెట్టి సూర్యప్రకాష్, షాహెద అన్వారీ తోపాటు బదిలీపై పాఠశాలకు వచ్చిన ఉపాధ్యాయులు శ్రీనివాస శర్మ సోనీ,ఉల్లి దీపిక లను బీరం జనార్ధన్ రెడ్డి,మడుపు రవీందర్, బత్తుల శ్రీధర్, గ్రామ మాజీ సర్పంచ్ కదిర స్రవంతి, పాఠశాల చైర్ పర్సన్ నీలమ్మ, వట్నాల సత్యనారాయణ, నాగనబోయిన వెంకటేశ్వర్లు,సీఆర్పీ నేరెళ్ల పద్మ చేతుల మీదుగా శాలువాలు, పూలమాల లతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మహేందర్, పిల్లమర్రి నర్సయ్య, సత్తెమ్మఅంగన్ వాడీ టీచర్లు తోపాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కాలానికి అనుకూలంగా టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి..

నవతెలంగాణ-మరిపెడ

మారుతున్న కాలంతో పాటుగా నూతనంగా వస్తున్న మార్పులకు అనుకూలంగా సాంకేతికతను అందిపుచ్చుకోవాలని, అందుకుగాను ఎక్స్ పో షోలు ఎంతగానో దోహదపడతాయని మరిపెడ మండల ఫొటో, వీడియో గ్రాఫర్స్ అధ్యక్షుడు షేక్ ఫక్రుద్దీన్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఫొటో, వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం వారి ఆధ్వర్యంలో హైదరాబాద్ లో ఈ నెల 26, 27, 28 తేదీలలో జరగబోయే ఫొటో ఎక్స్ పో కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను మంగళవారం మరిపెడ మండల ఫోటోగ్రఫీ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఆవిష్కరించి మాట్లాడారు. ఎక్స్ పో షో ఫొటో గ్రఫీ రంగంలో ఉన్న వారికి ఎంతగానో ఉపయోగకరమని, ఇతరులు కూడా మార్కెట్ లోకి కొత్తగా వస్తున్న ఫొటో కెమెరాలు, వీడియో కెమెరాలు, ప్రింటింగ్ తదితర టెక్నాలజీకి సంబంధించి వివరంగా తెలియజేయటం జరుగుతుందన్నారు. అదే విధంగా మారుతున్న టెక్నాలజీ పై అన్ని కంపెనీల డెమో కెమెరాలు లభిస్తాయని నిపుణుల ఆధ్వర్యంలో సెమినార్లు జరుగుతాయని ఫోటోగ్రాఫర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానకార్యదర్శి, బాదావత్ భద్రు, కోశాధికారి జాటోతు నరేష్, సీనియర్ ఫోటోగ్రాఫర్స్ షేక్ రహీం, గంధం నర్సయ్య, పగిండ్ల శ్రీను, లింగన్న, అర్జున్, దశరథ, శ్రీకాంత్, రేఖ రమేష్, వెంకన్న, రవి, గణేష్, నరేందర్, మధు, సురేష్, మురళి, సుమన్, అరవింద్ పాల్గొన్నారు

మిర్చి నారు పెంపకంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

నవతెలంగాణ-గార్ల:

మిర్చి నారు పెంచుతున్న రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి కె.రామారావు సూచించారు. గార్ల,మర్రిగూడెం గ్రామాలలో వ్యవసాయ శాఖ అధ్వర్యంలో మంగళవారం మిర్చి నారుమడులు, ప్రత్తి పంటలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా ఎవో రామారావు మాట్లాడుతూ ప్రస్తుతం మిర్చి నారు మడులలో మొక్కలు చనిపోవడం జరుగుతుందని దీని నివారణకు కాపర్ ఆక్సీక్లోరైడ్ 10 లీటర్ల ట్యాంక్ నకు 30 గ్రాములు,ప్లాంటోమైసిన్ 1 గ్రాము కలిపి నారు మొక్కల మొదలు భాగంలో తడిపే టట్లు పోయాలని సూచించారు.ఆకులను పురుగు కత్తిరించి నట్లయితే తవుడు, బెల్లం, మోనోక్రోటోఫాస్ అనే మందుల ను కలిపి ఉండలుగా చేసి నారు మడిలో చల్లా లని సూచించారు.మిర్చి వేసే ముందు పచ్చిరొట్ట పంట లైన పెసర,మినుము, జీలుగు పంటలు వేసన రైతు లు 45 రోజు ల ముందు కలియ దున్నుకోవాలని సూచించారు. వరి నాటు వేసే రైతు లు 20 కేజీల జింక్ సల్ఫేట్ ను కాంప్లెక్స్ ఎరువులలో ఎట్టి పరిస్థితుల్లో కలపకుండా విడిగా వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఈ వో లు కిరణ్, ప్రశాంత్, మనోజ్, రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

లెఫ్ట్ ఓవర్ వేకెన్సీస్ భర్తీ చేసి విద్య వ్యవస్థను పటిష్టపరచాలి

టీజీటీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు భద్రు నాయక్

నవతెలంగాణ-బయ్యారం

లెఫ్ట్ ఓవర్ వేకేన్సీస్ భర్తీ చేసి విద్యా వ్యవస్థను పటిష్ట పరచాలని టీజీటీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు భద్రు నాయక్ అన్నారు. అన్ని ఉపాధ్యాయ సంఘాల నాయకులతో జిల్లా స్థాయిలో కోఆర్డినేషన్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మిగిలిపోయిన పదోన్నతులను తదుపరి సీనియార్టీ ఆధారంగా తక్షణమే భర్తీ చేయాలని, 317 బాధితులకు ప్రభుత్వం న్యాయం చేయడానికి ముందుకు రావడం శుభ పరిణామని వారికి ఎటువంటి అవకతవకలు జరగకుండా పారదర్శకంగా న్యాయం చేయాలని ఆయన అన్నారు. అలాగే జిల్లా వ్యాప్తంగా విద్యార్థుల సంఖ్యకు ఆధారంగా ఉపాధ్యాయులను వర్క్ అడ్జస్మెంట్ చేసే విధంగా తక్షణమే చర్యలు తీసుకోవాలని డిఇఓను కోరారు. ఈ కార్యక్రమంలో రవీందర్ నాయక్, చాగంటి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు ఘన సన్మానం

నవతెలంగాణ-మహబూబాబాద్

తాము పాఠాలు చెప్పిన విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగడం ప్రతి ఉపాధ్యాయానికి సంతప్తినిస్తుందని యుటిఎఫ్ యకులు ప్రభుత్వ ఉపాధ్యాయులు బానోత్ హరినాయక్ అన్నారు. పదోన్నతి పొంది బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు భానోత్ హరినాయక్ జి వెంకటేశ్వర్లను మంగళవారం సింగారం గ్రామ ఎంపీ యూపీఎస్ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. స్కూల్ ప్రధానోపాధ్యాయులు జి చంద్రమౌళి ఉపాధ్యాయల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బానోతు హరినాయక్ మాట్లాడారు తాను 13 సంవత్సరాల 8 నెలల కాలం సింగారంలో పనిచేశానే అన్నారు పాఠశాల విద్యార్థులు గ్రామస్తులు అందరూ చాలా క్రమశిక్షణతో ఉండే వారని కొనియాడారు, అంతేగాకుండా సుమారు 14 సంవత్సరాలుగా పనిచేసినందుకు ఆ పాఠశాలలో చాలా తప్తినిచ్చింది, మరియు చాలామంది పిల్లల భవిష్యత్తును కూడా తీర్చిదిద్దడం జరిగింది అన్నారు పాఠశాల వదిలి వెళు న్నందుకు చాలా బాధగా ఉన్నప్పటికీ ఒక ఉద్యోగి బదిలీ కాక తప్పదు అని అన్నారు,, ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ కొత్త లలిత , ఉపాధ్యాయులు పి శ్రీనివాసులు, డి నరేష్ , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని టీఎస్ యూటీఎఫ్ ధర్నా



టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.మల్లారెడ్డి

నవతెలంగాణ-మహబూబాబాద్

జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో డిప్యూటేషన్ రద్దు చేయాలనీ, బదిలీలు, పదోన్నతులలో జరిగిన అక్రమాలను సరిచేయాలనీ, పలు విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని జిల్లా విద్యాశాఖాధికారి రామారావుకి కి టిఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ మల్లారెడ్డి, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఏ మురళీకష్ణ, ఎస్కె యాకూబ్ లు కోరారు. పరిష్కరించని యెడల ధర్నా చేస్తామని ధర్నా నోటీస్ ఇచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి ఎస్ మల్లారెడ్డి మాట్లాడుతూ టిఎస్ యూటీఎఫ్ జిల్లాశాఖ నెల 29-05-2024రోజున విద్యాశాఖ కార్యాలయంలో అక్రమంగా డిప్యూటేషన్ పై విధులు నిర్వహిస్తున్న సమ్మెట సతీష్, ఎస్జీటి డిప్యూటేషన్ రద్దుచేసి పాఠశాలకు పంపించాలని కోరినాము. అయినా ఆయనను ఇప్పటికీ అలాగే కొనసాగిస్తున్నారు అన్నారు. ఒక జిల్లా విద్యాశాఖాధికారి గానున్న మీరు బోధనేతర పనిలో ఉపాధ్యాయున్ని కొనసాగింప చేయటం తీవ్ర ఆక్షేపణీయం, అభ్యంతరకరం, విద్యాహక్కు చట్టానికి విరుద్ధం. అట్టి డిపప్యూటేషను తక్షణమే రద్దు చేయలన్నారు. జిల్లాలోని అనేక హైస్కుల్స్, మరియు కాంప్లెక్స్ లలో ఉపాధ్యాయుల బిల్లులు చేయుటకు జూనియర్ అసిస్టెంట్లను నియమించాలని, కొన్ని హైస్కూల్స్, కాంప్లెక్స్ లలో జూనియర్ అసిస్టెంట్లు ఉన్నప్పటికీ ఉపాధ్యాయుల చేత వేతన బిల్లులు చేయిస్తూ, అందుకోసం జిల్లా ట్రెజరీ కార్యాలయంలో బిల్లులు సమర్పించడానికి సదరు ఉపాధ్యాయులు నెలనెలా వెళ్లకుండా, బోధనకు పరిమితం అయ్యేలా చర్యలు తీసుకోవలన్నారు. పాఠశాలలు విజిట్ చేస్తున్న సందర్భంలో ఉపాధ్యాయులను తోడుగా తీసుకెళ్లకూడదని, ఇటీవల ముగిసిన ప్రమోషన్స్, బదిలీలలో ఎస్సి మహిళా రోస్టర్ పాటించక పురుషులకు ప్రమోషన్స్ ఇవ్వడం, టిఎస్ యూటీఎఫ్ ఆందోళన తర్వాత టీచర్స్ కు రివర్షన్ ఇస్తూ వారిని మానసిక క్షోభకు గురి చేశారు ఉన్నారు బదిలీలలో భర్త పెద్దవంగరలో విధులు నిర్వహిస్తున్న, వారి భార్య స్పౌజ్ కేటగిరిలో బదిలీపై పెద్దవంగరకు దగ్గర ఉన్న స్కూల్స్ ఆప్ట్ చేసుకోకుండా, తాను జిల్లా కేంద్రానికి దగ్గర్లో మహబూబాద్ మండలానికి బదిలీ అయ్యేలా, రూల్స్ కు పూర్తిగా విరుద్ధం అయినా సహ కరించారన్నారు. ఎస్జీటి ట్రాన్స్ఫర్స్ సమయంలో స్కూలుకు టీచర్స్ అలాట్మెంట్ విషయంలో విద్యార్థులు తక్కువగా ఉన్నటువంటి పాఠశాలకు అదనంగా టీచర్స్ ని ఇస్తూ విద్యార్థులు ఎక్కువగా ఉన్న స్కూల్స్ కు ఇవ్వలేదు ఉన్నారు . ఉదాహరణకు యుడైస్ ప్రకారం 11మంది పిల్లలు ఉన్న తొర్రూరు మండలం వెలికట్ట పాఠశాలలో ఒక ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం , ఇద్దరు ఎస్జీటిలు ఉండగా కమీషనర్ ఉత్తర్వులకు విరుద్ధంగా మరో ఎస్జీటి ని వేకెన్సీ చూపించారు ఉన్నారు . తత్ఫలితంగా విద్యా ప్రమాణాలపై ప్రభావం పడుతున్నది. దీనికి డిఇఒ పూర్తిగా బాధ్యత వహించాలి అన్నారు. పై సమస్యలను వెంటనే పరిష్కరి ంచాలని కోరుతున్నాము. లేనిచో టిఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని అన్నారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలుపరచాలి

సీపీఐ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ

నవతెలంగాణ-మరిపెడ

రాష్ట్రంలో రైతాంగ కార్మిక ప్రజలకు గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అర్హులందరికీ తెల్ల రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు రైతు భరోసా నిధులను కౌలుదారులకు రైతులకు వద్యాప వితంతు వికలాంగుల కొత్త పింఛన్లను తక్షణమే మంజూరు చేయాలని సిపిఐ మండల కార్యదర్శి మారగాని బాలకష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మరిపెడ ఎమ్మార్వోకి వినపత్రాన్ని అందించారు. అలాగే మరిపెడ మండల లోని వివిధ సమస్యలపై కూడా తక్షణమే పరిష్కరించాలని మరిపెడ మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రభుత్వ భూములను కబ్జాదారుల నుండి కాపాడాలని మరిపెడ మున్సిపాలిటీలో సెంట్రల్ లైటింగ్ పునరుద్ధరించాలని బాలకష్ణ కోరారు. బురదమయంగా ఉన్న కాలనీ రోడ్లను సిసి రోడ్ల గా మార్చాలని అంటువ్యాధులు రాకుండా వైద్య సిబ్బంది నిరంతరం గ్రామాలలో ప్రభుత్వ వైద్యులు వైద్య సేవలు అందించాలని ఎరువుల కొరత



లేకుండా చూడాలని మొదలగు తదితరుల డిమాండ్లతో వినతి పత్రాన్ని అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎండి అబ్దుల్ రషీద్, యాకన్న అంజి, దయాకర్, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

రైతు ఉత్పత్తిదారుల సంఘాలతోనే రైతులకు ప్రయోజనాలు

నాబార్డు ఏజీఎం చంద్రశేఖర్

లచ్చతండాలో శ్రేయోభిలాషి రైతు ఉత్పత్తిదారుల విత్తన, మందుల దుకాణం ప్రారంభం

నవతెలంగాణ-మరిపెడ



రైతు ఉత్పత్తిదారుల సంఘాలతో రైతులకు లాభం చేకూరుతుందని నాబార్డు ఏజీఎం చంద్రశేఖర్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం లచ్చా తండా గ్రామంలో నాబార్డు సహకారంతో స్పందన సొసైటీ ద్వారా శ్రేయోభిలాషి రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ ఎఫ్ పివో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫెర్టిలైజర్స్, ఫెస్టిసైడ్స్, సీడ్స్ దుకాణాన్ని మరిపెడ మండల వ్యవసాయ అధికారి వీరాసింగ్, స్పందన సొసైటీ వ్యవస్థాపకులు సోమయ్యలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో రైతు ఉత్పత్తిదారుల సంఘాలను ఏర్పాటు చేసుకుంటే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. సంఘాల ద్వారా నాణ్యమైన విత్తనాలు, ఎరువులు లభించే అవకాశం ఉంటుందన్నారు. రైతులు పండించిన పంటలను సంఘాల ద్వారా మార్కెటింగ్ చేసుకుంటే అధిక ఆదాయం పొందవచ్చని తెలిపారు. రైతులందరూ ఐక్యమత్యంగా ఉంటేనే అధిక లాభాలు గడించే అవకాశంఉంటుండన్నారు. రైతులు ఐక్యమత్యంతో మందుకు కొనసాగడం ద్వారా ఎటువంటి నష్టాలు ఉండవని లాభాలను అధికంగా చవిచూడవచ్చనని తెలిపారు. రైతు స్థాయిలో విత్తనోత్పత్తి చేపట్టి మార్కెటింగ్ పైన దష్టి సారిస్తే రైతు ఆదాయం రెట్టింపు అవుతుందన్నారు. రైతులు కేవలం ఉత్పత్తి మీదనే కాకుండా విలువ ఆధారిత ఉత్పత్తులు వాటి మార్కెటింగ్ పై దష్టి సారించాలని తెలిపారు. రైతులు సంఘంగా ఏర్పడి ఎఫ్ పివో తయారు కావడం అభినందనీయమన్నారు. మారుమూల తండాలో రైతులు సంఘటితం కావడం, రైతులకు కావలసిన ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు ఒకేచోట కొనుగోలు చేసుకోవడం, మంచి పంటలు పండించుకోవడం, మంచి గిట్టుబాటు ఎఫ్ పివో ద్వారా అమ్ముకోవడం జరుగుందన్నారు. నాబార్డు ద్వారా రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు అందుతున్న పథకాలను రైతులకు వివరించారు. గ్రామ ఎఫ్ పివోలకు నాబార్డు సహకారం ఎల్లప్పుడు ఉంటుందన్నారు.

మార్కెటింగ్ పై దృష్టి సారిస్తే రైతు ఆదాయం రెట్టింపు

ఏవో వీరాసింగ్

మార్కెట్ ను బట్టి పంటలను సాగు చేయడం ద్వారా ఉత్పత్తులను అధిక ధరలకు విక్రయించుకునే అవకాశం ఉంటుందని, నాణ్యమైన వస్తువులకు రేటు ఎప్పుడు ఉంటుందని మండల వ్యవసాయ శాఖ అధికారి వీరాసింగ్ అన్నారు. రైతులు రెగ్యులర్ గా వేసే పంటలు కాకుండా పండ్లు, కూరగాయాలు, తదితర పంటలు పండించి మార్కెటింగ్ పై దష్టి సారిస్తే రైతు ఆదాయం రెట్టింపు అవుతుందని సూచించారు. పంటల ఉత్పత్తుల విక్రయాలతో పాటు వ్యవసాయానికి సంబంధించి ప్రభుత్వం అమలు చేసే పథకాల ద్వారా లబ్ధి పొందాలన్నా భవిష్యత్తులో రైతు ఉత్పత్తిదారుల సంఘాలు కీలకం కానున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రగతి జిల్లా మాజీ కోర్డినేటర్ మేకల కష్ణయ్య శ్రేయోభిలాషి ఎఫ్పివో ఈసీవో గుగులోతు నరేందర్, పాలకవర్గం సభ్యులు లక్ష్మణ్, పాప్ లాల్, రెడ్డి, తిరుపతి, దేవిదాస్, రామలక్ష్మి, రాము కుమార్, కీమా, జామ, రమేష్, బాలాజీ, బాలు, వివిధ ఎఫ్ పివోల సీఈవోలు, ఏడెల్లి పరశురాములు, బుచ్చిమల్లు, లింగయ్య, పర్షయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి: ఎంపీడీవో

నవతెలంగాణ-పెద్దవంగర

ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో వేణుమాధవ్ అన్నారు. డ్రై డే కార్యక్రమంలో భాగంగా మండలంలోని వడ్డెకొత్తపల్లి గ్రామంలో దోమల నివారణ, పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఇంటింటి తిరిగి నిల్వ ఉన్న నీటిని పారబోయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పగటిపూట కుట్టే దోమల వల్ల డెంగ్యూ, చికెన్‌గున్యా వంటి వ్యాధులు ప్రబలుతాయని, నిల్వ ఉన్న నీటిలో దోమలు వద్ధి చెందుతాయన్నారు. ఇండ్లలో, పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పరమేష్, అంగన్వాడీ టీచర్ల, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్‌వాడీడి బాట ప్రోగ్రాం

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మాటేడు గ్రామంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్వాడి బాట అనే కార్యక్రమాన్ని ఎసిడిపిఓ ఇందిర ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా ఇందిర మాట్లాడుతూ పిల్లలందరినీ అంగన్వాడీ సెంటర్లకు పంపించాలని తల్లిదండ్రులను మరియు గ్రామస్తులను కోరారు ప్రభుత్వం ప్రవేశపెట్టి ప్రీ స్కూల్ కార్యక్రమాలను వినియోగించుకొని పిల్లలకు ఆటపాటల ద్వారా విద్యను అందించడమే అంగన్వాడి యొక్క లక్ష్యం అని అన్నారు ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ సునీత గ్రామపంచాయతీ కార్యదర్శి అంగన్వాడీ టీచర్లు ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు గ్రీన్ బోర్డుల వితరణ

నవతెలంగాణ-పెద్దవంగర

మండలంలోని చిన్నవంగర ప్రాథమిక పాఠశాలకు తొర్రూరు వాసవి క్లబ్ కోశాధికారి వల్లపు మధు తన పుట్టినరోజు ను పురస్కరించుకుని రెండు గ్రీన్ బోర్డు లను వితరణ చేశారు. ఆయన తండ్రి ఆగయ్య జ్ఞాపకార్థం రూ. 8 వేలు విలువైన గ్రీన్ బోర్డు లను చిట్యాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు ఎర్రోజు విజయ్ కుమార్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దాతలు ముందుకు రావడం అభినందనీయం అన్నారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లక్ష్మయ్య, తొర్రూరు వాసవి క్లబ్ అధ్యక్షుడు అనిల్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు



సమగ్ర అభివృద్ధికై రాజీ లేని పోరాటం..

జిల్లా, మండల సమగ్ర అభివద్ధిపై నిరంతర పోరాటం చేస్తాం

సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు తమ్మెర విశ్వేశ్వరరావు

నవతెలంగాణ-తొర్రూరు

మహబూబాబాద్ జిల్లా, తొర్రూరు మండల సమగ్ర అభివద్ధికి రాజీలేని పోరాటం చేస్తామని సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు తమ్మెర విశ్వేశ్వరరావు అన్నారు. మంగళవారం స్థానిక గాంధీ సెంటర్లో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ సెంటర్లో జిల్లా సమితి పిలుపుమేరకు జిల్లా సమగ్ర అభివద్ధి, మండల సమగ్ర అభివద్ధికై ధర్నా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలోని వివిధ మండలాల్లో ఉన్న సమస్యలు రైతాంగ, కార్మికుల సమస్యలు, కొత్త రేషన్ కార్డ్స్, ఒంటరి మహిళ, వద్ధాప్యం పెన్షన్స్, ఆకాంక్షలు లేకుండా రుణమాఫీ, పోడు భూములు, ఇందిరమ్మ ఇండ్లు తొర్రూరు పట్టణ కేంద్రంలోని నిర్మించి ఉన్న డబల్ బెడ్ రూములు పేదలకు ఇవ్వాలని, అంతర్గత రోడ్లు, డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని, డంపింగ్ యాడును ఏర్పాటు చేయాలని, గ్రీన్ ల్యాండ్ ల పరిరక్షణకై మరియు మున్సిపాలిటీలోని అభివద్ధి పనులకు నిధులు విడుదల చేసి పట్టణ అభివద్ధికి తోడ్పడలని ఆయన కోరారు.

చలో కలెక్టరేట్ ను విజయవంతం చేయాలి

ఈనెల 31న జిల్లా సమగ్ర అభివద్ధికై చలో కలెక్టరేట్ ను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి బందు మహేందర్, సహాయ కార్యదర్శిపేరబోయిన కిరణ్ కుమార్, వ్యవసాయ కార్మిక జిల్లా నాయకులు గణపురం లక్ష్మణ్, సిపిఐ పట్టణ నాయకులు ముద్రబోయిన వెంకన్న, మంగళపల్లి యాకయ్య, బిక్షపతి, వెంకన్నతదితరులు పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ సేవలు ఆదర్శనీయం..

నవతెలంగాణ-పెద్దవంగర



రోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్ సేవలు ఆదర్శనీయమని ప్రధానోపాధ్యాయురాలు లీల శోభారాణి అన్నారు. బొమ్మకల్ జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులకు క్లబ్ అధ్యక్షుడు కురువెల్ల రాజా గోపాల్, కార్యదర్శి గంట వేణుగోపాల్ సహకారంతో సైకిళ్ల ను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..గత ఏడాది కూడా రోటరీ క్లబ్ వారు ఉచితంగా పాఠశాల విద్యార్థులకు ఐదు సైకిళ్ళు పంపిణీ చేశారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థుల సౌకర్యార్థం దాతలు సహకారం అందించడం ప్రశంసానీయమన్నారు. దాతల సహకారాన్ని సద్వినియోగం చూసుకుని, విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదువుకోవాలన్నారు. సైకిళ్ళు పంపిణీకి చొరవ చూపిన పాఠశాల ఉపాధ్యాయుడు భాస్కర్ ను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేష్, రవీందర్, రమేష్ బాబు, ప్రవీణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

నాటు సారా స్థావరాలపై దాడులు..

ఇద్దరిపై కేసు నమోదు

నవతెలంగాణ-గార్ల:

నాటు సారా అమ్మిన, తయారు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ శాఖ సిఐ చిరంజీవి హెచ్చరించారు.మండలంలోని గార్ల, మర్రిగూడెం గ్రామాలలో నాటు సారా స్థావరాలపై ఎక్సైజ్ శాఖ అధ్వర్యంలో మంగళవారం దాడులు నిర్వహించి ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.మర్రిగూడెం కు చెందిన జాటోత్ భీముడు,జాటోత్ భద్రాజీ లు వద్ద నుండి 8 లీటర్ల గుడుంబా ను స్వాధీనం చేసుకుని,సారా రవాణాకు ఉపయోగిస్తున్న ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ దాడులలో ఎక్సైజ్ ఎస్సై అశోక్,సిబ్బంది తదితరులు ఉన్నారు.

విద్యుత్తు షాక్ గురైన కాంగ్రెస్ కార్యకర్త

పరామర్శించిన నాయకులు



నవ తెలంగాణ-గూడూరు

మండలంలోని పునుగోడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త కర్రే రమేష్ ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురయ్యారు గూడూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో చికిత్స పొందుతున్న రమేష్‌ను కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు కత్తి స్వామి, మాజీ ఎంపీపీ సునావత్ రమేష్, జెడ్పి కోఆప్షన్ మెంబర్ ఎండి కాసింలు పరమర్శించారు వారి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు తదుపరి గూడూరు ఎస్సీ కాలనీ కి చెందిన కొమ్ముల శ్రీనివాసు అనారోగ్య పరిస్థితులతో చికిత్స పొందుతుండగా పరామర్శించారు ఈ పరామర్శలో మండల సీనియర్ నాయకులు కన్నెబోయిన వెంకన్న, మాజీ వార్డు సభ్యులు హెచ్చు శివ, మాజీ సిటీ యూత్ అధ్యక్షుడు మండల మల్లేష్, దోమ సతీష్, వీరస్వామి మరియు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

పోలీసుల అధ్వర్యంలో.. రోడ్డు పై గుంటలు పూడ్చి వేత

నవతెలంగాణ-గార్ల:

మండలంలోని మర్రిగూడెం సమీపంలోని కనకదుర్గ ఆలయం వద్ద ప్రమాదకరంగా రోడ్డు పై ఉన్న గుంట లను ఎస్సై జీనత్ కుమార్ అధ్వర్యంలో మంగళవారం పూడ్చారు.ఈ ప్రాంతంలో ప్రమాదకరంగా ఉన్న గుంటలను గమనించిన ఎస్సై జీనత్ కుమార్ స్వయంగా పోలీసులతో కలిసి ఇసుక,కంకరను సేకరించి రోడ్డు పై ఉన్న గుంటలకు మరమ్మత్తులు చేసారు.నిత్యం శాంతి భద్రత లను కాపాడే పోలీసులు ఇలా ప్రమాదకరమైన గుంటలను స్వయంగా పూడ్చడం పట్ల స్థానికులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది మంగీలాల్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

ఎస్సైకి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-బయ్యారం

మండల నూతన ఎస్ఐ గా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ తిరుపతిని మంగళవారం మండల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న సీఐ ఉపేందర్ రావు

వృద్ధురాలుకు బియ్యం అందచేత...

నవతెలంగాణ-మరిపెడ

మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గొల్లచర్ల గ్రామంలో నివాసం ఉంటున్న వద్ధురాలు సూరబోయిన రాములమ్మ ఎవరు పట్టించుకోని పరిస్థితిలో ఉంది. విషయం తెలుసుకున్న డోర్నకల్ సీఐ ఉపేందర్, ఎస్.ఐ సంతోష్ మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాలమేరకు తనకు నెలకు సరిపడ బియ్యం,రేషన్ అందించడం జరిగింది. అదే విధంగా కరెంటు లేక చీకటిలో ఇబ్బంది పడకుండా కరెంటు డిపార్ట్మెంట్ వారితో మాట్లాడి కరెంటు వచ్చేలా చర్యలు తీసుకున్నారు. రెండు రోజుల్లో పూర్తి కరెంటు కనెక్షన్ ఇప్పిస్తామని విద్యుత్ అధికారులు తెలిపారు. అంతే కాకుండా ప్రతీ నెల కావలసిన రేషన్ అందిస్తామని సీఐ ఉపేందర్ హామీ ఇచ్చారు.

అంతర్గత రోడ్లు డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలి

నవతెలంగాణ-మరిపెడ

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ పరిధిలో అంతర్గత రోడ్లు డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూత్ అధ్యక్షులు ఎడెల్లి వెంకటేష్ అన్నారు. మంగళవారం మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని 10,11 వార్డులలో ఉన్నటువంటి ఎస్సీ కాలనీలో అంతర్గత రోడ్లు,డ్రైనేజీ,వీధిలైట్లు దోమల బెడద సమస్యల గురించి మున్సిపల్ కమిషనర్ కుమారస్వామి కి కలిసి వినతి పత్రన్ని అందజేశారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరారు . ఈ కార్యక్రమం లో అంబేద్కర్ యూత్ అధ్యక్షులు ఎడెల్లి వెంకటేష్, భాషిపంగు సునీల్, ఎడెల్లి లక్ష్మయ్య,ఎడెల్లి శివ, ఎడెల్లి పరశురాములు, భాషిపంగు నరేష్,ఎడెల్లి సాయి, భాషిపంగు మోహన్, బండ వినయ్ తదితరులు పాల్గొన్నారు

పేకాట స్థావరం పై పోలీసుల దాడి...

రూ.38 వేల నగదు, 2 ద్వి చక్ర వాహనాలు, 5 మొబైల్స్ స్వాధీనం

తప్పించుకున్న మాజీ వైస్ చైర్మన్

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా కేంద్రం టౌన్ పోలీస్ పరిధిలో పెరక భవన్ సమీపంలో ఒక ఇంట్లో పేకాట ఆడుతున్నారని విశ్వాసనీయ సమాచారం మేరకు మహబూబాబాద్ టౌన్ ఎస్ ఐ విజయ్, సిబ్బంది తో కలసి దాడి చేసి 38 వేల రూపాయల నగదు,02 బైక్ లు, 05 మొబైల్స్ స్వాధీనం చేసుకోడం జరిగింది. జిల్లా లో ఎవరు కూడ ఇలాంటి ఆక్టివిటీస్ కి పాల్పడకుడదని, ప్రోత్సహించారాదని, ఇలాంటి ఆక్టివిటీస్ చేసే వారి పై పోలీస్ శాఖ కఠినంగా వ్యవహరిస్తుందని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ప్రకటన ద్వారా స్పష్టం చేసారు. పేకాటలో పట్టుబడిన వారిలో మహబూబాబాద్ కు చెందిన ఈశ్వర్ మాలే లక్ష్మణ్, గుండ్ల రాజశేఖర్, బండారి శ్రీనివాస్, ఎర్ర నాగేశ్వరరావు ఖమ్మం కు చెందిన ఓరుగంటి ధనుంజయలు ఉన్నారు. వారిలో మహబూబాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఎండి ఫరీద్ పరారీలోఉన్నట్లు తెలిపారు.

గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు

నవతెలంగాణ -ఇనుగుర్తి

కేసముద్రం ఎస్ ఐ మురళీధర్ రాజ్ తన సిబ్బందితో కలిసి సోమవారం ఇనుగుర్తి మండలం తారాసింగ్ తండ గ్రామపంచాయతీ పరిధిలోని భావోజి తండాలో రైడ్ చేశారు.100 లీటర్ల బెల్లం పానకం 10 లీటర్ల నాటు సారా స్వాధీన పరచుకొని ధ్వంసం చేశారు. నాటు సారా కాస్తున్న ఓ వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ గ్రామాల్లో బెల్లం రవాణా చేయకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటామని, అదేవిధంగా గుడుంబా కాసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని నాటు సారా కాసే వారిపై పిడి యాక్ట్ అమలు చేస్తామని అన్నారు. ఈ దాడుల్లో ఎస్ ఐ తో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొని గ్రామంలో గుడుంబా నివారణ పై ప్రజలకు అవగాహన కల్పించారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

8

హనుమకొండ

బుధవారం | జులై 24, 2024 | www.navatelangana.com

వ్యసనాలకు బానిసలు కావొద్దు : ఎస్సై



నవతెలంగాణ-మంగపేట

జీవితాన్ని అంధకారం చేసే మత్తు పదార్థాలైన గంజాయి, సిగరెట్, గుట్కా, ఖైని వంటి చెడు వ్యసనాలకు యువత బానిసలు కావొద్దని ఎస్సై టీవీఆర్ సూరి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎక్కటిసరోజని శేషారెడ్డీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ గూళ్ల వెంకటయ్య అధ్యక్షతన మంగపేట పోలీసుల సహకారంతో చెడు వ్యసనాలైన గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థా వల్ల కలిగే నష్టాలపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్సై సూరి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. డ్రగ్స్ వలలో చిక్కుకుంటే జీవితాలు మత్తులో మునిగి పోతాయని తెలిపారు. కన్న వారికి మచ్చ తెచ్చే విధంగా వ్యవహరించకూడదని తెలిపారు. చక్కగా చదువుకుని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని కోరారు. సమాజానికి హాని కలిగించే మత్తు పదార్థాల గురించి ఏ సమాచారం తెలిసిన పోలీసులకు పిర్యాదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు రేణుకాదేవి, జ్యోతిర్మయి, అనిల్ కుమార్, లక్ష్మణ్, శ్రీనివాస్, నాయక్, చిరంజీవి, రాజు, వందన, వైష్ణవి బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల్లో విస్తృత వైద్య సేవలు

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోగల మారుమూల గ్రామాల్లో డాక్టర్ యమున ఆధ్వర్యంలో విస్తత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందిస్తున్నారు. మంగళవారం మండలంలోని మల్లూరు గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి 37 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా 10 మంది జ్వర పీడితులను గుర్తించి ఉచిత మందులు పంపిణీ చేసినట్లు యమునా తెలిపింది. మొబైల్ టీం ఆధ్వర్యంలో డాక్టర్ అనీష్ పూరేడు పల్లిలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి 51 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి 6 గురు జ్వర పీడితుల ను గుర్తించి ఉచిత మందులు పంపిణీ చేసినట్లు యమున వెల్లడించింది. వర్షా కాలంలో వ్యాధులు ప్రబలంగా వ్యాపించే అవకాశం వున్నందున ముమ్మరంగా వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు యమున తెలిపారు. ఈ వైద్య శిబిరాల్లో స్టాఫ్ నర్స్ అమరావతి, హెచ్ వీ పద్మ, ఏఎన్ఎం సారమ్మ, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

26న జవహర్‌నగర్ మోడల్ స్కూల్లో ఖాళీ సీట్ల భర్తీ

నవతెలంగాణ-ములుగు

మోడల్ స్కూల్ జవహర్‌నగర్‌లో ఈ విద్యా సంవత్సరానికి గాను 6 నుండి ఇంటర్మీడియట్ వరకు మిగిలిన సీట్లకు కాను స్పెషల్ డ్రైవ్ కింద అడ్మిషన్లను పొందగోరే విద్యార్థులకు చివరి అవకాశం గా ఈనెల 26 వరకు గడువు ఇవ్వటం జరిగిందనీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ పాలకుర్తి శ్రీధర్ మంగళవారం తెలిపారు. అలాగే బాలికల వసతి గహంలో కొన్ని పరిమితమైన సీట్లు ఉన్నందున విద్యార్థినిలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

ముగ్గురు గంజాయి విక్రయదారుల అరెస్ట్



నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు పోలీస్‌స్టేషన్ పరిధిలోని గంజాయి విక్రయిస్తున్న ముగ్గురువ్యక్తులను సోమవారం సాయంత్రం ఆత్మకూరు పోలిసులు అరెస్ట్ చేశారు. విశ్వసనీయ సమాచారం మేరకు మండలంలోని గుడెప్పాడ్ టీటైం షాప్ వద్దా గంజాయి విక్రయిస్తున్న ముగ్గురు వ్య క్తులను ఆత్మకూరు సిఐ ఆర్.సంతోష్ కుమార్ ఆధ్వర్యంలోని పోలిసులు వారిని అరెస్టు చేశారు. అరెస్టు అయిన వారిలో గోవిందు శజన్‌కుమార్, కక్కు,అఖిల్, (ఆత్మకూరు), రాజిరెడ్డి (ఆత్మకూరు) గ్రామాలకు చెందిన వారు. వీరిని తనిఖీ చేయగా వారి వద్ద గంజాయి లభించడంతో కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు సీఐ తెలిపారు. ఈ తనిఖీల్లో ఎస్ఐ ప్రవీణ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వినియోగదారులకు ఉత్తమమైన సేవలందించడమే లక్ష్యం

ట్రాయ్ కాగ్ సభ్యుడు రావూరి ప్రభాకర్‌రావు



నవతెలంగాణ-ములుగు

వినియోగదారులకు ఉత్తమమైన సేవలు అందించడమే లక్ష్యమని ట్రాయ్ కాగ్ భారత టెలికాం ప్రాధికార సంస్థ సభ్యుడు రావూరి ప్రభాకర్ రావు తెలిపారు. ములుగు మండల సమెక్య కేంద్రం నందు షేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో భారత టెలికాం ప్రాధికార సంస్థ ట్రాయ్ కాగ్ సభ్యుడు రావూరి ప్రభాకర రావు ఆధ్వర్యం లో మంగళవారం అవగాహనా సదస్సు ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ప్రభాకర రావు మాట్లాడుతూ 1997 సంవత్సరం లో టెలికాం వినియోగదారుల హక్కుల కోసం టెలికాం రెగ్యూలేటర్ అథారిటీ అఫ్ ఇండియా యాక్ట్ తీసుకొచ్చారని, టెలికాం రంగం లో ప్రపంచం లోనే భారత దేశం రెండవ స్థానం లో ఉందని, వినియోగదారులు ఉత్తమమైన సేవలు అందుకునేందుకు ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొబైల్ నో.2006 నుంచి పోర్టబిలిటీ అవకాశాన్ని కల్పించినట్లు,2025 నాటికి దేశ వ్యాప్తంగా ఏడు లక్షల గ్రామాలలో ఇంటర్నెట్ సేవలు అందుబాటులోకి తీసుకురావడానికి కిషిచేస్తామని అన్నారు.

ఐడియా ,రిలయన్స్ ,జియో ,ఆధారిత సంస్థలు సేవలు అందిస్తున్నాయని పేర్కొన్నారు .వినియోగదారులకు ఏ విధమైన లోపాలు వచ్చినప్పుడు ఎవరికి ఫిర్యాదు చేయాలి ,అనవసరమైన వ్యాపార ప్రకటనలకు సంబంధించిన కాల్స్ గాని , ఎస్ఎంఎస్ నియంత్రించే అంశాల పై వినియోగదారులకు అవగాహనా కల్పించారు. ఈ సదస్సు లో కాగ్ సభ్యులు ఆర్ ప్రభాకర్ రావు వినియోగ దారులు ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్యల గురుంచి తెల్సుకొని, వాటిని ఎలా ఎదుర్కోవాలో ట్రై సభ్యుడు ప్రభాకర రావు అందరికి అర్థం అయ్యేలా వివరించారు.ఈ కార్యక్రమం లో డిపిఎం సతీష్ ఏపిఎం పాషా, డిపిఎం చౌహాన్, ఏపీఎం, సిసిఎస్,విఓఓబి, వెల్ఫేర్ సొసైటీ ఎన్జీవో దుర్గం మల్లయ్య,తెలంగాణ సమాజ విద్యార్థి భవిత అసోసియేషన్ ఎన్జీవో పరిక శ్యం లాల్, షీ యూత్ రూరల్ ఉమెన్స్ డెవలప్మెంట్ సొసైటీ ఎన్జీవో రమేష్ లు పాల్గొన్నారు.

కాటాపూర్ విద్యుత్ సబ్ స్టేషన్ తనిఖీ

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని కాటాపూర్ విద్యుత్ సబ్ స్టేషన్ ములుగు జిల్లా ఎన్పీడీసీఎల్ డి ఈ పులుసం నాగేశ్వరరావు మంగళవారం తనీఖీ చేశారు. సబ్ స్టేషన్ లోని విద్యుత్ బ్రేకర్లను పరిశీలించారు. సంబంధిత రికార్డులను, విద్యుత్ యూనిట్ల వాడకాన్ని చూశారు. వ్యవసాయ రైతుల సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. లో వోల్టేజీ సమస్య లేకుండా గ్రామాల్లో విద్యుత్ సరఫరా సక్రమంగా ఉండేలా చూడాలన్నారు. విద్యుత్ శాఖ అధికారులు సిబ్బంది విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యుత్ సంబంధించిన ఫిర్యాదులు వస్తే తక్షణమే పరిష్కరించాలన్నారు. ఆయన వెంట లైన్ ఇన్స్పెక్టర్ నర్సింగరావు, జేఎల్ఎం హరీష్,కట్టర్ దేవరకొండ రాజు, ఆపరేటర్ విజేందర్ లు ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

తాడ్వాయి : ములుగు జిల్లా తాడ్వాయి మండలం కాటాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ లంజపెల్లి నరసయ్య తల్లి లంజపెల్లి వెంకటమ్మ ఇటీవల అనారోగ్యంతో మతి చెందిన విషయం విధితమే. విషయం తెలుసుకున్న ములుగు జిల్లా ఎస్టీ అసోసియేషన్ అడ్వైజర్, ఎన్పీడీసీఎల్ డిఇ పులుసం నాగేశ్వరరావు మంగళవారం కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయనతో బాధిత కుటుంబ సభ్యులు లంజపెల్లి నర్సయ్య, తో పాటు, గడ్డం సత్యం తమ్ముల్ల సమ్మయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి ఆమడదూరంలో ఆదర్శ కాలనీ

మోడల్ కాలనీవైపు కన్నెత్తి చూడని అధికారులు, ప్రజా ప్రతినిధులు

నూతన అధ్యక్షుడు సుడు కాళి, డ్రైనేజీలు నిర్మించాలని డిమాండ్



నవతెలంగాణ-ధర్మసాగర్

ధర్మసాగర్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని 14వార్డు సభ్యులు,3 ఎంపీటీసీలకు సంబంధించిన ఓటర్లు మోడల్ కాలంలో ఉండడంతో,ఆ కాలనీకి వార్డు సభ్యుడు బాధ్యులు అనేవాళ్ళు లేకపోవడంతో అభివృద్ధికి నోచుకోలేక పోతుందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బీసీ కాలనీ,మోడల్ కాలనీ వాసులం దరూ ఒక వార్డుగా చేయాలని స్థానిక అధికారులను, ప్రజాప్రతినిధులను,పంచాయతీ సెక్రెటరీలను కోరినప్పటికీ సమస్యను పరిష్కారం చేయకుండా ఒకరి మీద ఒకరితో కాలయాపన చేస్తున్నారని కాలనీవాసులు వారిపై తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యను పరిష్కరించకపోతే రాబోయే సర్పంచ్ ఎన్నికలను బహిష్కరిస్తామని రెండు కాలనీవాసులు ముక్తకంఠంతో నిర్ణయం తీసుకున్నారని తెలుస్తుంది. పేరుకే మాత్రమే మాడల్ కాలనీ, కాలనీని కన్నెత్తి చూడని అధికారులు, ప్రజా ప్రతినిధులు,నాయకులు దీంతో అభివృద్ధికి నేర్చుకోలేక ఆమెడదూరంలో మోడల్ కాలనీ ఉన్నదని తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. కాలనీలోని ప్రజలు కనీస అవసరాల కోసం కేవలం 500 మీటర్ల దూరంలో ఉన్న ప్రధాన రహదారిని చేరుకోవడానికి వారు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతంగా ఉందని విశ్లేషకులు విమర్శిస్తున్నారు. అదేరీతిలో వాణిజ్య వర్తకుల వాహనాలు రాకపోకలకు ఇబ్బందికరంగా ఉండడంతో వారు వెనకాడుతున్నారని కాలనీ వాసుల గూడు వినే నాథులు లేరని కాలినివాసులు తీవ్రంగా మనోవేదనలకు గురవుతూ అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. దశాబ్దిన్నర కాలంలో మాడల్ కాలనీలో 360 ప్లాట్లల్లో దాదాపు 100 కుటుంబాలు నివసిస్తున్నా మూడు దఫాల సర్పంచులు, వార్డు సభ్యులు ఎంపీటీసీలు ఎన్నికైనప్పటికీ ఈ కాలనీ రూపు రేఖలు మారలేదనీ,దానికి బలమైన కారణం గ్రామంలో ఉన్న 14 వార్డులు మూడు ప్రాదేశిక ఎంపీటీసీల ఓట్లు అన్నీ మిళితమై ఉండడం వల్లనే ఈ కాలనీ ని ఏ ఎంపీటీసీ ఏ వార్డు సభ్యులు సర్పంచ్లు పట్టించుకున్న పాపాన పోలేదని చెప్పకనే చెప్పవచ్చు. కాలనీకి కావాల్సిన మౌలిక వసతులను పరిష్కారానికి ఏ ప్రజాప్రతినిధి అధికారులు ముందు రాకపోవడంతో ఈసారి జరగబోయే సర్పంచి ఎన్నికలను బహిష్కరించేందుకు కత నిశ్చయంతో ఉన్నారని తెలుస్తుంది.ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ ఎంపీ కడియం కావ్య చొరవతో మోడల్ కాలనీ ఒక వార్డుగా నిర్ణయిస్తే వార్డుకు సంబంధించిన వార్డు సభ్యున్ని అడిగేందుకు అవకాశం ఉంటుందని వెంటనే ఈ సమస్యలను పరిష్కరించేందుకు తమ కృషి చేయాలని కాలనీవాసులు వారిని కోరుతున్నారు. లేనిపక్షంలో త్వరలో జరగబోయే సర్పంచ్ ఎన్నికలను బహిష్కరిస్తామని హెచ్చరిస్తున్నారు.

రాకపోకలు ఇబ్బందిగా ఉన్నాయి



నిత్యవసర వస్తువులు కూరగాయలు మంచినీళ్లు తీసుకురావడానికి రాకపోకలు చాలా ఇబ్బం దిక రంగా ఉంది. చినుకు పడితే కాలనీ మొత్తం చిత్తడిగా మారుతుంది. సరియైన మోరీలు లేక వర్షపు నీరుతో చుట్టు పక్కలవాళ్ళతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కో వాల్సిన పరిస్థితి ఉంది.ఈ సమస్యను వెంటనే పరిష్కరిస్తే బాగుంటుంది.

- ఇసంపల్లి సురేఖ

చెత్తతో పేరుకు పోతున్నాయి ...



కాలనీని పట్టించుకునే నాధుడు లేక పరిసర ప్రాంతాలు నిత్యం చెత్తాచెదారంతో పేరుకుపోయి ఉంటుంది.సరియైన ప్రజా ప్రతినిధి బాధ్యులుగా ఇస్తే వారిని అడిగేందుకు వీలుంటుంది. ఇప్పటికైనా అధికారులు వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలి.

- జనగాని సరోజన

పిల్లల రాకపోకలకు ఇబ్బంది : మూల సావిత్రి



కాలనీకి దారి లేక స్కూల్ పిల్లల బస్సు,ఆటోల రాకపోకలకు తీవ్రంగా ఇబ్బందికరంగా ఉంది. కాలనీలో మోరీలు లేక ఎక్కడ నీరు అక్కడే నీరు నిలిచి ఈగలు దోమలతో రోగాలబారినపడిన రోజులు ఎన్నో ఉన్నాయి. వద్దులను బయటికి తీసుకెళ్దాం అంటే భయం భయంగా ఉంది. సమస్యల పరిష్కారం కోసం అధికారులు సరైన నిర్ణయం తీసుకుంటే బాగుంటుంది.

నవతెలంగాణ

వరంగల్-ములుగు

బుధవారం | జులై 24, 2024 | www.navatelangana.com

నాటు సారా కేంద్రాలపై ఎక్సైజ్ పోలీసుల దాడులు..

నవతెలంగాణ-పర్వతగిరి



జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఆఫీసర్ నాగేందర్ రావు అదేశనుసారం ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ మరియు ఎన్ఫోర్స్మెంట్ వరంగల్ జైంట్ రైడ్స్ లో భాగంగా మంగళవారం వర్ధన్నపేట మండలంలోని డిసి తండా, నీలగిరి స్వామి తండా లలో నాటు సారాయి కేంద్రాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఐదు కేసులు నమోదుచేసి 25 లీటర్ల నాటు సారాయి స్వాధీన పరచుకుని1300 లీటర్ల బెల్లం పానకం ధ్వంసము చేశారు. 50 కేజీ ల బెల్లం స్వాధీనం చేసుకుని ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు.బాదావత్ లక్ష్మీ రాయపర్తి మండలం లోని సుభాష్ తండాకు చెందిన ఆమె వద్ద నుండి 5 లీటర్ల నాటు సారాయిని స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.ఈ దాడుల్లో ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ స్వరూప ప్రొహిబిషన్ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ గంగాధర్, ప్రొహిబిషన్ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ ఎన్ఫోర్స్మెంట్ బి శిరీషరెడ్డి, మరియు సిబ్బంది వెంకటేష్, కుమారస్వామి, పి రమేష్ బాబు , బాబు రాజయ్యా, సురేష్, వీరాస్వామి మానస తదితరులు పాల్గొన్నారు.

చెరువు కట్ట కు మరమ్మతులు

నవతెలంగాణ - పర్వతగిరి



మండలం లోని చింతనెక్కొండ చెరువుకట్టకు ఇటీవల కురిసిన వర్షాలకు కుంగి పోవడం తో ప్రమాదం ఉందని గ్రహించిన స్థానిక తహసీల్దార్ టి.వెంకటస్వామి గత ఆదివారం ఐ బి అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా తహసిల్దార్ టి.వెంకటస్వామి అధికారులకు వెంటనే తగిన జాగ్రత్తలు పాటించి చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ క్రమంలో మంగళవారం సంబంధిత ఐ బి అధికారులు కట్టకు మరమ్మత్తు పనులను చేపట్టి వేగవంతం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఐ బి. ఏఈ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ మరల ఎలాంటి ప్రమాదం జరుగకుండా ముందస్తుగా పైపులు మట్టి,ఇసుక వేసి మరమ్మత్తు పనులను చేపట్టినట్లు ఆయన తెలిపారు.

ఆరోగ్య ఉప కేంద్రానికి బెడ్ వితరణ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని చింత నెక్కొండ ఆరోగ్య ఉప కేంద్రం లో పేషెంట్లకు బెడ్ లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు.ఈ క్రమంలో హితకారిణి సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు, చింతనెక్కొండ గ్రామ రిటైర్డ్ ఉపాధ్యాయులు ఎంప్లాయ్ గటిక మల్లయ్య మంగళవారం బెడ్ ను వితరణ చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ జి.నవ్యకష్ణ ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి సరిత, ఏ ఎన్ ఎం రజిత,మాజీ ఎంపిటిసి, నాయకులు గటిక స్వామి,ఆశ వర్కర్లు పద్మ, సునీత, ధనలక్ష్మి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు బురద మయం..

పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-పర్వతగిరి



వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం లోని జమాల్ పురం నుండి వడ్లకొండకు వెళ్లే దారి బురద మయం అయింది.దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ రోడ్డు పరిస్థితి గత కొన్ని ఏళ్లుగా ఇలానే ఉంటుంది.వర్షాకాలం వచ్చిందంటే చాలు ఇక తిప్పలు పడాల్సిందేనని నోర్మూసుకుని తమ బాధలు తాము పడుతున్నామని ఆ గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్డు నుండి నిత్యం రైతులు తమ వ్యవసాయ పనుల నిమిత్తం వెళుతూ ఉంటారు.సైకిళ్ళు,ద్విచక్ర వాహనాలు పోవడానికి కూడా ఇబ్బందులు ఎదుర్కుంటున్నామని చెబుతున్నారు.ఈ సమస్యను ప్రజాప్రతినిధులు, అధికారుల దష్టికి పలుమార్లు తీసుకెళ్లినా సమస్య మాత్రం పరిష్కారం కావడం లేదని,ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా తయారైందని స్థానికులు విచారం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే నాగరాజు వెంటనే స్పందించి ఈ రోడ్డు నిర్మాణ పనుల నిమిత్తం నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఇరు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

రెడ్లవాడలో వైద్య శిబిరం..

నవతెలంగాణ- నెక్కొండ

వ్యక్తిగత పరిశుభ్రత ఎంతో ముఖ్యమైనది భావించే మనము పరిసరాల పరిశుభ్రతను సైతం శుభ్రంగా ఉంచుకుంటేనే వ్యాధులు దరిచేరకుండా ఉంటాయని డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రకాష్ అన్నారు. మండలంలోని రెడ్లవాడ రైతువేదికలో ఆరోగ్య వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య వైద్య శిబిరానికి వచ్చిన ప్రజలకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో డాక్టర్ సుమన్, వైద్య సిబ్బంది మౌనిక ,సూపర్వైజర్ యాకస్వామి, ఏఎన్ఎంలు స్వప్న, నాగలక్ష్మి, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ- నెక్కొండ

మండలంలోని అప్పలరావుపేట చెందినముత్తినేని శ్రీనివాస్ (56) అనే వ్యక్తి ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్నట్లు నెక్కొడ ఎస్సై ఎం మహేందర్ తెలిపారు.అప్పరావుపేట కు చెందిన శ్రీనివాస్ హోటల్లో మాస్టర్గా పనిచేస్తూ ఆర్థిక ఇబ్బందుల కారణంగా సోమవారం రాత్రి ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు చెప్పారు.ఈ విషయంలో మృతుని కుమారుడు ముత్తినేని రాజవంశీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై చెప్పారు. మతుడికి భార్య పుష్ప ఉన్నారు.

వికలాంగులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి



ఖమ్మం-వరంగల్ జాతీయ రహదారిపై నిరసనలు, రాస్తారోకో..

నవతెలంగాణ-పర్వతగిరి

ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లోనే స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని మంగళవారం భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ ఆధ్వర్యంలో ఖమ్మం వరంగల్ 563 జాతీయ రహదారి పై వరంగల్ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ షరీఫ్ మరియు వందలాదిమంది భారత వికలాంగులకు సమితి శ్రేణులతో కలిసి రోడ్డుపై బైఠాయించి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి వస్తే మరుసటి నెల నుంచే వద్దులు వితంతువుల గీతా కార్మికులు బీడీ కార్మికుల పెన్షన్ 4000 వేలకు వికలాంగుల పింఛన్ 6000 కు పెంచుతామని నాడు పీసీసీ అధ్యక్షుడిగా హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి పింఛన్ దారుల ఓట్లతో గద్దెనెక్కి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన రేవంత్ రెడ్డి పింఛన్దారులకు ఇచ్చిన హామీలను విస్మరించారని అన్నారు. రాష్ట్రంలో ఉన్న వికలాంగుల సమాజాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం అడుగడుగున విస్మరిస్తోందని అధికారంలోకొస్తే ఆర్టీసీలో వికలాంగులకు ఉచిత రవాణా సౌకర్యం కల్పిస్తానన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించి వికలాంగులకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించకుండా వికలాంగుల సమాజాన్ని విస్మరించిందని తక్షణమే ఆర్టీసీ లో వికలాంగులకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్లాగ్ ఉద్యోగాలను గుర్తించి వెంటనే బ్యాక్లాగ్ ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన వికలాంగుల అందరికీ వారికి అణువుగా ఉండే విధంగా ప్రభుత్వమే ఇల్లు నిర్మించి ఇవ్వాలని ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో వికలాంగుల సంక్షేమానికి 3000 కోట్ల బడ్జెట్ ను కేటాయించి రాష్ట్రంలో అర్హులైన వికలాంగులందరికీ ఐదు లక్షల వరకు షరతులు లేకుండా బ్యాంకు రుణాలు ఇవ్వాలన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కావలి నర్సింహులు సంఘం రాష్ట్ర మహిళా నాయకురాలు గుడిపల్లి సుమతి సంఘం వర్ధన్నపేట మండల అధ్యక్షులు జెట్టబోయిన శ్రీనివాస్ రాయపర్తి మండల అధ్యక్షుడు ఇస్లావత్ బాలకష్ణ సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షులు చిన్న పాక మత్స్యగిరి సంగం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు మోసర్ల లింగారెడ్డి మునుగోడు మండల ఉపాధ్యక్షులు వంటెపాక ముత్తయ్య చండూరు మండల అధ్యక్షులు ఆకారపు వెంకన్న జిల్లా కార్యవర్గ సభ్యుడు గోకుల శేఖర్ రెడ్డి మంచాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

సభ్యత్వ నమోదు మాస్ క్యాంపెయిన్

నవతెలంగాణ-కాశిబుగ్గ

జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జక్కుల విజయ్ కుమార్, జిల్లా అధ్యక్షుడు పోడేటి అశోక్ లు డిమాండ్ చేశారు. మంగళవారం వరంగల్ తూర్పులో ఫెడరేషన్ వరంగల్ జిల్లా కార్యదర్శి బొట్ల స్వామి దాస్ అధ్యక్షతన నిర్వహించిన టీడబ్ల్యూజేఎఫ్ సభ్యత్వ నమోదు మాస్ క్యాంపెయిన్ ప్రారంభ కార్యక్రమానికి ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు జక్కుల విజయ్ కుమార్, జిల్లా అధ్యక్షుడు పొడేటి అశోక్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టులు అనేక సవాళ్లను ఎదుర్కొంటూ వత్తి ధర్మాన్ని కొనసాగిస్తున్నారన్నారు. వత్తి ని పరిరక్షణకు జర్నలిస్టులు ఐక్యంగా ఉంటేనే మనుగడ సాధించగలుగుతారన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఫెడరేషన్ అహర్నిషలు పాటుపడుతూ పోరాటాలు చేపడుతుందన్నారు. నేటి



పరిస్థితుల్లో చిన్న పత్రికలు, మీడియాలో పనిచేస్తున్న జర్నలిస్టులు క్రియాశీలక పాత్రను పోషిస్తున్నారన్నారు. ప్రజల సమస్యలను ప్రతిబింబించే కథనాలు, కవరేజీ లను చేయడంలో తమ బాధ్యతను నెరవేర్చుతున్నారని తెలిపారు. ఈక్రమంలో అనేక ఆటుపోట్లు ఎదురైనా సమాజహితం రాజీపడకుండా వత్తిని కొనసాగిస్తున్నారన్నారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు చిన్న చూపుగా వ్యవహరించడం సరైంది కాదన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ముఖ్య భూమిక పోషించిన జర్నలిస్టులకు అనేక హామీలు ఇచ్చి కిందటి ప్రభుత్వం మోసగించిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికల్లో జర్నలిస్టులకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం ప్రెస్ అకాడమీ ప్రత్యేక చొరువ కనపర్చాలన్నారు. ప్రభుత్వం జర్నలిస్టులపై దాడుల నియంత్రణకై పగడ్బంధి చర్యలు చేపట్టాలన్నారు. అక్రిడిటేషన్ కార్డులు వత్తిలో కొనసాగుతున్న ప్రతి జర్నలిస్టుకు బేషరతుగా జారీ చేయాలన్నారు. అక్రిడిటేషన్ జిల్లా స్థాయి కమిటీల సూచనలు తప్పనిసరిగా పరిగణించి ఎంపానల్ లో చేర్చాలన్నారు. ఇండ్ల స్థలాల, ఇండ్లు మంజూరు చేయాలన్నారు. వరంగల్ నగరంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను జర్నలిస్టులకు వెంటనే అప్పగించాలన్నారు. ఈసమస్యల పరిష్కారానికి ఫెడరేషన్ భవిష్యత్తు కార్యాచరణ రూపొందించి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తుందన్నారు. జర్నలిస్టులు ఐక్యంగా ఉండి సాధించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులు మచ్చిక వెంకటేశ్వర్లు, ఈర్ల సురేందర్, బోనాల సాంబయ్య, కార్యదర్శి కోశాధికారి గాయపు రాజు రెడ్డి, కార్యవర్గ సభ్యులు బావండ్లపల్లి కిరణ్ కుమార్, వెల్లి రాజేందర్, జర్నలిస్టులు డాక్టర్ పాలడుగుల సురేందర్, కష్ణమోహన్, పాషా, షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ శిక్షణా తరగతులను జయప్రదం చేయాలి

నవతెలంగాణ- నెక్కొండ



నెక్కొండ మండల కేంద్రంలో ఈనెల 26 27 తేదీలలో జరుగు భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో నిర్వహించు నర్సంపేట నియోజకవర్గ స్థాయి సైదాంతిక రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్ అన్నారు . నెక్కొండ మండల కేంద్రంలో సిపిఐ మండల కార్యదర్శి కనిక చెన్నకేశవులు, పార్టీ సభ్యులతో కలిసి కరపత్రం ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నెక్కొండ మండల కార్యదర్శి కందిక చెన్నకేశవులు, నాయకులు మియాపురం గోవర్ధన చారి, మైదం యాదయ్య, కష్ణ, రవి, రాజు, రాజేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్లో రైతులకు తక్షణ సేవలందించేలా పాటుపడాలి

నవతెలంగాణ- నెక్కొండ

మార్కెట్కు సరుకులు విక్రయించేందుకు వచ్చే రైతులకు తక్షణమే మార్కెట్ సేవలు అందించేలా సిబ్బంది కషి చేయాలని నెక్కొండ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి అన్నారు. నెక్కొండ మార్కెట్ బదిలీ పై వచ్చిన నూతన సూపర్వైజర్ (పర్యవేక్షకులు) వంశీ, వాచ్మెన్ కే. వినోద లు మంగళవారం మార్కెట్ చైర్మన్ ను మార్కెట్ కార్యదర్శి కష్ణ మీనన్ రావుతో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ నెక్కొండ మార్కెట్లో రైతులకు ఎల్లవేళల సేవలందించేలా మీ వంతు కషి చేయాలంటూ శుభాకాంక్షలు తెలిపీ బదిలీపై వచ్చిన వారిని సత్కరించారు. ఈ కార్యక్రమం లో కార్యదర్శి కష్ణమీనన్ రావు , మార్కెట్ సూపర్వైజర్ భాస్కర్, సిబ్బంది పాల్గొన్నారు.